ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కర్నూలు

ఆదివారం 20 ఆగస్టు 2017 | 16



భూమా పిల్లలపైనా మీ ప్రతాపం?

నాగిరెడ్డి చివరి కోరిక నంద్యాల అభివృద్ధి

ఆయన కల సాకారానికి రూ.2,200 కోట్లతో పనులు

ఆదర్శ పట్టణంగా నంద్యాలను తీర్చిదిద్దే పూచి నాది

ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను సస్యశ్యామలం చేస్తా

మైనార్టీలకు టీడీపీ ప్రభుత్వంలోనే భద్రత

50 వేల మెజార్టీ ఇస్తే మరింత ఉత్సాహంతో పని చేస్తా

నంద్యాల రోడ్‌షోలో ముఖ్యమంత్రి చంద్రబాబు

టీడీపీ అధినేత ప్రచారానికి అనూహ్య స్పందన

'భూమా నాగిరెడ్డి మరణానికి ముందు రోజు నా వద్దకు వచ్చారు. అన్నా.. నంద్యాలను అభివృద్ధి చేయండని అడిగారు. ఆయన ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరం.. తల్లిదండ్రుల్లేని లేని భూమా పిల్లలపైనా మీ ప్రతాపం.. కక్షసాధింపు?. భూమా కలలు సాకారం చేసేందుకు రూ.2,200 కోట్లతో పనులు చేపడుతున్నాం. నంద్యాలను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత నాది'

నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

7

ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నంద్యాల మండలంతో పాటు పట్టణంలో సీఎం చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. వివిధ కూడళ్లల్లో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు.

వైసీపీ నాయకుడి ఇంట్లో రూ.47 లక్షల స్వాధీనం



బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలోని వైసీపీ నాయకుడు దస్తగిరిరెడ్డి ఇంట్లో శనివారం తెల్లవారుజామున పోలీసులు రూ.47.4 లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు.

మెయిన్‌లో..

అధికారంలోకి వస్తే మూడు నెలలకే ఆర్యవైశ్య కార్పొరేషన్: జగన్

2



దోమ చిన్నదే..!

కుట్టిందంటే కుదేలే

ప్రాణాంతక వ్యాధులు వస్తాయి

నేడు ప్రపంచ దోమల నివారణ దినం



వానాకాలమొస్తే దోమలు చెలరేగిపోతాయి. వాటికి మంచి సీజన్ మరి. వ్యక్తిగత స్థాయిలో కూడా జాగ్రత్తలు చాలా అవసరం. మురుగు కాలువలు, నీటి గుంటలు, పిచ్చిమొక్కలు స్థావరాలుగా దోమలు వృద్ధి చెందుతాయి. ప్రాణాంతక మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోద కాలు, మెదడువాపు వ్యాధులు ప్రబలుతాయి. దోమల బెడద ప్రపంచ ప్రజలందరూ అనుభవిస్తున్నారు. అందుకే అంతర్జాతీయ దోమల నివారణ దినంగా ఆగస్టు 20ని నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా ఈ కథనం...

కర్నూలు(హాస్పిటల్): దోమల్లో ఎన్నో రకాలు. కుట్టిందంటే మంచమెక్కాల్సిందే. ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. ప్రభుత్వం దోమల నివారణ చర్యలేగాక అసలు దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే వ్యక్తిగత స్థాయిలో కూడా అప్రమత్తంగా ఉండాలి. శుభ్రతా చర్యలు పాటించాలి.

దోమలు ఐదు రకాలు: ఇవన్నీ ప్రమాదకరమే. అందుకే జాగ్రత్తగా ఉండాలి.

క్యూలెక్స్ దోమ: ఈ దోమ మురుగు నీటిలో పుట్టి పెరుగుతుంది. దీని కాటుతో బోదకాలు, మెదడువాపు వ్యాధి వస్తాయి.

అనాఫిలిస్ దోమ: ఈ దోమ మంచి నీటి నిల్వలో పుట్టిపెరుగుతుంది. ఇది కుడితే మలేరియా వ్యాధి వస్తుంది.

అడీస్ దోమ: ఇంటి పరిసరాల్లోని చిన్నచిన్న నీటి నిల్వల్లో ఈ దోమ పుడుతుంది. దీని ప్రభావంతో డెంగ్యూ, చికున్‌గున్యా జ్వరాలు వస్తాయి.

మన్సోనియా దోమ: ఈ దోమ మొక్కలు ఉన్న నీటి నిల్వల్లో పుడుతుంది. వీటి వల్ల బోదకాల వ్యాధి వస్తుంది.

అర్మిజనస్ దోమలు: ఈ దోమలు సెప్టిక్ ట్యాంకులు, పరిశ్రమల వ్యర్థాల్లో పెరుగుతాయి. ఇవి కాటు వేసి రక్తాన్ని పీలుస్తాయి. దీంతో శరీరం నీరసించి పోతుంది.

వ్యాధులు - వాటి లక్షణాలు:

డెంగ్యూ జ్వరం జూన్ మాసం నుంచి అక్టోబరు వరకు వర్షాకాలం ఎక్కువగా ప్రబలుతుంది. అకస్మాత్తుగా కీళ్లు, కండరాలు, ఎముకలు నొప్పితో జ్వరం వస్తుంది. తగ్గినట్లు ఉన్నా, వారం పదిరోజుల్లో తిరగపెడుతుంది. కళ్లు నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు వస్తాయి.

నివారణ: నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగించి పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి. వ్యాధి నిర్ధారణ అనంతరం వైద్యుల చికిత్స పొందాలి.

మలేరియా వ్యాధి: చలి, వణుకుతో విపరీతమైన జ్వరం వస్తుంది. ప్రారంభంలో చికిత్స లేకపోతే నెలల తరబడి బాధిస్తుంది. ఈ వ్యాధి అనాఫిలిస్ దోమ వల్ల వర్షాకాలంలో ఎక్కువగా ప్రబలుతుంది. గర్భిణులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

నివారణ: రోగికి సోకింది ప్యాల్సిపేరమ్ లేదా మలేరియా అనేది తేల్చాలి. మలేరియా సోకిన వ్యక్తికి కాలేయం, మూత్రపిండాలు, మెదడు, ఊపిరితిత్తులు మొదలైన అవయవాల్లో వచ్చే మార్పులు తెలుసుకోవాలి. వెంటనే చికిత్స అందించాలి.

టైఫాయిడ్ ఫీవర్: టైఫాయిడ్ జ్వరం, సన్‌మినెల్ల టైపీ అనే సూక్ష్మ జీవి కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు వల్ల వస్తుంది.

నివారణ: పరిసరాల శుభ్రత పాటించాలి. తాజా ఆహారం తినాలి. కాచి చల్లార్చిన నీరు తాగాలి. మరుగుదొడ్ల వాడకం అలవాటు చేయాలి. క్లోరిన్ కలిపిన నీరు తాగాలి.

దోమలు లేకుండా ఉండాలంటే:

- ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- మురికి నీటిని నిల్వ ఉంచరాదు.
- పరిసరాల్లోని కొబ్బరి చిప్పల్లో మురుగు కాలువల్లో ఇంటి డాబాలపైన పారవేసిన టైర్లలో నీరు నిల్వ ఉంచకూడదు.
- మురుగు కాలువల్లో వారానికి ఒకసారి దోమ పిల్లల నియంత్రణ మందులు చల్లాలి. ఫాగింగ్ మంత్రంతో వారానికి ఒక మారు సాయంత్రం పొగ వదలాలి.
- దోమతెరలు, దోమలను పారదోలే పరికరాలు ఉపయోగించాలి.

అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదం



వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. వారంలో ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి. ముఖ్యంగా మురుగునీటి కాల్వల్లో చెత్తాచెదారాలు వేయకుండా చూడాలి.

- డాక్టర్ నరసింహులు, డీఎంఅండ్‌హెచ్‌వో

దోమలు 1700 రకాలు



ప్రపంచంలో దోమలు 1700 రకాలు ఉన్నాయి. ఇండియాలో 4 రకాల దోమల వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ వ్యాధులు వచ్చినట్లు గుర్తిస్తే చుట్టుపక్కల 50 ఇళ్లకు దోమల నివారణకు స్ప్రే చేస్తాం.

- డేవిడ్‌రాజు, జిల్లా మలేరియా అధికారి

అంత్యక్రియలకు వచ్చి మృత్యుఒడిలోకి..

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



మృతిచెందిన నడిపి సుబ్బయ్య

ప్యాపిలి: మండలంలోని నేరేడుచెర్ల గ్రామ సమీపంలోని లక్ష్మీతండా దగ్గర శనివారం ట్రాక్టర్ ప్రమాదంలో నడిపి సుబ్బన్న (45) కృష్ణ (25) వ్యక్తులు మృతి చెందారు. మృతులిద్దరు అనంతపురం జిల్లా తాడిపత్రి వాసులు. మండలంలోని నేరేడుచెర్లలో బంధువుల అంత్యక్రియల కోసం వచ్చి ఇద్దరు మృత్యువాతన పడ్డారు. తాడిపత్రికి చెందిన నడిపి సుబ్బన్న, కృష్ణ ప్యాపిలి మండలం నేరేడుచెర్లలో బంధువు మృతిచెందడంతో అంత్యక్రియల కోసం మోటర్‌సైకిల్‌పై వచ్చారు. అంత్యక్రియలు ముగిసిన వెంటనే తిరిగి మోటర్‌సైకిల్ పై తాడిపత్రికి బయలుదేరారు. మార్గమధ్యంలో లక్ష్మితండాకు దగ్గర ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. ఈ ఘటనలో అక్కడికక్కడే నడిపిసుబ్బన్న మృతిచెందగా కృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు రాచర్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రభుత్వాసుపత్రిలో మృతిచెందిన కృష్ణ

నష్టపరిహారం ఇవ్వొద్దనటం

దుర్మార్గం: మంత్రి కాల్వ

నంద్యాల: పట్టణంలో ప్రధాన రహదారి వెడల్పు పనుల్లో ఇళ్లు, ఆస్తులు నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం సకాలంలో నష్టపరిహారం చెల్లిస్తోంటే వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టించటం తగదని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శనివారం ఆయన మాట్లాడుతూ బాధిలకు పరిహారం ఇచ్చే విషయాన్ని కూడా వైసీపీ రాజకీయాలు చేయాలని ప్రయత్నించటం దుర్మార్గమని విమర్శించారు. టీడీపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కాల్వ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఐజీ

గోస్పాడు: నంద్యాల ఉపఎన్నిక నేపథ్యంలో మండలంలోని పోలింగ్ స్టేషన్లను శనివారం రాయలసీమ ఐజీ మహ్మద్ ఇక్బాల్ శనివారం పరిశీలించారు. దీబగుంట్ల, నాగులవరం, పసురుపాడు, గోస్పాడు గ్రామాల్లో బూత్‌లను పరిశీలించారు. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట డీఐజీ శ్రీనివాసులు, డీఎస్పీ ఈశ్వర్‌రెడ్డి, సీఐ ప్రభాకర్‌రెడ్డి, యుగంధర్‌బాబు, ఎస్‌ఐ నరేష్ పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే

మూడు నెలలకే ఆర్యవైశ్య కార్పొరేషన్: జగన్



ఆర్యవైశ్య ఆత్మీయత సన్మానంలో జగన్

నంద్యాల టౌన్: వైసీపీ ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వైసీపీ నేత జగన్ అన్నారు. స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయత సమావేశంలో జగన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులపై వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఇళ్లపై దాడులు చేయించడం అమానుషమన్నారు. పోలీసులు సోదాలు నిర్వహించే సమయంలో సర్చ్ వారెంట్లతో తనిఖీ నిర్వహించాలన్నారు. అర్ధరాత్రి సమయంలో పట్టణంలో పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారన్నారు. వైసీపీ మద్దతుదారులను పోలీసులు వేధిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో జాబు రావాలంటే బాబు రావాలని ప్రచారం చేశారని, కానీ బాబు వచ్చిన తరువాత జాబులు రాలేదన్నారు. ప్రతి నిరుద్యోగ కుటుంబానికి రూ.76 వేలు బకాయి పడ్డారని తెలిపారు.

ఓటు వేసిన వ్యక్తి ఓటును గుర్తించవచ్చు

కలెక్టర్ సత్యనారాయణ



అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

నంద్యాల టౌన్: ఓటు వేసిన వ్యక్తి తన ఓటు దేనికి వేశారో గుర్తించవచ్చునని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు వేసిన ఓటు గుర్తు ఇతరులకు తెలిపే అవకాశం లేదని, కేవలం 7 సెకన్లు మాత్రమే గుర్తును గుర్తించవచ్చన్నారు. దీనిపై అపోహలు ఉన్నాయని, వాటిని నమ్మవద్దని అన్నారు. ఓటరులో ఉన్న అపోహలను తొలగించడానికి ఎన్నికల సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రత్యేకంగా వాహనం ఏర్పాటు చేసి చైతన్యం తీసుకవస్తామని అన్నారు.

నంద్యాలను కొత్త పెళ్లి కూతురిలా

తీర్చిదిద్దారు: మంత్రి అఖిల ప్రియ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి భూమా అఖిలప్రియ

ఆంధ్రజ్యోతి - కర్నూలు: సీఎం చంద్రబాబు భూమా నాగిరెడ్డి కలలు నిజం చేయడంలో భాగంగా రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి నంద్యాలను కొత్త పెళ్లి కూతురిలా తీర్చిదిద్దుతున్నారని మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం సీఎం చంద్రబాబు రోడ్‌షోలో భాగంగా ఆమె నంద్యాల మండలం అయ్యలూర గ్రామంలో ప్రసంగిస్తూ నాన్న బతికి ఉంటే ఆయన ఆనందం మాటల్లో చేప్పేది కాదని అన్నారు. భూమా నాగిరెడ్డిపై ఉన్న ప్రేమతోనే సీఎం చంద్రబాబు భూమా కుటుంబానికి అండగా ఉన్నారు అన్నారు. భూమా కల సాకారం చేస్తున్న సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధితో ముందు కెళ్తుంటే సీఎంను ప్రతిపక్ష నాయకుడు జగన్ కాల్చి చంపాలని.. ఉరి తీయాలని అంటున్నారని విమర్శించారు. నంద్యాల ప్రజలు ఓటుతో శిల్పా మోహన్‌రెడ్డిని నంద్యాలోనే కాదు.. ఈ జిల్లాలోనే లేకుండా చేయాలని అన్నారు. మరో 50 ఏళ్ల వరకు నంద్యాల ప్రజలు అభివృద్ధి అడగకుండా ప్రగతి చేసి చూపించారని, సీఎం చంద్రబాబుకు మనం టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యేను కానుకగా ఇద్దామని అన్నారు.

విద్యుదాఘాతంతో మృతి

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల మండలం పెట్నికోటలో శనివారం విద్యుదాఘాతానికి బళ్లారి రామాంజనేయులు (32) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. రామాంజనేయులు శనివారం పాలీష్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న గుంతలో పూడికను తొలగిస్తూ ఇనుప పైపును తాకాడు. అందులో విద్యుత్ ప్రవహిస్తుండడతో షాక్‌కు గురై చనిపోయాడు. ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రామాంజనేయులుకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. రామాంజనేయులు మృతదేహానికి వైసీపీ నాయకుడు ఎర్రబోతుల వెంకటరెడ్డి, సర్పంచు తులశమ్మ నివాళి అర్పించి మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు.


మృతిచెందిన రామాంజనేయులు

మద్దిలేటి స్వామి క్షేత్రంలో
గుర్తు తెలియని మహిళ మృతి

బేతంచెర్ల: మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. దర్శనానికి వచ్చిన వృద్ధురాలు కొత్తగా నిర్మిస్తోన్న కాటేజీకి సమీపంలో నిద్రిస్తూ మృత్యుఒడి చేరింది. మృతురాలి పక్కన ప్రొద్దుటూరు సిల్క్ షోరూం పేరుతో ముద్రించిన బ్యాగు అందులో పది చీరలు, ఇతర సామగ్రి ఉన్నాయి. మృతురాలి ఒంటిపై పాచికలర్ చీర, మెరూన్ రెడ్ కలర్ రవిక ఉన్నాయి. బేతంచెర్ల హెడ్‌కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లెకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.



దొంగతనాల కేసులో
నిందితుడి ఆరెస్టు

డోన్ (రూరల్): మండలంలోని పలు గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని డోన్ పోలీసులు ఆరెస్టు చేశారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో నిందితుడి వివరాలను సీఐ శ్రీనివాసులు వెల్లడించారు. తుగ్గలి మండలం రాంపల్లెకు చెందిన బోయ రంగస్వామి జూలై 15, 17వ తేదీల్లో డోన్ మండలంలోని దేవరబండ, ఎద్దుపెంట గ్రామాలకు చెందిన వెంకటనారాయణ, నాగేష్, ఉపేంద్ర ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. రంగస్వామిని ఆరెస్టు చేసి అతడి నుంచి 5 తులాల బంగారం, 15 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ లక్ష అరవై వేలు ఉంటుందన్నారు. నిందితుడిని డోన్ కోర్టులో హాజరుపరుస్తామని సీఐ తెలిపారు.

‘కట్టమంచి’లో విద్యార్థిని ఆత్మహత్య

- హత్యే అంటున్న బంధువులు
- కలెక్టరేట్ ఎదుట మృతదేహంతో నిరసన
- ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం నాయకులపై దాడి
- 21న జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బంద్

కర్నూలు(ఎడ్యుకేషన్): కర్నూలు నగరం సమీపంలోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రీతిబాయి తన గదిలోని ఫ్యాన్‌కు చీరెతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు నగరం త్రీటౌన్ పోలీసుస్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్న రాజునాయక్, పార్వతిల కుమార్తె ప్రీతిబాయి కట్టమంచి రెసిడెన్సియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. శనివారం ఉదయం గైనిక్ సమస్యతో బాధపడుతున్న ప్రీతిబాయి తరగతి గది నుంచి డార్మెట్రీ గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుందని, ఎంతకూ గది నుంచి రాకపోవడంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని కనిపించిందని అంటున్నారు. సిబ్బంది ఈ విషయం పాఠశాల యాజమాన్యానికి తెలియజేశారు. అప్పటికే ప్రీతిబాయి మృతి చెందింది. సమీప పోలీసు స్టేషన్‌కు పాఠశాల యాజమాన్యం సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి ప్రీతిబాయి తల్లిదండ్రులు, బంధువులు విద్యార్థి సంఘాల నాయకులు వచ్చారు.

విద్యార్థిని తండ్రి రాజునాయక్ మీసేవాలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. తల్లి పార్వతి గృహిణి. పాఠశాలలో ఏవో కొన్ని జరగరాని సంఘటనలు జరుగుతున్నాయని, వాటిని చూసి ఇతరులకు చెపుతుందనే భయంతోనే తమ బిడ్డను చంపి ఫ్యాన్‌కు ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాగా ప్రీతిబాయి స్విమ్మింగ్‌కు వెళ్తోందని, మూడు రోజుల కిందట స్విమ్మింగ్ చేస్తుండగా ఓ లేడీ పీఈటీ ఫొటో తీసి జంట్ పీఈటీకి సెల్‌ఫోన్‌లో పోస్టు చేసిందని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని తల్లిదండ్రులు వివరిస్తున్నారు. దీంతో తాము ఇక స్విమ్మింగ్‌కు వెళ్లవద్దని చెప్పామని అంటున్నారు. అయితే పాఠశాల యాజమాన్యం మాత్రం అమ్మాయి గైనిక్ సమస్యతో కొంతకాలం నుంచి బాధపడుతున్నదని అదే ఆత్మహత్యకు దారి తీసిందని అంటుంటోంది.


కలెక్టరేట్ ఎదుట మృతదేహంతో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

యాజమాన్యంపై దాడి, కారు అద్దాలు ధ్వంసం

పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న ప్రీతిబాయి శవాన్ని పోస్టుమార్టానికి పోలీసులు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షుడు సాధు శ్రీనివాసరెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, వాసుదేవయ్యపై విద్యార్థిని బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేసి గాయపరిచారు. శ్రీనివాసరెడ్డిని వెంటపడి చేతులతోనూ, రాళ్లతోనూ కొట్టి గాయపరిచారు. అక్కడ ఉన్న కారు అద్దాలను ధ్వంసం చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని విడిపించారు.

విద్యార్థిని మృతదేహంతో కలెక్టరేట్ ఎదుట నిరసన

విద్యార్థిని మృతదేహాన్ని ఆసుపత్రి నుంచి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్దకు తీసుకువచ్చి బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యమే ప్రీతిబాయిని చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కట్టమంచి పాఠశాలలను సీజ్ చేసి యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు. దీంతో ట్రాపిక్ స్తంభించిపోయింది. పోలీసులు, అధికారులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. విద్యార్థిని బంధువులు పోలీసులకు రాత్రి 7 గంటల వరకు కూడా ఫిర్యాదు చేయపోవడంతో ఆదివారానికి పోస్టుమార్టం వాయిదా వేశారు. దిన్నెదేవరపాడు కట్టమంచి రెసిడెన్సియల్ పాఠశాల వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అక్కడ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

21న జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బంద్

ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల దాడిని నిరసిస్తూ ఈ నెల 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఏపీయూఎస్ఎంఏ జనరల్ సెక్రటరీ జి.పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కుటుంబ కలహాలతో
ఆత్మహత్య

అవుకు: పట్టణంలోని ఈ-బీసీ కాలనీకి చెందిన కనిగిరి వెంకట నరసింహ (28) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాల వల్ల క్రిమి సంహారక మందు తాగడంతో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆయనను బంధువులు కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. నరసింహకు భార్య, కూతురు ఉన్నారు.


వెంకటనరసింహ

జీవితంపై విరక్తితో..

బనగానపల్లె: పట్టణంలోని మంగళవారంపేటకు చెందిన రాజు (40) ఆత్మహత్య చేసుకున్నాడు. రాజు భార్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఒంటరిగా ఉంటున్న రాజు జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

చెక్ పోస్టు వద్ద
రూ.3.60 లక్షల పట్టివేత

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద రూ.3,60,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తాలూకా ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. శనివారం మండలంలోని అయ్యలూరు చెక్‌పోస్టు వద్ద ప్రకాశం జిల్లా కంభం నుంచి వస్తున్న నంద్యాలకు చెందిన అల్లాబకాష్ కొడుకు అక్తర్ ఉసేన్ వద్ద ఉన్న రూ.2,12,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన అల్లీపీరా వద్ద ఉన్న రూ.1,48,500 నగదును స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి ఎస్ఎస్‌టీ టీమ్ అధికారి క్రిష్టమూర్తికి అప్పగించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మంత్రాలయం: మండలంలోని బూదూరు గ్రామానికి చెందిన మహాదేవి(21) అనే మహిళ ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. ఎస్‌ఐ శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాలివి.. కోడుమూరు మండలం గోరంట్లకు చెందిన మహాదేవిని బూదూరు గ్రామానికి చెందిన రాఘవేంద్రకు ఐదేళ్ల క్రితం ఇచ్చి వివాహం చేశారు. అయితే గత రెండు రోజులుగా సొంత పొలంలో మందు పిచికారి చేస్తున్నారు. శుక్రవారం మహాదేవి తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే ఆమెను ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

డెంగ్యూతో వ్యక్తి మృతి

సి.బెళగల్: మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామానికి చెందిన వడ్డెపాండు (65) డెంగ్యూతో మృతి చెందాడు. ఐదు రోజుల క్రితం కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల క్రితం డెంగ్యూ నిర్ధారణ కావడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వడ్డెంపాడుకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యాధికారి పద్మావతి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

లైన్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ కనెక్షన్ మంజూరులో రూ. 6 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన లైన్‌ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌ను ఏసీబీ అధికారులు రిమాండ్‌కు తరలించారు. దీంతో కర్నూలు ఆపరేషన్స్ డివిజన్ డీఈఈ శ్రీనివాస్ ప్రభాకర్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చేశారు.

సర్వేశ్వరరెడ్డి మంచి మిత్రుడు.. కాలేజీ స్మృతులను నెమరువేసుకున్న సీఎం

నంద్యాల రూరల్: ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నంద్యాల మండలంలోని అయ్యలూరు మెట్ట గ్రామంలో జరిగిన రోడ్‌షోలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీ నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. పీజీ చదివే సమయంలో తనకు ఈ గ్రామానికి చెందిన దివంగత సర్వేశ్వరరెడ్డి మంచి మిత్రుడని, ఒకే రూంలో ఉండి విద్యనభ్యసించామని, విద్యార్థి దశలోనే విద్యార్థి ఎన్నికల్లో పాల్గొని ప్రచారం చేసేవాళ్లమని.. అప్పుడే తాము విజయాలు సాధించామని గుర్తు చేసుకున్నారు. తాను ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నా సర్వేశ్వరరెడ్డి ఏనాడూ తన సాయం కోరలేదని, ఆయన ఇవాళ మన మధ్య లేకపోవడం బాధగా ఉందని పేర్కొన్నారు.

టీడీపీతోనే వడ్డెర్ల అభివృద్ధి

రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి



టీడీపీలో చేరుతున్న వడ్డెర సంఘం నాయకులు

గోస్పాడు: రాష్ట్రంలో వడ్డెర్ల సంక్షేమాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి అన్నారు. శనివారం గోస్పాడులో విలేఖరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మూడు సంవత్సరాల్లో వడ్డెరుల సంక్షేమానికి రూ.82 కోట్లు కేటాయించి అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే జగన్‌మోహన్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి జరగడంలేదని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

సీఎంను విమర్శించే అర్హత జగన్‌కు లేదు:

ఎల్ఐసీ నరసింహులు,

రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ

ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి సీఎంపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆయనకు విమర్శించే అర్హత కూడా లేదని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ఐసీ నరసింహులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల అభివృద్ధిని రూ.1500 కోట్లతో నందనవనంగా మారుస్తుంటే వైసీపీ నాయకులు అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. గోస్పాడుకు చెందిన వల్లెపు వడ్డె శివన్నతోపాటు 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో వడ్డెర ఫెడరేషన్ డైరెక్టర్ తిరుపాల్‌బాబు, బత్తుల లక్ష్మీకాంతయ్య, హరిబాబు పాల్గొన్నారు.

జిల్లెల్లలో శిల్పా ప్రచారం



వైసీపీకి ఓటు వేయాలని అడుగుతున్న శిల్పా కుటుంబ సభ్యులు

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేయాలని ఆయన కుమార్తె శిల్పా, అల్లుడు అభిషేక్‌రెడ్డి, కోడలు నాగిని ప్రజలను కోరారు. నంద్యాల నియోజకవర్గంలో సొంత నిధులతో ప్రజా సేవ చేసే వారికి ఓటు వేయాలన్నారు. వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చిన్న నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్‌షోలో సమ్‌థింగ్ స్పెషల్స్

గడివేముల: నంద్యాల నియోజకవర్గంలో శనివారం చంద్రబాబునాయుడు నిర్వహించిన రోడ్‌షోలో నాయకులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఆకర్షించిన బంగి అనంతయ్య వేషధారణ

కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్య వేషధారణ ప్రజలను ఆకట్టుకుంది. పసుపు రంగు దుస్తులు వేసుకుని పెద్దపెద్ద జెండాలతో బంగి అనంతయ్య చంద్రబాబును కలిశారు. అయ్యలూరు నుంచి అయ్యలూరు మెట్ట వరకు నడుచుకుంటూ వెళుతూ కార్యకర్తలను ఉత్సాహ పరిచారు.

ప్లకార్డులు, సీఎం కటౌట్‌లతో ఆకట్టుకున్న ఏవీ

ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి అనుచరులు సీఎం కటౌట్‌లు, ప్లకార్డులతో ఆకట్టుకున్నారు. నంద్యాలను అభివృద్ధి చేసిన సీఎంకు ధన్యవాదాలు. చంద్రబాబు వెంటే మేము. చంద్రబాబు అడుగులు.. అభివృద్ధికి బాటలు అనే ప్లకార్డులను జనాలను ఆకట్టుకున్నాయి. ఎన్జీవోస్ కాలనీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఏవీ సుబ్బారెడ్డి అనుచరులు భారీ సంఖ్యలో చంద్రబాబు కాన్వాయ్ వెంట నడిచారు.

ఎన్టీఆర్ వేషధారణతో ఆకట్టుకున్న కార్యకర్త

చంద్రబాబునాయుడి పర్యటనలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త ఒకరు దివంగత నందమూరి తారక రామారావు వేషధారణతో ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాడు. ఎన్టీఆర్ హావభావాలను ప్రదర్శిస్తూ ప్రజలను ముగ్ధులను చేశారు.

ఆయనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి తన కాన్వాయ్ పైకి ఎక్కించుకున్నారు.

యాళ్లూరు వైసీపీని చీల్చిన గంగుల

800 మంది మూకుమ్మడిగా టీడీపీలో చేరిక



టీడీపీలో చేరుతున్న యాళ్లూరు వైసీపీ కార్యకర్తలు

నంద్యాల: నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యుడు గంగుల ప్రతాపరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరిన 24 గంటల్లోపే వైసీపీకి పట్టు ఉందని భావిస్తున్న గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన 800 మందిని టీడీపీలోకి చేర్చారు. నంద్యాల ఉప ఎన్నికల్లో గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో తమకు ఏకపక్షంగా పోలింగ్ ఉంటుందని వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో గంగుల ప్రతాపరెడ్డి టీడీపీలో చేరికతో రాజకీయ సమీకరణలు వేగంగా మారాయి. శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి సమక్షంలో గంగుల ప్రతాపరెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాళ్లూరుకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున టీడీపీలో చేరారు. యాళ్లూరుకు చెందిన మధుసూదన్‌రెడ్డి, మాచర్ల రామచంద్రారెడ్డి, బి.రాజశేఖర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రాజు, శివానందరెడ్డి, మోహన్‌రెడ్డిలతో పాటు 800 మంది టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతుంటే వైసీపీ అధినేత మాత్రం చెప్పిన అబద్ధాలనే మళ్లీ మళ్లీ చెబుతూ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, చల్లాబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా గంగుల ప్రతాపరెడ్డి గోస్పాడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన, గతంలో 40 ఏళ్ల పాటు తమ వర్గంలో కొనసాగుతూ వస్తున్న పలువురిని తెలుగుదేశం పార్టీలోకి చేర్చటంతో పాటు టీడీపీని గెలిపించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. నంద్యాల పట్టణంలో ఎన్నో ఏళ్ల నుంచి తన వెంట నడిచిన వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో సైతం గంగుల ప్రతాపరెడ్డి మాట్లాడి ఉప ఎన్నికలో అభివృద్ధికి అండగా నిలవాలని కోరుతుండటంతో వైసీపీ నాయకులకు గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లుగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

టీడీపీ గెలుపు.. అభివృద్ధికి మలుపు

● జడ్పీ చైర్మన్



ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న జడ్పీచైర్మన్

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు.. అభివృద్ధికి మలుపు అని జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు రూ.1500 కోట్లు కేటాయించి నందనవనంగా మారుస్తుంటే ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి జరగడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

ఒక్క ఫొటోతో వంద అర్థాలు: సీఎం



చంద్రబాబుకు చిత్రపటం అందజేస్తున్న యూనియన్ నాయకులు

నంద్యాల (కల్చరల్): వంద పదాలు చెప్పలేని ఒకే ఒక భావాన్ని ఒక అద్భుతమైన ఫొటో ద్వారా చూపించగలమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాలలో శనివారం ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ 178వ ఫొటోగ్రఫీ వేడుకల్లో సీఎం కేక్ కట్ చేసి మాట్లాడారు. జాతికి చరిత్ర గురించి చెప్పటం కంటే వాటిని ఫొటోల రూపంలో చూపిస్తే చాలా త్వరగా అర్థం చేసుకోగలరన్నారు. ఈ సందర్భంగా నంద్యాల అసోసియేషన్ ప్రతినిధులు, ఇళ్ల స్థలాలు, వడ్డీలేని రుణాలు కావాలని అడుగగా ప్రభుత్వం అర్హులైన నిరుపేద ఫొటోగ్రాఫర్లకు, సంబంధిత రంగంలోని కార్మికులకు కూడా తగిన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసు, కుమార్, వంశీ, సభ్యులు పాల్గొన్నారు.

భూలోకంలో యమలోకం

అభివృద్ధి పేరిట నంద్యాల అస్తవ్యస్తం: పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



మాట్లాడుతున్న తులసిరెడ్డి

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల ప్రజల కు టీడీపీ ప్రభుత్వం భూలోకంలో యమ లోకం చూపిస్తోందని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట నంద్యాలను అస్తవ్యస్తం చేశారని, ప్రణాళిక లేకుండా రోడ్ల విస్తరణ, నూతన రోడ్ల నిర్మాణాలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఉప ఎన్నికల నేపథ్యంలో నంద్యాలను అభివృద్ధి చేస్తామంటూ టీడీపీ ఓట్లు అడుక్కోవడం దారుణంగా ఉందన్నారు. నంద్యాలలో ఉప ఎన్నిక లేకపోతే నంద్యాలకు రాష్ట్ర సీఎం, ప్రతిపక్ష నేత జగన్, రాష్ట్ర మంత్రులు నంద్యాలకు వచ్చేవారేనా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఉప ఎన్నికల్లో గెలవాలన్న ఉద్దేశంతోనే టీడీపీ అభివృద్ధి పేరుతో వీధి నాటకాన్ని ప్రదర్శిస్తోందని ప్రజలు అన్ని విధాలుగా గమనిస్తున్నారని ఆయన చెప్పారు. ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీలకు ప్రజలు బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్‌ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ శాసన మండల ప్రతిపక్ష నేత షబ్బీర్‌ఆలీ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వహీద్, నెల్లూరు జెడ్పీ మాజీ చైర్మన్ చంచల్ బాబుయాదవ్, కాంగ్రెస్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయండి'

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు జేవీసీ ప్రసాద్, శ్యామ్‌సుందర్‌లాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావుకు ఆర్యవైశ్య హక్కుల సమితి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.


మంత్రికి వినతి అందజేస్తున్న ఆర్యవైశ్యులు



'మేము సైతం చంద్రబాబు వెంటే'

నంద్యాల రూరల్: నంద్యాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన రోడ్‌షోలో చిన్నారులు సైతం జెండా పట్టడం కనిపించింది. ఈ రోడ్‌షోకు వచ్చిన జనాన్ని, సీఎం చంద్రబాబు నాయుడిని చిన్నారులు ఆకట్టుకున్నారు. చంద్రబాబునాయుడు ఆ చిన్నారులను అభినందించారు. చిన్నారులు.. మీ తల్లిదండ్రులకు చెప్పి తెలుగుదేశానికి ఓటు వేయించండి అంటూ సీఎం సూచించారు.


అయ్యలూరులో టీడీపీ జెండాలు పట్టుకున్న చిన్నారులు

టీడీపీ గెలుపునకు వాల్మీకి జడ్పీటీసీల ప్రచారం

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం జిల్లాలోని వాల్మీకి జడ్పీటీసీలు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. గోస్పాడు మండలంలోని దీబగుంట్ల, గోస్పాడు గ్రామాల్లో వాల్మీకి ఓటర్లను కలిసి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. వాల్మీకుల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం రూ. 12 వందల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. వాల్మీకి యువత కోసం ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేశారన్నారు. బీసీల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం, నంద్యాల, కల్లూరు, బేతంచెర్ల, ఆస్పరి, ఆలూరు, సి.బెళగల్, దేవనకొండ జడ్పీటీసీలు నారాయణమ్మ, లక్ష్మీదేవి, వాల్మీకి సరస్వతి, పద్మావతి, బొజ్జమ్మ, రాంభీంనాయుడు, చంద్రశేఖర్, రామచంద్ర నాయుడు, వలసల రామకృష్ణ, రామాంజనేయులు, నాగశేషుడు, ఇసుకలపల్లె ఈశ్వర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.


దీబగుంట్లలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీలు

కాంగ్రెస్ పార్టీకి బీసీ సంఘాల మద్దతు

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు వివిధ బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. శనివారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సూరజ్ హోటల్‌లో పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి సమక్షంలో సమావేశం నిర్వహించారు. బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కుల ఐక్య వేదిక, విద్యార్థి సమాఖ్య, బీసీ జనసభ, అఖిల భారత యాదవ సమాఖ్య, యాదవ యువసేన, ముస్లిం మైనార్టీ సమాఖ్య నాయకులు, పాల ఉత్పత్తిదారుల సంఘం వారు సమావేశానికి హాజరై కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. టీడీపీ, వైసీపీలకు ఉప ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. లక్ష్మీనరసింహయాదవ్ మాట్లాడుతూ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ విజయానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీనివాసులు, శివకృష్ణ, ముక్తార్‌బాషా, నాగేంద్రయాదవ్, బాలరాజు, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


రఘువీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు

టీడీపీ విజయం ఖాయం

దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన 12వ వార్డులోని వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నూర్‌బాషా నర్సింగ్ హోంలో టీడీపీ ఎన్నికల కరపత్రాలను డాక్టర్ బాబన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే టీడీపీని గెలిపిస్తాయన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధిని చూస్తూ కూడా వైసీపీ నేతలు కళ్లుండి గుడ్డివాళ్లలా మాట్లాడుతున్నారని చెప్పారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నూర్‌బాషా, గోల్డ్ మౌలాలి, ఉశేన్‌బాషా, డీడీజీ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బాబన్

'మాదిగలను మోసం చేసిన చంద్రబాబుకు బుద్ధి చెప్పండి'

గోస్పాడు: 2014 సార్వత్రిక ఎన్నికలో ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగను అవుతానని చెప్పి మాట తప్పిన సీఎం చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఉప ఎన్నికలో మాదిగలు బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ తరపున ఎన్నికల బరిలో ఉన్న నరసింహులు మాదిగ తరుపున శనివారం జిల్లెల్ల, జూలేపల్లె, పసురుపాడు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం నైజంగా పెట్టుకున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఎన్నికలు రాగానే అభివృద్ధి గుర్తొచ్చిందా: బొత్స

నంద్యాల టౌన్: సీఎం చంద్రబాబు నాయుడుకు ఎన్నికలు వస్తేనే నంద్యాల అభివృద్ధి గుర్తొచ్చిందా అని వైసీపీ నాయకుడు బొత్సా సత్యనారాయణ విమర్శించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలో గెలువడానికి టీడీపీ అడ్డదారులు తొక్కుతోందని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడే విధంగా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్నారు. ఈ ఉప ఎన్నికలో టీడీపీ ఓడిపోతుందని సర్వేలు తెలుపుతున్నాయని, దీంతో సీఎం చంద్రబాబు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టణంలో వైసీపీ కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయడం శోచనీయమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నంద్యాలలో వైసీపీ గెలుస్తుందని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న బొత్సా

విశ్రాంత ఉద్యోగికి సన్మానం

పాణ్యం: జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ పాణ్యం బ్రాంచిలో పని చేస్తున్న సుబ్బశాస్త్రి పదవీ విరమణ సందర్భంగా శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. బ్యాంక్ సేవలతో పాటు ఆధ్యాత్మిక సేవలందిస్తున్న సుబ్బశాస్త్రి సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పుల్లయ్య, వెంకటరెడ్డి, సత్యమూర్తి, రామిరెడ్డి, సంటెన్న, ఓబులరెడ్డి, రామసుబ్బయ్య, రాఘవరెడ్డి, గోపి, రామకృష్ణయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే సంక్షేమం

- టీడీపీ, వైసీపీలవి అవకాశవాద రాజకీయాలు
- తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలి

నంద్యాల (ఎడ్యుకేషన్): ముస్లిం మైనార్టీలు, దళితుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలి అన్నారు. శనివారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సుస్థిర పాలనను అందజేసే పార్టీ అని అన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ హయంలోనే రిజర్వేషన్లు అందించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో టీడీపీ, వైసీపీలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు, జగన్ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రాభివృద్ధిని పక్కనపెట్టి కేంద్రంలో మోదీకి గులాములు అయ్యారని విమర్శించారు. జగన్ తన తండ్రి ఆశయాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు పాలన రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. జాతీయ కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ చైర్మన్ ఖుర్షీద్ అహ్మద్ సాహెబ్ మాట్లాడుతూ దేశంలో ఎన్‌డీఏ పాలన గాడి తప్పిందని, ఎక్కడ చూసినా మైనార్టీలపై, దళితులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలు రాజకీయ విలువలను పక్కన పెట్టి కేసుల్లోంచి బయటపడేందుకు మోడీని ప్రసన్నం చేసుకుంటున్నారని అన్నారు. నంద్యాలలో జరిగే అభివృద్ధి ఉట్టి బూటకమని విమర్శించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ ఆలీఖాన్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, సైదా, కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న షబ్బీర్ ఆలీ

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన: కోట్ల

కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల పోలింగ్ దగ్గర పడటంతో కాంగ్రెస్ పార్టీ శనివారం పట్టణంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పట్టణంలోని వివిధ వార్డుల్లో సుడిగాలి పర్యటన చేశారు. నంద్యాల ముల్లాన్‌పేటలో మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, రాయదుర్గం ఇన్‌చార్జి చిన్న, కడప జిల్లా నగర అధ్యక్షుడు బండి జకరయ్య, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా నాయకుడు నాగమధు యాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు. నంద్యాల పెద్ద మార్కెట్ ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ ప్రచారం నిర్వహించారు. అలాగే యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకుడు అబ్రహాంరాయ్, వెంకట ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు పెద్దిరెడ్డి, దీపక్, శ్రీనివాసులు వన్ టౌన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. షాదిక్‌నగర్ మసీదు వద్ద రాష్ట్ర కిసాన్ సెల్ చైర్మన్ గురునాథ్‌రావు ప్రచారం నిర్వహించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అలాగే ప్రకాశం జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, సైదా ప్రచారం చేశారు. నంద్యాలలోని ఎంఎస్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల రాజు, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి, దేవ కుమార్‌రెడ్డి, పనబాక కృష్ణయ్య, చెంచలబాబు యాదవ్, తదితరులు కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ విజయానికి విస్తృత నిర్వహించారు. స్థానిక పెద్దకోటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజనాథ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి ప్రారంభించారు.



ప్రచారం నిర్వహిస్తున్న కేంద్ర మాజీ మంత్రి కోట్ల

వైసీపీపై చర్యలు తీసుకోవాలి: సోమిరెడ్డి

బండి ఆత్మకూరు: ఉప ఎన్నికల సందర్భంగా వైసీపీ వరుస ఆగడాలపై ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి జెడ్‌ప్లస్ క్యాట గిరీ, ఎన్‌ఎస్‌ఈ సెక్యూరిటీ ఉన్న ముఖ్యమంత్రి క్యాటరింగ్ వాహనం విషయంలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు అనవసర ఆందోళన చేసి అభాసుపాలయ్యారని అన్నారు. ఇటీవల నంద్యాలలో సీఎంపై చేసిన పలు వ్యాఖ్యలకు జగన్ తలదించుకోవాలని అన్నారు. ఎన్నికల్లో వైసీపీ నాయకులు డబ్బులు పంచుతూ పట్టుబడి పరువు పోగొట్టుకున్నారని అన్నారు. నగరి ఎమ్మెల్యే రోజా మంత్రులను, ఎమ్మెల్యేలను నోటికి వచ్చినట్లు నిందిస్తున్నారని, ఆమె ఎక్కడ కాలు పెడితే అక్కడ నాశనమేనని, పదికాలాల పాటు రోజా వైసీపీలోనే కొనసాగాలని అన్నారు. నంద్యాలను పులివెందులలా మారుస్తానని జగన్ అనడంలోని ఆంతర్యం ఏమిటో ఓటర్లు తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఉదయగిరి ఎమ్మెల్యే రామారావు, బద్వేలు ఎమ్మెల్యే జయరామయ్య, కడప జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పార్టీ పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి

శిల్పాను ఓడిస్తాం: జూపూడి

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని ఓడించి ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెబుతామని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం జిల్లెల్ల గ్రామంలో మాజీ మంత్రి మూలింటి మారెప్పతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా సహకారం అందిస్తున్నదని అన్నారు. శిల్పామోహన్‌రెడ్డి పదవిలో ఉన్నంత కాలం తన వ్యాపారాలను చక్కబెట్టుకున్నారని, దళితుల భూములు ఆక్రమించి వారి నోట్లు మట్టికొట్టారని, దళితులు శిల్పాకు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, దళిత సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు, దళితులకు రక్షణ లేదు: ఎమ్మెల్యే రోజా

గోస్పాడు: తెలుగుదేశం పాలనలో మహిళలకు, దళితులకు, ముస్లింలకు రక్షణ లేకుండా పోయిందని సినీ నటి, నగరి ఎమ్మెల్యే రోజా ఆరోపించారు. శనివారం పసురుపాడు, శ్రీరాంనగర్, తెళ్లపూరి, రాయపాడు, కూలూరు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ జాబు రావాలంటే బాబు రావాలని ఎన్నికలో ప్రచారం చేసి గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు సీఎం అయిన తరువాత నిరుద్యోగులను పూర్తిగా మోసం చేశారని అన్నారు. భూమా నాగిరెడ్డి వైసీపీకి వెన్నుపోటు పొడిచి సీఎం చంద్రబాబును నమ్మి ఆయన పక్షాన చేరాడని, ఆయన పొడిచిన వెన్నుపోటుతో భూమా గుండెపోటు వచ్చి మరణిస్తే వారి కుటుంబసభ్యులు శవరాజకీయాలు చేసి ఎన్నికలో లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కుమారుడికి ఏ అర్హత లేకున్నా ఎమ్మెల్సీని చేసి మంత్రి వర్గంలో స్థానం కల్పించారని ఆరోపించారు. టీడీపీ మంత్రులు దళితులపై, మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తోంటే సీఎం చంద్రబాబు నాయుడు వారిని మందలించకుండా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, ప్రసాద్, భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు.

చావు రాజకీయాలు చేస్తున్నారు: శిల్పా

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో భూమా కుటుంబ సభ్యులు చావు రాజకీయం చేస్తున్నారని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దబండ వద్ద ఆయన ప్రసంగిస్తూ టీడీపీ బెదిరింపులకు వైసీపీ కార్యకర్తలను భయపడదని అన్నారు. ఓటర్లను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు డిజిటల్ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత 220 సంవత్సరాలుగా నంద్యాల ప్రజలకు తాను సేవ చేస్తున్నానని, తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



ప్రచారంలో జగన్‌తో శిల్పా మోహన్ రెడ్డి

భూమా పిల్లలపైనా ప్రతాపం?

● నాగిరెడ్డి చివరి కోరిక నంద్యాల అభివృద్ధి
● ఆయన కలల సాకారానికి రూ.2,200 కోట్లతో పనులు
● ఆదర్శంగా పట్టణంగా నంద్యాలను తీర్చిదిద్దే పూచి నాది
● ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను సస్యశ్యామలం చేస్తా
● డ్వాక్రా నా మానస పుత్రిక..
● మైనార్టీలకు టీడీపీ ప్రభుత్వంలోనే భద్రత
● 50 వేలకు పైగా మెజార్టీ ఇస్తే మరింత ఉత్సాహంతో పని చేస్తా
● నంద్యాల రోడ్‌షోలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: తల్లిదండ్రుల్లేని పిల్లలపైనా మీ ప్రతాపం, కక్షసాధింపు అంటూ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నంద్యాల మండలంలోని అయ్యలూరు, అయ్యలూరు మెట్ట, పొన్నాపురం, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్‌జీవోకాలనీ, శ్రీనివాససెంటర్, గాంధీచౌక్, సంజీవనగర్ గేట్, సూరజ్ గ్రాండ్ హోటల్ సర్కిల్ ప్రాంతాల్లో సీఎం రోడ్ షో నిర్వహించారు. వివిధ కూడళ్లల్లో ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ 'నంద్యాల అభివృద్ధి భూమా చివరి కోరిక.. దాన్ని పరిపూర్తి చేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరుస్తానని అన్నారు. ప్రతిపక్ష నేత జగన్ నంద్యాలలోనే ఉండి ఉప ఎన్నిక ప్రచారం చూస్తూ తల్లిదండ్రులు లేని పిల్లలపై ప్రతాపం చూపుతున్నారు. నంద్యాలను పులివెందులలా మారుస్తానని జగన్ అంటున్నారు.. ఇక్కడి ప్రజలు శాంతికాముకులు.. వీరికి పులివెందుల సాంస్కృతి అవసరం లేదు. నంద్యాలలో భూమా కలల సాకారం కోసం రూ.2,200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేస్తున్నాం. నియోజకవర్గంలో రూ.115 కోట్లతో రోడ్ల అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 31 బీటీ రోడ్లు, 77 సీసీ రోడ్లు, 13 పంచాయతీ భవనాలు, 45 అంగన్‌వాడీ భవనాలు నిర్మిస్తున్నాం. 50 ఏళ్ల కలగా ఉన్న రోడ్ల విస్తరణను మేం చేపట్టాం. ఆటోనగర్‌లో 30 ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించి 10 వేల మందికి పట్టాలు ఇస్తాం. రోడ్లన్నీ విస్తరించి ఆధునికీకరించి విశాఖ, తిరుపతి తరహాలో నంద్యాల ఆదర్శ పట్టణంగా మారుస్తాం. చామకాలువ, కుందూనదిని పూర్తిస్థాయిలో ఆధునికీకరించి మురుగు లేకుండా, వరద రాకుండా చేస్తాం. ప్రధాన రోడ్లే కాదు వీధి వీధినా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాం. కొన్ని పనులు పది నుంచి 40 శాతం వరకు పూర్తి అయ్యాయి. అభివృద్ధిని అడ్డుకునే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి' అని పిలుపునిచ్చారు.

13 వేల మంది పేదలకు పక్కా ఇళ్లు

'పదేళ్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండటమే కాదు.. నా ప్రభుత్వంలో మూడేళ్లు ఇన్‌చార్జిగా ఉన్న వైసీపీ అభ్యర్థి శిల్పా ఏనాడూ నంద్యాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. పైగా ఆయన హౌసింగ్ మంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఇవ్వాల్సిన ఇంటి భూములను ఇందూ సంస్థకు అప్పనంగా కట్టబెట్టారు. ఆ అవినీతిలో సీబీఐ దాఖలు చేసిన చార్జిషీట్‌లో ఓట్లు అడిగేందుకు వచ్చిన వైసీపీ నేత ఏ-1 ముద్దాయి. అంతే కాదు వారి ప్రభుత్వంలో ఇళ్ల పేరుతో దొంగ బిల్లులు స్వాహా చేశారు. మా ప్రభుత్వం పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి భద్రత కల్పించే లక్ష్యంగా పని చేస్తున్నది. ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే మా లక్ష్యం. నంద్యాలలో ప్రభుత్వ భూమిలో అధునాతన సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానంతో 13 వేల ఇళ్లు నిర్మిస్తున్నాం. 15 వేల మంది జనాభా నివసించేలా టౌన్ షిప్‌గా ఆధునికీకరిస్తాం' అని చంద్రబాబు తెలిపారు. పట్టణంలో ఇల్లులేని పేదలందరికి ఇళ్లు కట్టిస్తామన్నారు.



నంద్యాలలో సీఎం చంద్రబాబు రోడ్‌షో

డ్వాక్రా నా మానస పుత్రిక

'పొదుపు, డ్వాక్రా సంఘాలకు నేనే బీజం వేశాను. ఈ రోజు డ్వాక్రా మహిళలు ఆర్థికంగా రాణించి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. డ్వాక్రా, మెప్మా మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకురావాలన్నదే నా తపన. రాష్ట్రంలో 90 లక్షల మంది ఆడ బిడ్డలకు పసుపు కుంకుమ కింద ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇచ్చాం. రాష్ట్ర విభజనతో ఆర్థిక కష్టాలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎక్కడా వెనుకడుగు వేయలేదు. కాంగ్రెస్ హయంలో కేంద్రం రూ.400 పింఛన్ ఇస్తే ఆ ప్రభుత్వం ఇక్కడ రూ.200 మాత్రమే ఇచ్చింది. వృద్ధులకు, వికలాంగులకు భరోసా కల్పించాలని రూ.1000, రూ.1500 నెల నెలా జీతం లాగా పింఛన్లు ఇంటికి పంపిస్తున్నాం. రేషన్ ద్వారా ఒక్కో మనిషికి 5కిలోల బియ్యం ఇస్తున్నాం. రైతులకు రుణమాఫీ చేశాం. అభివృద్ధిని యజ్ఞంలా చేస్తోంటే జగన్ అడ్డుకుంటున్నార'ని చంద్రబాబు విమర్శించారు.

నిరుద్యోగులకు భృతి

'నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రపంచ దేశాలు తిరిగి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చాం. తద్వారా ఉద్యోగ అవకాశాలు తీర్చాలన్నదే మా లక్ష్యం. రాయలసీమలో కియో, హీరో హోండా వంటి పరిశ్రమలు వస్తున్నాయి. ఉద్యోగాలు రానివారికి నెలకు రూ.2 వేల భృతి ఇస్తాం' అని చెప్పారు.

నంద్యాల సీడ్ హబ్‌గా అభివృద్ధి

'నంద్యాలను సీడ్ క్యాపిటల్‌గా అభివృద్ధి చేస్తాం. ఇక్కడ పండించే విత్తనాలను విదేశాలకు సరఫరా చేస్తాం. అమెరికా అయోవా విశ్వవిద్యాలయంతో ఒప్పందం చేసుకున్నాం. రాష్ట్రం, జిల్లా అభివృద్ధి కోసం నేను అలుపెరగకుండా కృషి చేస్తోంటే జిల్లాలో అభివృద్ధే జరగలేదని ప్రతిపక్ష నేత జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. కర్నూలును స్మార్ట్ సిటీగా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ఉర్దూ విశ్వవిద్యాలయంలో తరగతులు ప్రారంభమయ్యాయి. ట్రిపుల్ ఐటీ కళాశాల పనులు వేగవంతం చేస్తున్నాం. ఓర్వకల్లు దగ్గర విమానాశ్రయం పనులు మొదలయ్యాయి. సిమెంట్ పరిశ్రమలు వచ్చాయి. ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్ పనులు మొదలయ్యాయి.. జైన్ కార్పొరేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ పనులు మొదలు పెట్టారు. కానీ ప్రతిపక్ష నాయకుడికి ఒక్క పని కనిపించ లేదు. అందుకే అబద్ధాలు చెబుతున్నారు. ఓటు అస్త్రం మీ వద్ద ఉంది. దాంతో ఖతం చేద్దామ'ంటూ చంద్రబాబు ఘాటుగా స్పందించారు.

అగ్రిగోల్డ్, కేశవరెడ్డి బాధితులను ఆదుకుంటాం

'అగ్రి గోల్డ్, అక్షయా గోల్డ్, కేశవరెడ్డి డిపాజిట్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే వచ్చాయి. ఆ ప్రభుత్వంలో జరిగిన మోసాలు ఇవి. మా ప్రభుత్వం వచ్చాక అగ్రిగోల్డ్, కేశవరెడ్డి బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకున్నాం. వారి ఆస్తుల వేలం వేసి బాధితులకు రావాల్సి ప్రతి పైసా ఇప్పించే పూచీ నాదే' అని భరోసా కల్పించారు.

మైనార్టీలకు టీడీపీ ప్రభుత్వంలోనే భద్రత

'మైనార్టీ సంక్షేమం, భద్రత టీడీపీ ప్రభుత్వం లక్ష్యం. మా ప్రభుత్వం వచ్చాక ఎక్కడా మత ఘర్షణలు జరగలేదు. మత సామరస్యం మా సిద్ధాంతం. ముస్లిం మైనార్టీ ఆస్తుల పరిరక్షణ, మసీదుల అభివృద్ధి, క్రిస్టియన్‌ల ఆస్తుల సంరక్షణ మాతోపాటు ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేస్తామని వివరించారు. ముస్లింలకే శాసన మండలి ఛైర్మన్ ఇస్తామన్నారు. నంద్యాలకు చెందిన ఫరూఖ్‌కు ఎమ్మెల్సీ, నౌమాన్‌ను ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌ను చేశాం' అని అన్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట

'రాష్ట్రంలోనే కాదు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీట వేశాం. వైఎస్ ప్రభుత్వంలో జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చి దోపిడీ చేస్తే.. మా ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు సాగునీరు ఇస్తోంది. మూడు నెలల్లో 28 ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. జిల్లాలో ముచ్చుమర్రి, హంద్రీ-నీవా, గురురాఘవేంద్ర ప్రాజెక్టులు పూర్తి చేసి కరువు నేలలను సస్యశ్యామలం చేస్తాం. నదుల అనుసంధానం గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఇచ్చి.. డెల్టా నీటి వాటాను శ్రీశైలంలో నిల్వ చేసి రాయలసీమకు ఇస్తున్నాం. గాలేరు-నగరిని పూర్తి చేసి గండికోట ద్వారా పులివెందులకు నీళ్లిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే. నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపును ఎవరూ అడ్డుకోలేరు. 50 వేలకుపైగా మెజార్టీ ఇస్తే.. అది టానిక్‌లా పని చేసి మరింత ఉత్సాహంతో మీ అభివృద్ధి కోసం పని చేస్తా' అని అన్నారు. సీఎంతోపాటు మంత్రి అఖిలప్రియ, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్, ఎమ్మెల్సీ ఫరూఖ్, నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు డాక్టర్ నౌమాన్, డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్నకు నీరాజనం

● రోడ్‌షోకు భారీగా తరలి వచ్చిన జనం
● తెలుగు తమ్ముళ్లలో ఉత్తేజం నింపిన పర్యటన

ఆంధ్రజ్యోతి -కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్‌షోకు జనం నీరాజనం పలికారు. ఎక్కడికి వెళ్ళినా చంద్రన్నను చూడాలని.. ఆయన ప్రసంగం వినాలని భారీగా తరలి వచ్చారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 10.30 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి అయ్యలూరు గ్రామానికి 11.45కు సీఎం చంద్రబాబు వచ్చారు. సీఎం రాకకోసం అప్పటికే భారీగా తరలి వచ్చారు. 12.00 గంటలకు ప్రసంగం మొదలు పెట్టి దాదాపు 45 నిమిషాలు ప్రసంగించారు. ఓ పక్క ప్రతిపక్షాలను ఎండగడుతూ.. మరో పక్క ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అయ్యలూరు, అయ్యలూరు మెట్ట, పొన్నాపురం, హౌసింగ్ బోర్డు కాలనీల మీదుగా సాయంత్రం 4.15 గంటలకు ప్రభుత్వాసుపత్రి సర్కిల్‌కు చేరుకున్నారు. అప్పటికే వేనవేలుగా జనం అక్కడికి చేరుకున్నారు. ఎటుచూసినా జన సందోహమే కనిపించింది. తరలి వచ్చిన ప్రజలను చూసి సీఎం చంద్రబాబు ఉద్వేగం, ఉత్సాహంతో ప్రసంగించారు. ఓ పక్క కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ.. మరో పక్క పథకాలు వివరించారు. తమ్ముళ్లూ.. అన్నప్పుడల్లా భారీగా జనం కేరింతలు కొట్టారు. మహిళలు భారీగా తరలి వచ్చారు. అంతేకాదు మిద్దెలపైన ఎటుచూసినా చంద్రన్నను చూసేందుకు తరలి వచ్చిన జనమే. అక్కడి నుంచి సాయిబాబా నగర్, విశ్వనగర్‌సెంటర్, చంద్రశేఖర్ థియేటర్ సెంటర్, టెక్కె మార్కెట్ యార్డు, పద్మావతినగర్ ఆర్చి, రాజ్‌థియేటర్ సెంటర్, శ్రీనివాసనగర్, గాంధీచౌక్, బైర్మన్‌స్ట్రీట్, ఆర్‌టీసీ బస్టాండ్, సంజీవనగర్, సూరజ్ గ్రాండ్ హోటల్ సర్కిల్ వరకు రోడ్‌షో సాగింది.

ఏ వీధిలో చూసినా చంద్రన్నకు జనం ఘన స్వాగతం పలికారు. రోడ్ల విస్తరణ చేసిన వీదుల్లో చంద్రన్న చూసి అన్నా ఇది మీ అభివృద్ధే అంటూ జనం చూపించారు. మరో నాలుగు రోజుల్లో పోలింగ్ జరుగుతుండగా చంద్రన్న పర్యటన తెలుగు తమ్ముళ్లల్లో మరింత జోష్‌ను నింపింది. ఆయా సర్కిళ్లల్లో తమ్ముళ్లూ మీ ఓటు ఎవరికి.. అయ్యలారా మీ ఓటు ఎవరికి.. అక్కలారా, అమ్మలారా మీ ఓటు ఎవరికి అని చంద్రబాబు ప్రశ్నించగా.. వేలాది గొంతులు ఏకమై సైకిల్‌కే అంటూ పెద్దగా నినదించాయి. ఉదయం 11.45కు ప్రారంభమైన రోడ్‌షో రాత్రి 9.15 గంటల వరకు సాగింది.

సీఎంను కలిసిన ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు

● అయ్యలూరులో సీఎంను సన్మానించిన జయంతి వెంకటేశ్వర్లు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు శనివారం కలిశారు. రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్‌తో కలిసి ఆయన నంద్యాల మండలం అయ్యలూరు రోడ్‌షోలో చంద్రబాబును కలిశారు. శాలువకప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. పది రోజుల క్రితం హైదరాబాదులో వైసీపీ అధినేత జగన్‌కు కలిసిన జయంతి వెంకటేశ్వర్లు ఉప ఎన్నికలకు మూడు రోజుల ముందు నంద్యాలలో సీఎం చంద్రబాబును కలవడం కొసమెరుపు.



సీఎం చంద్రబాబును సన్మానిస్తున్న జయంతి వెంకటేశ్వర్లు

టీడీపీ గెలుపు నవ్యాంధ్ర ప్రగతికి మలుపు: మంత్రి గంటా

నంద్యాల: ప్రగతి పథంలో పయనిస్తున్న నవ్యాంధ్రను మరింత అభివృద్ధి బాటలో నడిపించే శక్తి చంద్రబాబుకే సాధ్యమని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం నంద్యాలలో వివిధ సామాజిక వర్గాల నాయకులు, వివిధ సంఘాలతో విడివిడిగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే టీడీపీకి ఓటు వేయాల్సిన అవసరాన్ని వివరించారు. విభజన అనంతరం నవ్యాంధ్రను చంద్రబాబు అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ వేషధారణలో..



టీడీపీ జెండాలతో...



బాబుకు నీరాజనం

నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు అయ్యలూరు, అయ్యలూరు మెట్ట, పొన్నాపురం, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్‌జీవోకాలనీ, శ్రీనివాససెంటర్, గాంధీచౌక్, సంజీవనగర్ గేట్, సూరజ్ గ్రాండ్ హోటల్ సర్కిల్ ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. వివిధ కూడళ్లల్లో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. భారీ జన సందోహం మధ్య ఆయన మట్లాడుతూ నంద్యాలను నెంబర్ వన్ పట్టణంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. అయితే ప్రతిపక్ష నేత జగన్‌కు తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కనబడటం లేదని, అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.





టీడీపీ జెండాలతో స్వాగతం పలుకుతున్న బంగి అనంతయ్య



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



చిన్నారిని ఎత్తుకున్న సీఎం



సీఎంను సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు



సీఎం రాకకోసం ఎదురుచూస్తున్న నేతలు



డ్రైనేజీ కాల్వను పరిశీలిస్తున్న సీఎం



మేడలపై నుంచి సీఎం చూస్తున్న జనం



అభివాదం చెబుతున్న విద్యార్థులు





సీఎంకు సమస్యను వివరిస్తున్న మహిళలు

చంటిబిడ్డతో..



అదిగో బాబు..



ఫొటో తీసుకుంటున్న మహిళలు



ఆసక్తిగా వింటున్న కార్మికులు



చెట్లపైన హాయిగా...



మేడలపై నుంచి...



సీఎంను చూస్తూ..



డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్ లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఒ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   (1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81
2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   (1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
   (5) None of these
3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$
   (1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50
4. $-676.76+1237+897.34-?=1294.25$
   (1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
   (5) None of these
5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}=?$
   (1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
   (1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these
7. What is the average marks scored in Reasoning by all the students?
   (1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these
8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
   (1) 42% (2) 41% (3) 40% (4) 39%
   (5) None of these
9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
   (1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these
10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
   (1) 47% (2) 54% (3) 57% (4) 50%
   (5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
   (1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33
12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
   (1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5
13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
   (1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25
14. 19 35 89 217 ? 899
   (1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467
15. 19 29 47 77 125 ?
   (1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225
16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
   (1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these
17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
   (1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
   (4) 66 cm/s (5) 44 cm/s
18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these

Answers With Explanation

(1-5) :


1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$
   $\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$
   $\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$
   $\therefore\ ?=169$
2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$
   $=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$
   $=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$
   $=\frac{117+9-80}{26}$
   $=\frac{46}{26}=\frac{23}{13}$
3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$
   $=(21\times207\times7)\div(196\times23)$
   $=\frac{21\times207\times7}{196\times23}=6.75$
4. (5) $-676.76+1237+897.34-?=1294.25$
   $\Rightarrow 1457.58-?=1294.25$
   $\Rightarrow ?=1457.58-1294.25$
   $=163.33$
5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$
   $=\frac{(110+64+16)^2}{100}+375+544$
   $=\frac{36100}{100}+919$
   $=919+361=1280$

(6-10) :


6. (3) Required total
   $=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$
   $=105+60+28+29+57+109$
   $=388$
7. (4) Required average
   $=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$
   $=\frac{1}{10}\times290$
   $=29$
8. (2) Required percentage (%)
   $=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$
   $=\left(\frac{27}{66}\times100\right)\%$
   $=40.90\%\approx41\%$
9. (5) Required difference
   $=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$
   $=(26+114)-(28+72)$
   $=140-100=40$
10. (4) Total marks obtained by Poonam
   $=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$
   $=84+48+24+23+53+105$
   $=337$
   $\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$
   $=50.29\%$
   $\approx50\%$

(11-15) :

11. (2) The number series is as follows:
   $3\times2+5=11$
   $11\times3-6=$ **27**
   $27\times4+7=115$
   $115\times5-8=567$
   $567\times6+9=3411$
12. (4) The number series is as follows:
   $326.34375\div1.5+1.5=219.0625$
   $219.0625\div2.5+2.5=90.125$
   $90.125\div3.5+3.5=29.25$
   $29.25\div4.5+4.5=11$
   $11\div5.5+5.5=$ **7.5**
13. (4) The number series is as follows:
   $5\times4+3=23$
   $7\times3+3=24$
   $9\times2+3=$ **21**
   $11\times1+3=14$
14. (5) The number series is as follows :
   $19+2\times2^3=35$
   $35+2\times3^3=89$
   $89+2\times4^3=217$
   $217+2\times5^3=$ **467**
   $467+2\times6^3=899$
15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x
   $\therefore$ No. of empty pipe = $8-x$
   ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$
   $\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$
   $\Rightarrow 32-4x-3x=4$
   $\Rightarrow 7x=28$
   $\Rightarrow x=4$
17. (4) Let the speed of smaller wheel = x c.m/s
   In 10 sec, it will cover $10x$ cm.
   $\therefore$ Distance covered by the smaller wheel in one revolution
   $=2\times\frac{22}{7}\times3.5=22$ cm
   $\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
   $=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)
   Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm
   $\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec = $\frac{1980-10x}{44}$ ....(ii)
   ATQ,
   $\frac{5x}{11}=\frac{1980-10x}{44}$
   $\Rightarrow 20x+10x=1980$
   $\Rightarrow 30x=1980$
   $\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.
18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 27

హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)

ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్ మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్ మెంటల్ లా/ ఇంట లెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ ఛైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in

ముఖ్యమంత్రికి మెమెంటో అందజేత

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీనరసింహస్వామి మెమెంటోను సీఎం చంద్రబాబునాయుడుకు అందజేసినట్లు అహోబిలం దేవస్థానం ఫొటోగ్రాఫర్ ప్రసాద్ తెలిపారు. నంద్యాలకు వచ్చిన సీఎంకు ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం సందర్భంగా శేష వస్త్రం, మెమోంటోను శనివారం అందించినట్లు తెలిపారు. సీఎం ఫొటోగ్రాఫర్లను అభినందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల ఫొటోగ్రాఫర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

'క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు'

ఆళ్లగడ్డ: క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సబ్‌జైలు సూపరింటెండెంట్ అజ్గర్ హుసేన్ అన్నారు. పట్టణంలోని కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ, ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డేను శనివారం కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీనాథ్‌రెడ్డి, మల్లేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అజ్గర్ హుసేన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, తల్లిదండ్రుల, కళాశాలల పేరు ప్రతిష్టలు విద్యార్థుల ఆధారపడి ఉంటాయన్నారు.



మాట్లాడుతున్న సబ్‌జైలు సూపరింటెండెంట్ అజ్గర్ హుసేన్

టెక్నాలజీని మంచికి ఉపయోగించుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సబ్ జైల్ సూపరింటెండెంట్ అజ్గర్ హుసేన్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి

శిరివెళ్లలో..
క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలుగుతుందని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అన్నారు. కళాశాలలో ఫ్రెషర్స్‌డేను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్‌కుమార్, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రాధాకృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గోవిందునాయక్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు యోగేశ్వరనాయుడు, పార్వతి, లలిత, నాగరాజు, నాగేశ్వరరావు, నాగేంద్ర, మెహర్‌జహన్, రవిశేఖర్, మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన గుడ్లు అందిస్తాం: డిప్యూటీ డీఈవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రుద్రవరం: విద్యార్థులకు నాణ్యమైన కోడిగుడ్లు అందిస్తామని డిప్యూటీ డీఈవో అరవిందమ్మ తెలిపారు. మాచినేనిపల్లె పాఠశాలలో కోడిగుడ్ల నుంచి పురుగులు రావడంపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో ఆమె స్పందించారు. శనివారం ఆమె మాట్లాడుతూ చెడిపోయిన గుడ్లను విద్యార్థులకు అందించరాదని అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. చెడిపోయిన కోడి గుడ్ల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

'బోరు బావులను మూసివేయించాలి'

ఉయ్యాలవాడ: మండలంలోని మూతలు తెరిచి వృథాగా ఉన్న బోరుబావులను మూసివేయించాలని ఎంపీడీవో మహేష్‌కుమార్ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ వృథాగా ఉన్న బోరు బావులను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ఓడీఎఫ్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణాల్లో ఉన్నవాటికి బేస్‌మెంట్ బిల్లులు తయారు చేసి తమకు సమర్పించాలని కార్యదర్శులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పాపారాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో

'నేడు ఎన్‌వోఎస్ పరీక్ష'

రుద్రవరం: మండలంలోని 19 పంచాయతీలలో ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహిస్తున్నామని మండల కో-ఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ వయోజనుల అక్షరాస్యత పెంచడమే సాక్షరభారత్ కేంద్రాల లక్ష్యమన్నారు. కార్యక్రమంలో గ్రామ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..
ఎన్ఐవోఎస్ పరీక్ష ఆదివారంనిర్వహిస్తున్నామని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ రమణారెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి వీలు కలిగిన సమయంలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో 350 మంది నూతన అక్షరాస్యులు ఉన్నారని రమణరెడ్డి తెలిపారు.

సంజీవరాయుడికి పూజలు

చాగలమర్రి: శ్రావణమాసం సందర్భంగామండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలో వెల్లాల క్షేత్రంలో శనివారం సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహిళలు స్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకిసేవ నిర్వహించి వరుణ దేవుడు కరుణించాలంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మద్దిలేటి, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయానికి బీరువా విరాళం

శిరివెళ్ల: సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి గోస్పాడు మండలం దీబగుంట్లకు చెందిన లక్ష్మీనరసింహుడు అనే దాత బీరవాణు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో జనార్దన శనివారం తెలిపారు. ఆలయ అర్చకులు రంగనాయకులు స్వామి, పవన్‌కుమార్‌శర్మ సర్వ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి బీరువా దాత లక్ష్మీనరసింహుడికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికినట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

ఘనంగా సన్మానం

ఉయ్యాలవాడ: మండలంలోని మాయలూరు ఉన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిని పాఠశాల యాజమాన్యం శనివారం ఘనంగా సన్మానించింది. శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య ఆచారి అన్నారు. ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసును, పింఛన్ విధానాన్ని అమలుకు శ్రీనివాసరెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవాణి, రమేష్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

రుద్రవరం: గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజలు ప్రారంభించారు. భక్తులు లక్ష్మీనరసింహస్వామికి కాయ కర్పూరం సమర్పించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

'ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి'

చాగలమర్రి: ఎమ్మార్ టీకాను తప్పనిసరిగా వేయించాలని వైద్యుడు మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం 17వ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు టీకాలను వైద్య సిబ్బంది వేశారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధులను నిర్మూలించేందుకు ఎమ్మార్ టీకా సంజీవని లాంటిదన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, ఏఎన్ఎంలు మంజుల, ఉమాదేవి, అంగన్‌వాడీ వర్కర్ చంద్రకళ, ఆశా వర్కర్ పాల్గొన్నారు.


చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

పాఠశాల ఆకస్మిక తనిఖీ

ఉయ్యాలవాడ: మండలంలోని నర్సిపల్లె ప్రాథమిక పాఠశాలను విద్యాధికారి రఘురామిరెడ్డి వార్షిక ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాలు వంటి వాటిపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన, ఆటల పోటీలు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

పాఠశాల ఏర్పాటుపై తల్లిదండ్రులతో సమావేశం

రుద్రవరం: మండలంలోని బాలస్వామి బావి గిరిజన తండాలో ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు శనివారం గ్రామంలో గిరిజనులతో ఎంఈవో హుసేన్ సాహెబ్ సమావేశమయ్యారు. పాఠశాల ఏర్పాటుపై గిరిజనులతో అభిప్రాయాలు సేకరించారు. తండాలో 23 మంది గిరిజన పిల్లలు పాఠశాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తల్లిదండ్రులు చెప్పారని ఎంఈవో తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల ఆధార్‌కార్డులు సేకరించామని తెలిపారు. అలాగే కొత్త వెలగలపల్లె గ్రామంలో కూడా పాఠశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నివేదికను జిల్లావిద్యాశాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు ఎంఈవో తెలిపారు. బాలస్వామిబావి తండా గ్రామానికి చెందిన విద్యార్థులు హరినగరం పాఠశాలకు వెళ్లేందుకు రెండు గ్రామాల మధ్య రెండు చిన్న వాగులు ఉన్నాయని తెలిపారు. వాగుల్లో వర్షకాలం నీరు ప్రవహిస్తుందని, దీంతో ఎలాంటి ఇబ్బందులు పడకుండా తండాలో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.


గిరిజనులతో మాట్లాడుతున్న ఎంఈవో హుసేన్ సాహెబ్

‘బ్రాహ్మణులు పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలి’

రుద్రవరం: పింఛన్ల కోసం బ్రాహ్మణులు కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎంకోబరావు శనివారం తెలిపారు. రూ.3 లక్షలు ఆదాయం లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బ్రాహ్మణుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరం

● దళిత కాలనీల్లో సమస్యలు ● పట్టించుకోని అధికారులు ● ఇబ్బందులు పడుతున్న దళితులు

ఆళ్లగడ్డ: ఎస్సీ, ఎస్టీల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో ఇందిరమ్మ కలల పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో కాలనీల్లో అన్ని వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించింది. నియోజకవర్గంలోని అధికారులు గ్రామసభలు నిర్వహించి వివిధ రకాల అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో ఎవరూ పట్టించుకోలేదు.

గ్రామ సభలకే పరిమితం

నియోజకవర్గంలో మండల స్థాయి అధికారులు వివిధ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్, పీఆర్, హౌసింగ్ ఏఈలతో పాటు ఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది, సాక్షరభారత్, విద్య, వైద్య సిబ్బంది గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో గ్రామసభలు నిర్వహించారు. సమస్యలను వినతి పత్రాల ద్వారా తెలపాలని కోరారు. గ్రామాల్లోని కాలనీల్లో శ్మశాన వాటికలను అభివృద్ధి, రహదారుల ఏర్పాటుతో పాటు కాలనీల్లో అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల, వీధి లైట్లు, సీసీ రోడ్లు, సబ్ సెంటర్ వంటివి నిర్మించాలని కోరారు.

అంచనాలు ఇలా..

నియోజకవర్గంలోని 90 పంచాయతీల పరిధిలో ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి రూ.90 కోట్లు నిధులు అవసరమని నివేదికలు రూపొందించి ఉన్నతాధికారులకు పంపించారు. జిల్లాలోని 54 మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికై దాదాపు రూ.800 కోట్లు నిధులు అవసరమని నివేదికలు ప్రభుత్వానికి పంపించారు. ఏళ్ల గడుస్తున్నా ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం మార్పుతో ఇందిరమ్మ కలల పథకం కనుమరుగైంది.


దొరకొట్టాల పూరిగుడిసెలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం


అహోబిలం చెంచుకాలనీలో రోడ్డు దుస్థితి

కలగా.. ఇందిరమ్మ కలలు

ఇందిరమ్మ కలలు పథకంతో అధికారులు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు వెళ్లి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో కాలనీలు అభివృద్ధి అవుతాయని కాలనీ వాసులు ఆశపడ్డారు. ఇందులో భాగంగానే శ్మశాన వాటికలను అభివృద్ధి పరచాలని, వెళ్లేందుకు దారులు కల్పించాలని దరఖాస్తులు అందించారు. నివేదికలు రూపొంది ప్రభుత్వానికి పంపిస్తున్నామని, నిధులు మంజూరవగానే పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీలు ఇచ్చారు. నియోజకవర్గంలోని అహోబిలం, మిట్టపల్లె, దొర్నిపాడు, అర్జునాపురం, దొరకొట్టాల తదితర గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీలు సమస్యలకు నిలువెత్తు సాక్ష్యాలుగా ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో నేటికి ప్రభుత్వ పాఠశాల లేదు. అంగన్‌వాడీ కేంద్రాలు భవనాలు లేక పూరిగుడిసెల్లోనే కొనసాగిస్తున్నారు. రహదారులు అధ్వానంగా ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు లేక కర్రలను పాతుకొని వాటికి తీగలు అమర్చుకొని వీధిదీపాలు వెలిగించుకుంటున్నారు.

శ్మశానాల దుస్థితి..

ఇందిరమ్మ కలల పథకంతో శ్మశాన వాటికలు, రహదారులు అభివృద్ధి చెందుతాయని ఆశించారు. అయితే ఎస్సీ, ఎస్టీల ఆశలు కొంత కాలానికే అడియాశలయ్యాయి. శ్మశాన వాటికలకు స్థలం లేక రహదారుల పక్కనే పూడ్చుకుంటున్నారు. బోడెమ్మనూరు, రామచంద్రాపురం, వెంకటేశ్వరనగర్, యాదవాడ ఎస్సీ, ఎస్టీలకు శ్మశాన వాటికల స్థలాలు లేవు. దీంతో గ్రామాలకు సమీపంలో ఉన్న చెరువు కట్టలపై పూడ్చుకుంటున్నారు. కాలనీవాసులంతా శ్మశాన వాటికకు స్థలం కల్పించాలని ఆయా మండలాల తహసీల్దార్లకు వినతి పత్రాలు అందించారు.

పేరుకే పథకాలు



ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సమస్యల నివారణకు చేపట్టే పథకాలు కాగితాలకే పరిమితన్నారు. చనిపోయే వారిని ఖననం చేసేందుకు స్థలం కూడా కేటాయించలేని స్థితిలో పాలకులు ఉండటం దారుణం. రహదారులు కూడా సరిగ్గా లేవు.

- బాలకొండమ్మ, అహోబిలం

వినతులు పరిశీలించాం



మండలంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీవాసులు శ్మశాన వాటికలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. వాటిని పరిశీలించాం. వీటి కోసం భూములు ఇచ్చేవారుంటే ముందుకు రావాలని కోరాం. ఎవరైనా ముందుకు వస్తే కొనుగోలు చేసి ఇస్తాం.

- సత్యశ్రీనివాసులు, తహసీల్దార్, ఆళ్లగడ్డ

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి: ఎస్ఐ


మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రశేఖరరెడ్డి

ఆళ్లగడ్డ: రక్తదానం చేసి ప్రాణదాతులు కావాలని పట్టణ ఎస్ఐ చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రజ్ఞ విద్యాసంస్థల కార్యాలయంలో మానవత సేవా సంస్థ జిల్లా కార్యదర్శి అమీర్ బాషా అధ్యక్షతన శనివారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు రక్తదాతలుగా మారి, ఇతరుల జీవితాలలో వెలుగు నింపాలని కోరారు. విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు గురి కాకుండా, ఆత్మ విశ్వాసంతో, సంకల్పంతో, మంచి లక్షణాలతో మెరుగైన విద్యను అభ్యసించి మంచి మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో బృందావన్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్, మానవత సంస్థ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు, రక్తదాన నిర్వాహకుడు పరమేష్, ప్రజ్ఞ కళాశాల ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎంయూ వ్యవస్థాపక దినోత్సవం


పాల్గొన్న నాయకులు, కార్మికులు

ఆళ్లగడ్డ: నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంఘానిన ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయ్యాయని యూనియన్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆర్టీసీ డిపో ఆవరణలో జెండాను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. వ్యవస్థాపకుడు దివంగత ర్మామోహన్‌రావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఏపీఎస్ ఆర్టీసీలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అధికారంలోకి వచ్చిన సమయంలో కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసి విజయం సాధించిందని రాజశేఖర్ అన్నారు. కార్మికుల సంక్షేమానికి ఎన్ఎంయూ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు ఎన్‌కే రావు, సీసీఎస్ డెలికెట్ చెన్నయ్య, జనార్దన్, సుబ్బయ్య, ప్రహ్లాద, సీఆర్‌బాబు, ఎ.శ్రీనివాసులు, బీఎస్‌రెడ్డి, జగదీష్, బాలయ్య, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	50
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	20
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	60
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

చాగలమర్రి: మండలంలోని ఎం.తండా గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి విద్యుత్ ఏఈ మద్దిలేటి చర్యలు తీసుకున్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించాలంటూ గిరిజనులు శుక్రవారం ఆందోళన చేయడంతో ఆయన గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా కల్పించారు. విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసుకొని బిల్లులు సకాలంలో చెల్లించాలని, లేకపోతే కనెక్షన్లు తొలగిస్తామనిహెచ్చరించారు.

ఘనంగా సామూహిక వ్రతం


కుంకుమార్చన చేస్తున్న మహిళలు

చాగలమర్రి: మండల కేంద్రంలోని స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక వ్రత మహోత్సవాన్ని నిర్వహించారు. కుంకుమతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వరుణ దేవుడు కరుణించాలంటూ మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కృష్ణంప్రసాద్, శివయ్య, మల్లికార్జున, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో గ్రేడింగ్ పెంచాలి: ఎంఈవో


పుస్తక పఠనం చేయిస్తున్న ఎంఈవో

చాగలమర్రి: ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థుల్లో గ్రేడింగ్ పెంచాలని ఎంఈవో అనూరాధ తెలిపారు. శనివారం స్థానిక ఉర్దూ పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి గ్రేడింగ్ తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పోలింగ్ రోజున సెలవు ప్రకటించిన ప్రభుత్వం

కర్నూలు(కలెక్టరేట్/న్యూసిటీ): నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ రోజున (23వ తేదీ) నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో పనిచేసే ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవును ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ జీవో జారీ చేశారని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. పోలింగ్ రోజున కార్మికులతో పనిచేయించే యాజమాన్యాలపై చర్య తీసుకుంటామని కార్మిక శాఖ ఉపకమిషనర్ బాలునాయక్ తెలిపారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ వేసిన పిల్లల వివరాలను

యాప్‌లో పొందుపర్చాలి'

కర్నూలు(కలెక్టరేట్): ఎంఆర్ వ్యాక్సిన్ వేసిన పిల్లల వివరాలను ఎంఆర్ యాప్‌లో పొందుపరచాలని డీఎంఅండ్‌హెచ్‌వో డా. నరసింహులు వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి ఆయన వారితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పీహెచ్‌సీ సెంటర్ల సిబ్బంది, ఏఎన్‌ఎంలకు యాప్ ఉపయోగించే పద్ధతిపై శిక్షణ ఇచ్చారు. డీఎం అండ్‌హెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 లక్షల మంది పిల్లలు ఉన్నారని, ఇప్పటి వరకు 7,95,163 మందికి వ్యాక్సిన్ వేసి 64.7శాతంతో రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచామన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేసే సిబ్బంది ట్యాబ్‌ల ద్వారా చిన్నారి ఆధార్‌కార్డు వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, కార్డు లేని పక్షంలో తల్లి లేదా తండ్రి ఆధార్ వివ రాలను పొందుపరచాలన్నారు. కాన్ఫరెన్స్‌లో డీఐవో వెంకటరమణ, పీవో డీఐటి డా.సరస్వతి, ఆదోని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.శ్రీదేవి పాల్గొన్నారు.

22 మండలాల్లో వర్షం

● నందికొట్కూరులో 40 ఎంఎం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం 22 మండలాల్లో 5 ఎంఎం నుంచి 40 ఎంఎం దాకా వర్షపాతం నమోదైంది. నందికొట్కూరులో 40 ఎంఎం, కోసిగిలో 28.2, గోనెగండ్లలో 28.2, జూపాడుబంగ్లాలో 26.2, పెద్దకడబూరు 21.6, పగిడ్యాల 18.4, ఎమ్మిగనూరు 18.4, పాములపాడు 13.4, వెలుగోడు 12.8, ఆత్మకూరు 10.4, మంత్రాలయం 10.2, మిడుతూరు 9.4, గూడూరు 9, మహానంది 8.6, గడివేముల 8.4, కొత్తపల్లి 8.2, నందవరం 7.4, కృష్ణగిరి 7.2, ఆస్పరి 6.4, కౌతాళం 5.4 ఎంఎం, మిగిలిన మండలాల్లో 4 ఎంఎం నుంచి 5 ఎంఎం వర్షం కురిసింది. ఈ నెల 135 ఎంఎం సాధారణ వర్షపాతానికి 89.9 ఎంఎం వర్షపాతం నమోదైంది.

గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

కర్నూలు (కల్చరల్): గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ప్రతిభాపోటీలు నిర్వహిస్తున్నామని సమితి నగర కార్యాధ్యక్షుడు కృష్ణన్న తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేశామన్నారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీ 'చైనా వస్తువులను బహిష్కరించవలసిన ఆవశ్యకత - స్వదేశీ వస్తువుల వినియోగం, దేశాభివృద్ధి' అంశంపై ఉంటుందని చెప్పారు. చిత్ర లేఖన పోటీలో 'వివిధ రూపాల్లో గణేశుడు' అంశంపై ఉంటుందని, ఈ పోటీలను స్థానిక బుధవార పేటలోని కేశవ మెమోరియల్ స్కూల్‌లో 27 వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నిమజ్జనం రోజున వినాయక ఘాట్‌లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని వివరించారు. బహుమతులు మూడు కేటగిరీల్లో ఉంటాయని, కళాశాల విద్యార్థులు 1వ క్యాటగిరీ, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు 2వ క్యాటగిరీ, 5, 6, 7వ తరగతుల విద్యార్థులు 3వ క్యాటగిరీగా పరిగణిస్తామని పేర్కొన్నారు. 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను కేశవ మెమోరియల్ పాఠశాలలో నమోదు చేసుకోవాలని కోరారు.

నేడు నగర గణేశ్ ఉత్సవాల ప్రతినిధులతో సమావేశం

నగరంలోని వివిధ ప్రాంతాల్లో గణేశ్ మంటపాల నిర్వాహకులతో ఆదివారం సాయంత్రం 6 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి నగర కార్యాధ్యక్షుడు కె.కృష్ణన్న, నగర సంఘటన కార్యదర్శి కాళింగి నరసింహ వర్మ తెలిపారు. స్థానిక కేసీ కెనాల్ సమీపంలోని వినాయక ఘాట్ గణేశ్‌మందిరంలో జరిగే ఈ సమావేశానికి నగరంలోని గణేశ్ ఉత్సవాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. గణేశ్ నవరాత్రోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, నిమజ్జన వేడుకలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	159	3369	5626
వేరుశనగ	267	2488	4079
ఆముదం	3	3851	3851

వీరారెడ్డిపల్లె పాఠశాలకు

స్వచ్ఛ విద్యాలయ పురస్కారం



వీరారెడ్డిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

శిరివెళ్ల: మండలంలోని వీరారెడ్డిపల్లె జడ్పీ పాఠశాల జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైంది. 2016-17 విద్యా సంవత్సరానికి పాఠశాలలో పచ్చదనాన్ని పెంచినందుకు ఈ అవార్డు దక్కింది. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో జరిగే సదస్సులో పురస్కారం అందుకోనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ తెలిపారు. పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అప్పటి ఎంఈవో శంకర్‌ప్రసాద్, డీఈవో తాహేరా సుల్తానా ప్రోత్సహించారని తెలిపారు.

సరిహద్దుకు చేరిన ఎల్లెల్సీ నీరు

ఆలూరు రూరల్: జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం తుంగభద్ర డ్యాం నుంచి విడుదల చేసిన నీరు శనివారం ఆంధ్ర సరిహద్దు చింతకుంటకు చేరాయి. గురువారం డ్యాం నుంచి బోర్డు అధికారులు 500 క్యూసెక్కులు విడుదల చేశారు. తాగేందుకు నీటిని విడుదల చేశామని, జల చౌర్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



చింతకుంట వద్ద ప్రవహిస్తున్న ఎల్లెల్సీ నీరు

2 టీఎంసీలపై దోబూచులాట

● 11 రోజులు అవుతున్నా నిరీక్షణే ● ముఖ్యమంత్రి నిర్ణయమే ఫైనల్

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు తాగునీటి అవసరానికి తుంగభద్ర జలాశయం నుంచి 2 టీఎంసీల నీరు విడుదల చేయించాలని కలెక్టర్ సత్యనారాయణ ఈ నెల 8న ప్రభుత్వానికి పంపిన నివేదికపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ఇటీవల వర్షాలకు గాజులదిన్నె జలాశయంలో చేరిన నీటిని కర్నూలుకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం అందులోని 0.52 టీఎంసీలు నాలుగైదు రోజులకు మించిరాదని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. తుంగభద్ర జలాశయం నుంచి ఎల్లెల్సీకి విడుదలవుతున్న 500 క్యూసెక్కులు ఇంకా కర్నూలుకు రాలేదు.

● 2 టీఎంసీలే ఆధారం..

ప్రభుత్వానికి కలెక్టర్ పంపిన నివేదికపైనే జలవనరులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆశలు పెట్టుకున్నారు. 8వ తేదీన నివేదిక పంపితే ప్రభుత్వం నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోవడంపై జిల్లా అధికారుల్లో ఆందోళన మొదలయింది.

● కేసీ కెనాల్ వాటానా? ఎల్లెల్సీ వాటానా?

2 టీఎంసీల నీరు కేసీ వాటా నుంచి ఇవ్వాలా? లేక ఎల్లెల్సీ వాటా నుంచి ఇవ్వాలా? అనే విషయంపై జలవనరుల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల మధ్య చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. కేసీ వాటా నీరు టీబీ డ్యాంలో 17 టీఎంసీలు ఉన్నందున ఆ వాటా నుంచే విడుదల చేస్తే బాగుంటుందని జలవనరుల శాఖ అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఆర్‌డీఎస్ కట్టకు సమానంగా నీటి నిల్వ ఉన్నందున నది ద్వారా విడుదల చేసినా త్వరగా సుంకేసుల జలాశయానికి నీరు చేరుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ఎల్లెల్సీ వాటా టీబీ డ్యాంలో కేవలం 7 టీఎంసీలే ఉందని, ఆ నీరు నుంచి 2 టీఎంసీలు మళ్ళిస్తే కరువులో ఉన్న ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, నియోజకవర్గాల నుంచి వ్యతిరేకత వస్తుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అనబెల్, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** నేనే రాజు నేనే మంత్రి, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, నక్షత్రం, ప్రతీకారం **విక్టరీ:** బాహుబలి 2.

సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకోత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?



జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



పోస్టల్ బ్యాలెట్ కూడా కీలకమే..!

● ఉప ఎన్నికలో సర్వీస్ ఓటర్లు 250 మంది ● 23న అధికారిక సెలవు.. పోలింగ్ విధులకు స్థానికేతర సిబ్బంది



నంద్యాల: ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ కూడా కీలకమైనదే. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కించే సమయంలో పోస్టల్ బ్యా లె ట్ ద్వారా వచ్చిన ఓట్లను కూడా లెక్కిస్తారు. ఒక్కోసారి ఈ ఓట్లే అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయిం చేస్తాయి. ఎన్నికల నిర్వాహణలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ఆర్మీ, నేవీలలో పని చేసే ఉద్యో గులకు పోస్టల్ బ్యా లెట్‌ను ఉపయో గించుకునే అవకాశం ఉంది. వీరంతా ఎన్నికల నిర్వాహ ణలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి ఉండటంతో పోస్టల్ బ్యాలెట్‌కు వీరు అర్హులు. దీని కోసం సం బంధిత ఉద్యోగి ఎన్నికల అధికారి, లేదా రిటర్నింగ్ అధికారికి కనీసం పది రోజులు ముందుగా దరఖాస్తు చేసు కోవాలి. ఓటరు పేరు, చిరునామా, ఓటరు జా బితాలో వరుస సంఖ్యను పేర్కొంటూ ఎన్నికల అధికారికి తెలియజేయాలి. ఈ దరఖాస్తులను పరిశీలించిన అధికారులు ఆయా ఉద్యోగులకు పోస్టల్ సర్వీసుల ద్వారా బ్యాలెట్ పేపర్‌ను అందజేస్తారు. తనకు నచ్చిన అభ్యర్థి పేరు, గుర్తుకు ఎదురుగా పెన్నుతో టిక్ మార్కు చేసి తిరిగి బ్యాలెట్ పేపరును పోస్టు ద్వారానే ఎన్నికల అధికారికి పం పించాలి. ఓట్ల లెక్కింపు రోజున పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కూడా ప్రత్యేకంగా లెక్కించి అభ్యర్థుల గెలుపు, ఓటములను ప్రకటిస్తారు.

ఉప ఎన్నికల నిర్వహణకు స్థానికేతర సిబ్బంది: నంద్యాల ఉప ఎన్నికల విధుల్లో ఇతర మం డలాల నుంచి సిబ్బందిని నియమిం చారు. 23న జరగనున్న పో లింగ్ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులకు అధికారికంగా సెలవు ప్రకటించారు. మరోపక్క ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సెలవు ప్రకటించాయి. దీంతో నంద్యాల నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన ప్ర భుత్వ శాఖల ఉద్యోగులందరూ నేరుగా పో లింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటు వేయనున్నారు. కేవలం సైనిక రంగంలో పని చేసే వారి ఓట్లు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ రూ పంలో వస్తాయి.

నంద్యాల ఉప ఎన్నికలో 250 ఓట్లు: నంద్యాల నియోజకవర్గంలో మొత్తం 2,19,108 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుషులు 1,07,778, మహిళలు 1,11,018, ఇతరులు 62 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్ల కింద డిఫెన్స్ సర్వీస్‌లో పని చేసే వారిలో పురుషులు 136, మహిళలు 12, మొత్తం 148 మంది ఉన్నారు. అలాగే ఆర్మ్‌డ్ ఫోర్స్‌లో పని చేసేవారిలో పురుషులు 72, మహిళలు 30 మొత్తం 102 మంది ఉన్నారు. మొత్తం సర్వీస్ ఓటర్ల కింద 250 మంది అధికారికంగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటారు.



అలనాటి యువ కెరటాలు

నేడు రాజకీయాల్లో ఉద్దండులు



కరువు బండ యాత్ర సమావేశంలో వైఎస్, బొజ్జా, గంగుల, కాటసాని, ఎంవీ మైసూరారెడ్డి

నంద్యాల: ఈ ఫొటో చూడండి. 1986 నాటి రాయలసీమ యువ నాయకులు ఇందులో ఉన్నారు. ఇప్పుడు వాళ్లు రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖులు. అప్పట్లో వాళ్లంతా కాంగ్రెస్. ఇప్పుడు తలా ఒక గూడు. సీమ సమస్యలపై అప్పట్లో కరువు బండ పాదయాత్ర పోతిరెడ్డిపాడు దాకా జరిగింది. రాయలసీమ కరువు ఉద్యమమే వీరిని ఆ తర్వాత రాజకీయ ప్రముఖులను చేసింది. అప్పటి యువ కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డిపాడుకు వెళ్తూ మధ్యలో సమావేశం నిర్వహించారు. ఈ ఫొటోలో మైకు ముందు నిలబడి మాట్లాడుతున్న వ్యక్తి గంగుల ప్రతాపరెడ్డి. రాజకీయాల్లోకి యువ కెరటంలా వచ్చి ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా, నంద్యాల ఎంపీగా, రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ముందు గుర్తింపు గల నాయకుడిగా పేరు ఉంది. మూడు రోజుల క్రితం సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి చేరారు. సభా వేదికపై ఉన్న వారిలో కుడివైపు మొదటి వ్యక్తి బొజ్జా వెంకటరెడ్డి. నంద్యాల శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, జాతీయ విత్తనాభివృద్ధి సంస్థకు రెండు సార్లు చైర్మెన్‌గా పని చేసి, మరణించే వరకు కాంగ్రెస్ వాదిగా కొనసాగారు. ఆయన పక్కన కూర్చున్న నూనూగు మీసాల యువకుడ్ని పోల్చుకున్నారా?. ఆయనే వైఎస్ రాజశేఖరరెడ్డి. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. వైఎస్ పక్కన చిన్నపాటి క్రాఫ్‌తో కూర్చున్న యువకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి. ఒకే నియోజక వర్గం నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. చివరలో కూర్చున్న వ్యక్తి రింగుల జుట్టు వ్యక్తి కాంగ్రెస్‌లో, టీడీపీలో, వైసీపీలో ఉన్నా చక్రం తిప్పిన సీనియర్ నాయకుడు ఎంవీ మైసూరారెడ్డి. వీరి వెనుక చేతి కింద చిన్న బ్యాగ్‌తో ఉన్న వ్యక్తి నంద్యాల పట్టణానికి చెందిన లగిశెట్టి సుబ్బగురుమూర్తి. అప్పట్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు. ఇప్పటికీ అదే బాధ్యతల్లో ఉన్నారు. రాజకీయాల్లో విలువలకు ఆయన నిదర్శనం.



ఊరేగింపుగా వస్తున్న భారీ ఆంజనేయులు



గొరవయ్యల నృత్యాలు

చిన్నారుల కోలాటాలు సందడి



వైభవంగా రణ మండల ఆంజనేయస్వామి

రథోత్సవం

ఆదోని పట్టణ శివారున వెలసిన రణమండల ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. స్థానిక సాయిబాబా దేవాలయం వద్ద రణమండల ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త పాండురంగయ్యశెట్టి, వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి రథోత్స వాన్ని ప్రారంభించారు. గొరవయ్యల నాట్యాలు, చిన్నారుల కోలాటాలు, వివిధ వేషధారణలో ఉన్న చిన్నారులు భక్తులను అలరించారు. శ్రావణమాసమంతా రణమండల ఆంజ నేయస్వామి మాలధారణలు, ప్రత్యేక పూజలు జరిగాయి. టూటౌన్ సీఐ శివశంకర్, ట్రాఫిక్ సీఐ శంకరయ్య బందోబస్తు నిర్వహించారు. - ఆదోని



హనుమంతుడి వేషధారణలో చిన్నారులు

నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం జోరందుకుంది. టీడీపీ, కాంగ్రెస్, వైసీపీ ముఖ్యనాయకులు శనివారం వార్డువార్డు తిరిగి ప్రచారం చేశారు. టీడీపీ నుంచి సీఎం, మంత్రులు, వైసీపీ నుంచి వైఎస్ జగన్, రోజా, కాంగ్రెస్ నుంచి రఘువీరారెడ్డి, తులసిరెడ్డి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రచారం చేశారు.



మాట్లాడుతున్న జగన్, రోజా





పొలాల వద్ద ప్రచారం చేస్తున్న జూపూడి



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు తులసిరెడ్డి

మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు: కమిషనర్

ఆదోని టౌన్: పట్టణంలో మున్సిపల్ స్థలాలను ఆక్ర మించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రామలింగేశ్వర్ హెచ్చరించారు. రాంజల ప్రాంతంలోని అక్షరశ్రీ పాఠశాల సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కు స్థలాన్ని శనివారం కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలిం చారు. పార్కు స్థలాన్ని ఒక ప్రైవేటు పాఠశాల యాజ మాన్యం ఆక్రమించుకుంటే అధికారులు ఏమి చేస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. వెంటనే స్థలాన్ని స్వాధీనం చేసు కొని చుట్టూ రక్షణ గోడలు నిర్మించాలని టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మహబూబ్‌బాషాకు ఆదేశించారు.

ఎల్లెల్సీ జలచౌర్యానికి చెక్

తవ్వేకొద్దీ అక్రమ పైపులైన్లు

కాల్వలకే తూట్లు పొడిచిన ఘనులు

ప్రత్యేక నిఘాతో ధ్వంసం చేస్తున్న టీబీపీ బోర్డు అధికారులు

ఈ చిత్రంలో కనిపిస్తున్న పైపులైన్లు ఒకే చోట ఐదు తవ్వి వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పైపులైన్‌లోకి కంకర మిషన్ యంత్రాల ద్వారా సిమెంట్, ఇసుక కలిపి అక్రమంగా తవ్వేసిన ఐదు పైపులైన్లను సీజ్ చేశారు. ఇలాంటి వెన్నో బట్టబయలు కావడం విశేషం.



హాలహర్వి: ఎల్లెల్సీ నీటి వాటాను నమ్ముకొని సర్వం కోల్పోయాం. మాకు రావాల్సిన వాటాను కన్నడిగులు జలదోపిడీకి పాల్పడు తున్నారని గత ఏడాది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు జిల్లా రైతులు. స్పందించిన న్యాయస్థానం జలవనరుల శాఖలకు సంబంధించిన ఇరు రాష్ట్రాల అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచింది. ఆయకట్టు రైతులకు నీరివ్వకుంటే వారి నష్టానికి మీరే బాధ్యులంటూ హెచ్చరించింది. దీంతో జలచౌర్యానికి చెక్ పెట్టేందుకు టీబీపీ బోర్డు అధికారులు శ్రీకారం చుట్టారు. కాల్వనే తవ్వి పెద్దపెద్ద పైపులైన్ల ద్వారా జలచౌర్యానికి పాల్పడుతున్నారని గ్రహించిన టీబీపీ బోర్డు అధికారులు ప్రత్యేక ప్రణాళికతో పైపులైన్లు, విద్యుత్ కనెక్షన్లు, కుంటలు కాల్వకు తవ్వేసిన పైపులైన్లను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. మరోసారి రైతులు పైపులైన్లు వేయకుండా 10 మీటర్ల దూరం వరకు కంకరతో కూడిన సిమెంట్, యంత్రాలతో కలిసి పైపులైన్లను సీజ్ చేశారు. దీంతో జలదోపిడీకి పాల్పడుతున్న రైతులకు ఇబ్బందిగా మారింది. కొంత మంది కర్ణాటక రైతులు ఇది మింగుడుపడక రాజకీయ నాయకులను ఆశ్రయించారు. కాని టీబీపీ బోర్డు అధికారులు పట్టువదలకుండా జలదోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ సైన్యంలా కదిలారు. తుంగభద్ర జలాశయం నుంచి ఆంధ్ర పరిధి వరకు కాల్వకు వేసిన పైపులను, కుంటలను, విద్యుత్ కనెక్షన్లను తొలగిస్తూ జల దోపిడీకి చెక్ పెడుతున్నారు. ఒకవైపు నుంచి అక్రమ పైపులైన్లను పూడ్చివేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జలచౌర్యం అరికట్టేందుకు ఆంధ్ర, కర్ణాటక బోర్డు అధికారులు ప్రత్యేక వాహనాల ద్వారా సెక్యూరిటీ సిబ్బంది, అదనపు బలగాలతో నిఘా ఉంచడంతో జలదోపిడీకి పుల్‌స్టాప్ పడినట్లేనని అధికారులు చెబుతున్నారు.



యంత్రాల ద్వారా అక్రమ పైపులైన్లను తొలగిస్తున్న అధికారులు



ధ్వంసం చేసిన పైపులైన్లు

విద్యుత్ కనెక్షన్లను తొలగించాం



జలచౌర్యానికి పాల్పడకుండా బళ్లారి, కర్నూలు జిల్లాల కలెక్టర్ల సహకారంతో న్యాయస్థానం విధించిన ఆదేశాల మేరకు కుంటలు, విద్యుత్ కనెక్షన్లు తొలగించి ప్రత్యేక నిఘా ఉంచాం. ఎటువంటి జలదోపిడీకి పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం.

- హుసేని, ఎల్లెల్సీ ఏఈ, హొళగుంద

జలదోపిడీకి పాల్పడితే కఠిన చర్యలు



జలాశయంలో వచ్చే నీటి వాటాను జలదోపిడీకి పాల్పడకుండా కర్నూలు జిల్లా రైతులకు సక్రమం గా నీరందించేలా చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో 0 కి.మీ నుంచే జలచౌర్యానికి చెక్ పెట్టాం. ఎక్కడై నా సిబ్బందిగాని, రైతులుగాని ఎల్లెల్సీ కాల్వకు పైపులైన్లు వేసినా, తూట్లు పొడచినా, నీటి కుంటలు ఏర్పాటు చేసినా ఉపేక్షించేదిలేదు. 70 శాతం జలదోపిడీని అరికట్టేం దుకు సాధ్యమైంది.

- విశ్వనాథ్‌రెడ్డి, టీబీపీ బోర్డు ఈఈ

'కార్మికుల సంక్షేమమే బీజేపీ ధ్యేయం'



మాట్లాడుతున్న బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు

ఆదోని టౌన్: కార్మికుల సంక్షేమమే బీజేపీ ధ్యేయమ ని పార్టీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు అన్నారు. శనివారం బీజేపీ కార్యాల యంలో బీజేపీ మజ్దూర్ మోర్చా నూతన కమిటీ ఎం పిక జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ దేశంలోని రైతులు, కార్మికులు బలోపేతం కావ డానికి కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలను భారతీయ జనతా మజ్దూర్ మోర్చా సభ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం మజ్దూర్ మోర్చా అధ్యక్షుడిగా నర్సింహులు, ఉపాధ్యక్షులుగా ఈరన్న, సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రవి, కార్యదర్శులుగా రాజశేఖర్, వీరేష్‌ను ప్రకటిం చారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, కార్యదర్శి జిందే సాయికుమార్, నాయకులు గోవిందు, రవి, ఉరుకుందు పాల్గొన్నారు.

బైండోవర్ కేసులపై అసెంబ్లీలో ప్రస్తావిస్తాం: కపిలేశ్వరయ్య



బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య

ఆదోని టౌన్: వినాయక చవితి సందర్భంగా పట్టణం లో హిందువులపై పోలీసులు అక్రమంగా బైండోవర్ కేసుల ను నమోదు చేయడంపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య ఆగ్రహం వెలి బుచ్చారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడు తూ అక్రమ కేసులపై బీజేపీ శాసనసభ పక్ష నాయకుడు విష్ణుకుమార్‌రాజు ద్వారా అసెంబ్లీలో ప్రశ్నిస్తామని హెచ్చరించారు. కేవలం వినాయక చవితి సందర్భంలోనే హిందువులపై ఎందుకు బైండోవర్ కేసులను పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారో పోలీస్ అధికా రులు సమాధానం ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఇతర సామాజిక వర్గాలకు చెందిన పండుగల సంద ర్భంగా స్పందించని పోలీ సులు చవితి సందర్భంగా మాత్రమే కేసులను పెడుతూ భయ భ్రాంతు లకు గురి చేయడం సహించేదిలేదన్నారు. పోలీసుల చర్యలపై కలె క్టర్, ఎస్పీ, ఐజీలకు ఫిర్యా దు చేస్తున్నామని, వెంటనే స్పందించకుంటే పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

మార్కెట్ యార్డుకు చేరిన వంట సామగ్రి



సామగ్రిని వంటశాలకు తరలిస్తున్న కూలీలు

ఆదోని(అగ్రికల్చర్): మార్కెట్ యార్డులో మధ్యా హ్న భోజనం తయారీకి కావా ల్సిన సామగ్రిని రూ.17లక్షలతో కొనుగోలు చేశారు. బెంగళూ రులో కొనుగోలు చేసిన వంట సామగ్రి శనివారం ఆదోని మార్కెట్ యార్డుకు చేరుకున్నా యి. ఈ సందర్భంగా యార్డు కార్యదర్శి రామారావు మాట్లా డుతూ ఇప్పటికే వంట శాల ను పూర్తి స్థాయిలో మర మ్మతు చేయించామన్నారు. కర్నూలు నుంచి ఇస్కాన్ సంస్థ తయారు చేసుకొని ఇక్కడి రావడం వల్ల ఆలస్యం జరుగుతుండడంతో ఇక్కడే రూ.24లక్షలతో పాత్రలు, వంటశాల నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఇక్కడే వంట తయారు చేసి రైతులకు వడ్డిస్తామని తెలి పారు. అధునాతన సాంకేతి క పరిజ్ఞానం ఆవిరితోనే భోజనాన్ని ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు తయారు చేస్తారన్నారు. 2 వేల మందికి ఒకేసారి భోజనాన్ని తయారు చేసు కోవచ్చన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ



వినాయకుడు, ఆంజనేయుడు, నాగదేవత

ఆదోని(అగ్రికల్చర్): మార్కెట్ యార్డులో ని టీఎంసీ యార్డులో వినాయకుడు, ఆంజ నేయుడు, నాగదేవతల విగ్రహాలను శనివా రం వేదపండితుల చేత పూజలు చేసి ప్రతి ష్ఠించారు. మూడు రోజుల పాటు హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. తెలుగు యువత నాయకుడు భూపాల్‌చౌదరి, వైసీపీ నాయకుడు ముని స్వామి పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుబ్బు, వెంకటేష్, తిమ్మప్ప, రామాంజి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

'కళాశాల ఆవరణా? చెరువా?'



ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణం వర్షపు నీటితో చెరువును తలపిస్తున్నా పట్టించుకోరా అని ఏబీవీపీ నాయకులు మోహన్, వినయ్ ప్రశ్నించారు. శనివారం విద్యార్థినులతో కలిసి ఆర్డీవో కార్యాల యం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ ప్రతి ఏటా వర్షం వచ్చిన ప్రతి సారి కళాశాల ఆవరణఅంతా నీటి తో నిండి పోతుందని అన్నారు. దీం తో కళాశాలకు వెళ్లేందుకు విద్యార్థి నులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. నెలలు తరబడి వర్షపునీరు నిల్వ ఉండడం వల్ల అం టువ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. విపరీ తమైన దోమలు వ్యాప్తి చెంది పాఠాలు వినలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేని పక్షంలో కళాశాల ఎదుటే దీక్షలు చేపట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వెంకటేష్, బాషా, వీరేష్, ఈశ్వర్, రామాంజి, కాశి పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలి'

ఆదోని(అగ్రికల్చర్): దళితులపట్ల అనుచితంగా మాట్లాడిన మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని దళితుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి హనుమంతు అన్నారు. శనివారం మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ తిమ్మారెడ్డి బాస్టాండు కూడలిలో దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి హోదాలో ఉండి దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం తగదన్నారు. వెంటనే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమో దు చేసి అరెస్టు చేయాలన్నారు. కార్యక్ర మంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అయ్యప్ప గౌడ్, సహాయ కార్యదర్శి సుదర్శన్, జిల్లా సమితి సభ్యులు వీరేష్, ఈరన్న, కుమారస్వా మి, శ్రీనివాసులు, హనుమప్ప, మారెప్ప, రమేష్, నబీ, చిరంజీవి, బాలు పాల్గొన్నారు.

'సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి'

ఆదోని(అగ్రికల్చర్): సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ పీడీ రామారావు అన్నారు. శనివారం బసాపురం గ్రామంలో ఆత్మ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. కొత్తరకం వరి వంగడాలను రైతు ప్రదర్శన క్షేత్రంలో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తరకం వరి విత్తు ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో సాగు చేసుకోవచ్చన్నారు. ఎకరాకు 34నుంచి 40క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ టెక్నికల్ ఆఫీసర్ సునీత, బీటీఎం భీమ్లానాయక్ పాల్గొన్నారు.

'పాలకుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధికి దూరం'


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు

ఆదోని(అగ్రికల్చర్): పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆదోని అభివృద్ధికి నోచుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రామాంజనేయులు అన్నారు. శనివారం సుందరయ్య భవనంలో సీపీఎం సాధారణ సమావేశం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకీ పట్టణ జనాభా పెరిగి ట్రాఫిక్ సమస్య జఠిల మైందన్నారు. జనాభాకు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేపట్టకపోవడం, ఇరుకైన రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్పరి- ఆలూరు బైపాస్ రోడ్డు నిర్మాణం మధ్యలోనే నిలిపి వేయడం తగదన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఈరన్న, వెంకటేష్, పట్టణ నాయకులు మహానందిరెడ్డి, పీఎస్ గోపాల్, రామాంజనే యులు, ఉచ్చీరప్ప, శేఖర్, ముక్కన్న, రవి, వీరేష్, భీమన్న, రామ్‌దాస్ పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

ఆలూరు: స్థానిక ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఆలూరు తాలూకా అధ్యక్షుడు మైన, ఎస్కేయూనివర్సిటీ నాయకుడు గిరి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తుందని, తక్కువ పర్సంటేజీ చూపి హాస్టళ్లను మూసివేసిందని దీంతో విద్యార్థులు చదువులకు దూరమవుతు న్నారని అన్నారు. అదేవిధంగా కొత్తగా తీసుకొస్తున్న ఏపీ సెల్ఫ్‌ఫైనాన్స్ ఇండిపెండెంట్ యాక్ట్ చట్టాన్ని, డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రంగస్వామి, కార్యదర్శిగా నర్సింహ, సహాయ కార్యదర్శిగా కుర్బాన్, అన్‌మిల్, ఉపాధ్యక్షులుగా రమేష్, విక్రమ్‌నాయక్, మహిళా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా రజిని, వైష్ణవి, సహాయ కార్యదర్శులుగా మహేశ్వరి, జ్ఞానేశ్వరి, ఉపాధ్యక్షులుగా శ్రావణి, ఐశ్వర్యలతో పాటు సభ్యులుగా వీన, జ్యోతి, శిరీషలను ఎన్నుకున్నారు.

'మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయండి'

ఆలూరు: విజయవాడలో 1వ తేదీన తలపెట్టిన మిలీనియం మార్చ్‌ను సీపీఎస్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు మాబుసాబ్, హమీద్ పిలుపునిచ్చారు. శనివారం పోలీస్ స్టేషన్ వద్ద మిలీనియం మార్చ్ పోస్టర్లను ఎస్ఐ ధనుంజయ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని బ్లాక్‌డేగా 1వ తేదీన ప్రకటించి శాంతి ర్యాలీ చేపట్టి ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, గిరీష్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు


పాటలు పాడుతున్న విద్యార్థినులు

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని భీమా ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా.బి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికను అందిపుచ్చుకొని భావి ఇంజినీర్లుగా ఎదగాలని అన్నారు. ఎంచుకున్న రంగాల్లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. జూనియర్స్, సీనియర్స్ అన్న తారతమ్యం లేకుండా కలిసికట్టుగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌గౌడ్, వివిధ విభాగాధిపతులు అశోక్, మల్లేష్, రవిశంకర్, మురళీకృష్ణ, నందిని పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక
సత్యనారాయణ వ్రతం

ఆదోని(అగ్రికల్చర్): పట్టణ శివారులోని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో శనివారం కాపు, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా చేపట్టారు. ఉదయం స్వాములవారికి అభిషేకం, అర్చన, మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు చేపట్టారు. ఈ వ్రత దీక్షల్లో 15 మంది జంటలు సతీసమేతంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాపు, బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాయలవారి ఆదిశేషు, దశరథరాముడు, బసవరాజు, కడిమెట్ల వెంకటేష్, ఈరన్న, మురళీ, రఘు, రామాంజనేయులు, చంద్ర శేఖర్, రామకృష్ణ, వీరేష్ పాల్గొన్నారు.

బోర్లు మూయించేశారు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


అరికెరలో బోరును మూయించివేస్తున్న పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి

ఆలూరు: నోరు తెరిచిన బోర్లు అన్న కథనం ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. శనివారం ఆలూరు మండలం అరికెర గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి తెరిచి ఉంచిన బోర్లను రాళ్లు పెట్టి మూయించేశారు. ప్రమాదాలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బోర్లను మూయించేసినట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైనా ఉన్నాయో గుర్తించి మూసివేస్తామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి మూతలు లేదా రాళ్లు పెట్టాలని ఆయన సూచించారు.

ఆరుగురు
పేకాటరాయుళ్ల అరెస్టు

ఆలూరు: పట్టణంలోని రామాలయం వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేకాట స్థావరం వద్ద రూ.3,960 నగదును స్వాధీనం చేసుకు న్నారు. పేకాటలో దొరికిన కుమార్, రమేష్, రాము, చాంద్‌బాషా, నాగరాజు, లక్ష్మన్నలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ధనుంజయ్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలే సమాచారం అందించాలని కోరారు. అలాంటి సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. సెల్ నెంబర్‌కు 9440768541కు సమాచారం అందించాలన్నారు.

'బాలల హక్కుల పరిరక్షణకు కృషి'


మాట్లాడుతున్న ఎంవీఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భాస్కర్

హొళగుంద(ఆలూరు రూరల్): గ్రామీణ ప్రాంతాల్లో బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంవీఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భాస్కర్, ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ధనుంజయ్, ముందడుగు వ్యవస్థాపకుడు దేశాయి చంద్రన్న అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామీణ యువజన సంఘాల, బాలల హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలని వారు కోరారు. అక్షరాస్యతతోనే యువజన సంఘాలు బలోపేతం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంవీఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ హరిహరరెడ్డి, మండల కో ఆర్డినేటర్ సుంకన్న, ఆర్గనైజర్ సేవానాయక్ పాల్గొన్నారు.

'ఎల్లార్తి చెరువును ఉద్యానవనంగా తీర్చిదిద్దేందుకు కృషి'


చెరువును పరిశీలిస్తున్న అడిషినల్ పీడీ మహమ్మద్ రసూల్

హొళగుంద(ఆలూరు రూరల్): ఊరూరా ఉద్యానవనం కార్యక్రమం ద్వారా ఎల్లార్తి చెరువు కట్టను ఉద్యానవనంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వాటర్‌షెడ్ అడిషినల్ పీడీ మహమ్మద్ రసూల్ అన్నారు. శనివారం ఎల్లార్తి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకట్టపై పూలమొక్కలు నాటి పార్కుగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నెరణికి గ్రామంలో నీటి కుంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాసులు, పీవో పురుషోత్తమరెడ్డి, దర్గా నిర్వాహకుడు మల్లికార్జున, సీవో గోవిందప్ప, శివకృష్ణ, వాటర్‌షెడ్ టెక్నికల్ అసిస్టెంట్లు చిదానంద, శేకన్న, అర్జున్ పాల్గొన్నారు.

'ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేయాలి'


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు

ఆదోని: ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆదోని ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్, ఉపాధ్యక్షుడు పురుశోత్తం అన్నారు. శనివారం ఫొటోగ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కూడా ఫొటో, వీడియో గ్రాఫర్లకు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్మిక శాఖ పరిధిలో ఫొటో, వీడియో వారిని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి నిప్పట్ల రమణ, సుధాకర్, సహాయ కార్యదర్శి రియాజ్‌బాషా, ట్రెజరర్ అశోక్, సభ్యులు చిన్నా, మురళీ, దినేష్, భద్రి, రఘు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు: కమిషనర్

ఆదోని టౌన్: పట్టణంలో మున్సిపల్ స్థలాలను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రామలింగేశ్వర్ హెచ్చరించారు. రాంజల ప్రాంతంలోని అక్షరశ్రీ పాఠశాల సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కు స్థలాన్ని శనివారం కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. పార్కు స్థలాన్ని ఒక ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఆక్రమించుకుంటే అధికారులు ఏమి చేస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. వెంటనే స్థలాన్ని స్వాధీనం చేసుకొని చుట్టూ రక్షణ గోడలు నిర్మించాలని టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మహబూబ్‌బాషాకు ఆదేశించారు.

ఎల్లెల్సీ జలచౌర్యానికి చెక్

తవ్వేకొద్ది అక్రమ పైపులైన్లు

కాల్వలకే తూట్లు పొడిచిన ఘనులు

ప్రత్యేక నిఘాతో ధ్వంసం చేస్తున్న టీబీపీ బోర్డు అధికారులు

ఈ చిత్రంలో కనిపిస్తున్న పైపులైన్లు ఒకే చోట ఐదు తవ్వి వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పైపులైన్‌లోకి కంకర మిషన్ యంత్రాల ద్వారా సిమెంట్, ఇసుక కలిపి అక్రమంగా తవ్వేసిన ఐదు పైపులైన్లను సీజ్ చేశారు. ఇలాంటి వెన్నో బట్టబయలు కావడం విశేషం.



హాలహర్వి: ఎల్లెల్సీ నీటి వాటాను నమ్ముకొని సర్వం కోల్పోయాం. మాకు రావాల్సిన వాటాను కన్నడిగులు జలదోపిడీకి పాల్పడుతున్నారని గత ఏడాది న్యాయస్థానాన్ని ఆశ్రయించారు జిల్లా రైతులు. స్పందించిన న్యాయస్థానం జలవనరుల శాఖలకు సంబంధించిన ఇరు రాష్ట్రాల అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచింది. ఆయకట్టు రైతులకు నీరివ్వకుంటే వారి నష్టానికి మీరే బాధ్యులంటూ హెచ్చరించింది. దీంతో జలచౌర్యానికి చెక్ పెట్టేందుకు టీబీపీ బోర్డు అధికారులు శ్రీకారం చుట్టారు. కాల్వనే తవ్వి పెద్దపెద్ద పైపులైన్ల ద్వారా జలచౌర్యానికి పాల్పడుతున్నారని గ్రహించిన టీబీపీ బోర్డు అధికారులు ప్రత్యేక ప్రణాళికతో పైపులైన్లు, విద్యుత్ కనెక్షన్లు, కుంటలు కాల్వకు తవ్వేసిన పైపులైన్లను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. మరోసారి రైతులు పైపులైన్లు వేయకుండా 10 మీటర్ల దూరం వరకు కంకరతో కూడిన సిమెంట్, యంత్రాలతో కలిసి పైపులైన్లను సీజ్ చేశారు. దీంతో జలదోపిడీకి పాల్పడుతున్న రైతులకు ఇబ్బందిగా మారింది. కొంత మంది కర్ణాటక రైతులు ఇది మింగుడుపడక రాజకీయ నాయకులను ఆశ్రయించారు. కాని టీబీపీ బోర్డు అధికారులు పట్టువదలకుండా జలదోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ సైన్యంలా కదిలారు. తుంగభద్ర జలాశయం నుంచి ఆంధ్ర పరిధి వరకు కాల్వకు వేసిన పైపులను, కుంటలను, విద్యుత్ కనెక్షన్లను తొలగిస్తూ జల దోపిడీకి చెక్ పెడుతున్నారు. ఒకవైపు నుంచి అక్రమ పైపులైన్లను పూడ్చివేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జలచౌర్యం అరికట్టేందుకు ఆంధ్ర, కర్ణాటక బోర్డు అధికారులు ప్రత్యేక వాహనాల ద్వారా సెక్యూరిటీ సిబ్బంది, అదనపు బలగాలతో నిఘా ఉంచడంతో జలదోపిడీకి పుల్‌స్టాప్ పడినట్లేనని అధికారులు చెబుతున్నారు.



యంత్రాల ద్వారా అక్రమ పైపులైన్లను తొలగిస్తున్న అధికారులు



ధ్వంసం చేసిన పైపులైన్లు

విద్యుత్ కనెక్షన్లను తొలగించాం



జలచౌర్యానికి పాల్పడకుండా బళ్లారి, కర్నూలు జిల్లాల కలెక్టర్ల సహకారంతో న్యాయస్థానం విధించిన ఆదేశాల మేరకు కుంటలు, విద్యుత్ కనెక్షన్లు తొలగించి ప్రత్యేక నిఘా ఉంచాం. ఎటువంటి జలదోపిడీకి పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నాం.

- హుసేని, ఎల్లెల్సీ ఏఈ, హొళగుంద

జలదోపిడీకి పాల్పడితే కఠిన చర్యలు



జలాశయంలో వచ్చే నీటి వాటాను జలదోపిడీకి పాల్పడకుండా కర్నూలు జిల్లా రైతులకు సక్రమంగా నీరందించేలా చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో 0 కి.మీ నుంచే జలచౌర్యానికి చెక్ పెట్టాం. ఎక్కడైనా సిబ్బందిగాని, రైతులుగాని ఎల్లెల్సీ కాల్వకు పైపులైన్లు వేసినా, తూట్లు పొడచినా, నీటి కుంటలు ఏర్పాటు చేసినా ఉపేక్షించేదిలేదు. 70 శాతం జలదోపిడీని అరికట్టేందుకు సాధ్యమైంది.

- విశ్వనాథ్‌రెడ్డి, టీబీపీ బోర్డు ఈఈ

'కార్మికుల సంక్షేమమే బీజేపీ ధ్యేయం'

ఆదోని టౌన్: కార్మికుల సంక్షేమమే బీజేపీ ధ్యేయమని పార్టీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు అన్నారు. శనివారం బీజేపీ కార్యాలయంలో బీజేపీ మజ్దూర్ మోర్చా నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని రైతులు, కార్మికులు బలోపేతం కావడానికి కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలను భారతీయ జనతా మజ్దూర్ మోర్చా సభ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం మజ్దూర్ మోర్చా అధ్యక్షుడిగా నర్సింహులు, ఉపాధ్యక్షులుగా ఈరన్న, సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రవి, కార్యదర్శులుగా రాజశేఖర్, వీరేష్‌ను ప్రకటించారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, కార్యదర్శి జిందే సాయికుమార్, నాయకులు గోవిందు, రవి, ఉరుకుందు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు

బైండోవర్ కేసులపై అసెంబ్లీలో ప్రస్తావిస్తాం: కపిలేశ్వరయ్య

ఆదోని టౌన్: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో హిందువులపై పోలీసులు అక్రమంగా బైండోవర్ కేసులను నమోదు చేయడంపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య ఆగ్రహం వెలిబుచ్చారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అక్రమ కేసులపై బీజేపీ శాసనసభ పక్ష నాయకుడు విష్ణుకుమార్‌రాజు ద్వారా అసెంబ్లీలో ప్రశ్నిస్తామని హెచ్చరించారు. కేవలం వినాయక చవితి సందర్భంలోనే హిందువులపై ఎందుకు బైండోవర్ కేసులను పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారో పోలీస్ అధికారులు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర సామాజిక వర్గాలకు చెందిన పండుగల సందర్భంగా స్పందించని పోలీసులు చవితి సందర్భంగా మాత్రమే కేసులను పెడుతూ భయ భ్రాంతులకు గురి చేయడం సహించేదిలేదన్నారు. పోలీసుల చర్యలపై కలెక్టర్, ఎస్పీ, ఐజీలకు ఫిర్యాదు చేస్తున్నామని, వెంటనే స్పందించకుంటే పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.



బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య

మార్కెట్ యార్డుకు చేరిన వంట సామగ్రి

ఆదోని(అగ్రికల్చర్): మార్కెట్ యార్డులో మధ్యాహ్న భోజనం తయారీకి కావాల్సిన సామగ్రిని రూ.17లక్షలతో కొనుగోలు చేశారు. బెంగళూరులో కొనుగోలు చేసిన వంట సామగ్రి శనివారం ఆదోని మార్కెట్ యార్డుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా యార్డు కార్యదర్శి రామారావు మాట్లాడుతూ ఇప్పటికే వంట శాలను పూర్తి స్థాయిలో మరమ్మతు చేయించామన్నారు. కర్నూలు నుంచి ఇస్కాన్ సంస్థ తయారు చేసుకొని ఇక్కడి రావడం వల్ల ఆలస్యం జరుగుతుండడంతో ఇక్కడే రూ.24లక్షలతో పాత్రలు, వంటశాల నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఇక్కడే వంట తయారు చేసి రైతులకు వడ్డిస్తామని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిరితోనే భోజనాన్ని ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు తయారు చేస్తారన్నారు. 2 వేల మందికి ఒకేసారి భోజనాన్ని తయారు చేసుకోవచ్చన్నారు.



సామగ్రిని వంటశాలకు తరలిస్తున్న కూలీలు

'కళాశాల ఆవరణా? చెరువా?'

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణం వర్షపు నీటితో చెరువును తలపిస్తున్నా పట్టించుకోరా అని ఏబీవీపీ నాయకులు మోహన్, వినయ్ ప్రశ్నించారు. శనివారం విద్యార్థినులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షం వచ్చిన ప్రతిసారి కళాశాల ఆవరణఅంతా నీటితో నిండి పోతుందని అన్నారు. దీంతో కళాశాలకు వెళ్లేందుకు విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. నెలలు తరబడి వర్షపునీరు నిల్వ ఉండడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. విపరీతమైన దోమలు వ్యాప్తి చెంది పాఠాలు వినలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేని పక్షంలో కళాశాల ఎదుటే దీక్షలు చేపట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వెంకటేష్, బాషా, వీరేష్, ఈశ్వర్, రామాంజి, కాశి పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

'మంత్రి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలి'

ఆదోని(అగ్రికల్చర్): దళితులపట్ల అనుచితంగా మాట్లాడిన మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని దళితుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి హనుమంతు అన్నారు. శనివారం మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ తిమ్మారెడ్డి బస్టాండు కూడలిలో దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి హోదాలో ఉండి దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం తగదన్నారు. వెంటనే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అయ్యప్పగౌడ్, సహాయ కార్యదర్శి సుదర్శన్, జిల్లా సమితి సభ్యులు వీరేష్, ఈరన్న, కుమారస్వామి, శ్రీనివాసులు, హనుమప్ప, మారెప్ప, రమేష్, నబీ, చిరంజీవి, బాలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

ఆదోని(అగ్రికల్చర్): మార్కెట్ యార్డులోని టీఎంసీ యార్డులో వినాయకుడు, ఆంజనేయుడు, నాగదేవతల విగ్రహాలను శనివారం వేదపండితుల చేత పూజలు చేసి ప్రతిష్ఠించారు. మూడు రోజుల పాటు హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. తెలుగు యువత నాయకుడు భూపాల్‌చౌదరి, వైసీపీ నాయకుడు మునిస్వామి పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుబ్బు, వెంకటేష్, తిమ్మప్ప, రామాంజి, రాఘవేంద్ర పాల్గొన్నారు.



వినాయకుడు, ఆంజనేయుడు, నాగదేవత

ఆంధ్రజ్యోతి
4
శ్రీశైలం
కర్నూలు । ఆదివారం 20 ఆగస్టు 2017
శ్రీశైలం । శ్రీశైలంప్రాజెక్టు

శ్రీశైలంలో నేటి పూజలు

●**స్వామివారి ఆలయం:** ఆదివారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

●**అమ్మవారి ఆలయం:** ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీసేవ జరగుతుంది.

-శ్రీశైలం



ఉపాధ్యాయుల కొరత తీర్చండి



పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. సిలబస్ ముందుకు సాగడం లేదు. బాగా చదువుకుందామంటే ఉపాధ్యాయులే లేరు ఎలా చదవాలి? వెంటనే ఉపాధ్యాయుల కొరత తీర్చాలి.

- సీహెచ్.దుర్గాభవాని, పదో తరగతి విద్యార్థిని

సిలబస్ ముందుకు సాగడం లేదు



ఉపాధ్యాయులు లేకపోవడంతో సిలబస్ ముందుకు సాగడం లేదు. పదోతరగతికి ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. బదిలీ చేసిన వారి స్థానంలో ఉపాధ్యాయులను నియమించాలి.

- సీహెచ్.శ్రీబ్రహ్మం. పదో తరగతి విద్యార్థి

ఉపాధ్యాయుల కొరతను అధికారులకు విన్నవించాం



పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను జిల్లా స్థాయి విద్యాధికారులకు విన్నవించాం. జిల్లాకు దూరప్రాంతం కావడంతో ఇక్కడకు వచ్చేందుకు ఉపాధ్యాయులు ఆసక్తి చూపడం లేదు. త్వరలో ఉపాధ్యాయులను నియమించేందుకు అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్న సిబ్బందితోనే అయా తరగతులకు బోధిస్తున్నాం.

- ఎం.శ్రీనివాసులురాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు

దూరమే శాపమా?

●జిల్లాకు మారుమూల ప్రాంతమైన సున్నిపెంటకు రావడానికి ఉపాధ్యాయుల అనాసక్తి
●ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయుల కొరత ● కుంటుపడుతున్న విద్యాభివృద్ధి

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. జిల్లాకు ఓ మూలన ఉండడంతో ఉపాధ్యాయులు రావడం లేదు. దీంతో విద్యార్థులకు సిలబస్ కాక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉపాధ్యాయుల కొరత తీర్చాలని అనేక సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉన్న ఉపాధ్యాయులు కూడా తమకు బదిలీలు చేయండి అంటూ ఉన్నతాధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. జిల్లాకు దూరంగా ఉండడమే విద్యార్థులకు శాపంగా మారింది.

శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు గ్రామాలలో నివసించే విద్యార్థులు సౌకర్యం కోసం సున్నిపెంటలో 6వ తరగతి నుంచి పదవ తరగతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే చదవాలి. ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాలలో విద్యను బోధిసున్నారు. విద్యార్థులకు తరగతి గదులు, ల్యాబ్‌లు, పరికరాలు, కంప్యూటర్‌లు అన్ని సంపూర్ణంగా ఉన్నాయి. అలాగే పాఠశాలలో మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే అన్ని సదుపాయాలు ఉన్నాయి. పాఠశాలలో మొత్తం 700మంది విద్యార్థులు చదువుతున్నారు. అరకొర ఉపాధ్యాయులతోనే 2015విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో 72శాతం, 2016లో 73శాతం, 2017లో 81శాతం ఉత్తీర్ణత శాతం సాధించింది. అంతేకాకుండా మ్యాథ్స్, సైన్స్ ఎగ్జిబిషన్స్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులు 150 ఎగ్జిబిట్స్ తయారు చేశారు. గేమ్స్, స్పోర్ట్స్‌లో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో పాల్గొని అవార్డులు సాధించారు. ఇన్‌స్పైర్‌లో పాల్గొనే విద్యార్థులు సైతం ఆ పాఠశాలలో ఉన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నప్పటికి ఉపాధ్యాయులు లేకపోవడంతో చదువులో వెనుకబడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారులు పాఠశాలపై దృష్టి సారించి పాఠశాలకు అధ్యాపకులను కేటాయించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాలలో విద్యార్థుల విద్యాబోధన

ఈ పాఠశాలలో 39మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 20మంది మాత్రమే ఉన్నారు. గత నెలలో జరిగిన సాధారణ బదిలీలలో 12మంది బదిలయ్యారు. ఇక్కడికి ముగ్గురు బదిలీపై వస్తున్నారు. దీంతో 700మంది విద్యార్థులకు 11మంది ఉపాధ్యాయులు మాత్రమే. దీంతో విద్యార్థులకు విద్య అందనిద్రాక్షగా మారింది.

పాఠశాల చరిత్ర..

శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో సున్నిపెంటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండేవారు. విద్యార్థులు కూడ క్రమశిక్షణతో చదువులో, ఆటలలో ముందుండే వారు. ఈ పాఠశాలలో చదివిన వారు వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. ఉదాహరణకు మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ప్రస్తుత అనంతపురం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌లు ఈ పాఠశాలలో విద్యనభ్యసించినవారే. అలాగే చాలమంది డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు చేస్తున్నారు.



తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కార్యదర్శి



టాయిలెట్లను పరిశీలిస్తున్న కార్యదర్శి

ఉపాధ్యాయుల భర్తీకి నివేదిక

● బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఏ.కృష్ణమోహన్

శ్రీశైలంప్రాజెక్టు: బీసీ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీకి ప్రభుత్వానికి నివేదిక పంపామని, త్వరలో భర్తీ చేస్తామని మహాత్మా జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి ఏ.కృష్ణమోహన్ తెలిపారు. శనివారం సున్నిపెంటలోని గురుకుల పాఠశాలను కార్యదర్శి ఏ.కృష్ణమోహన్ సందర్శించారు. అనంతరం పాఠశాల అవరణంలో మొక్కను నాటారు. పాఠశాలలో తరగతి గదులు, పాఠశాల, హాస్టల్ భవనం, తరగతి గది, హాస్టల్‌లో లైట్లు, ఫ్యాన్లు పనిచేస్తున్నాయా లేదా అని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత శ్రీశైలం, సింహాచలం, నాగార్జునసాగర్‌లలో విద్యాపీఠాలను నెలకొల్పారని, 900మంది విద్యార్థులు ఉన్నారన్నారు. గురుకుల పాఠశాలలో సదుపాయాలు ఉన్నాయా? లేదా? అని పరిశీలించకు వచ్చానని తెలిపారు. బీసీ గురుకుల పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానం అమలవుతుందని, శ్రీశైలంలో బాగా జరుగుతుందని ఇంకా మరో రెండు మిషన్లు ఏర్పాటుచేసి 100శాతం బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని అన్నారు. బయోమెట్రిక్‌లో మిగితా గురుకులాలకు శ్రీశైలం బీసీ గురుకుల పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లలో పట్టుబట్టి 11 మందిని శ్రీశైలం స్కూల్‌కు పంపామని, మిగతావారు గెస్ట్ టీచర్లు ఉ న్నా అర్హత కలిగిన వారినే నియమించామని అన్నారు. కార్యదర్శి కృష్ణమోహన్ వెంట ప్రిన్సిపాల్ జవహర్, శ్రీకాంతభాస్కర శర్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

పారిశుధ్యంపై మండిపడ్డ కార్యదర్శి

విద్యాపీఠాలు అపరిశుభ్ర పీఠాలుగా మారుతున్నాయని ఏ.కృష్ణమోహన్ అసహనాన్ని వ్యక్తం చేశాడు. శనివారం కార్యదర్శి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను, చేపట్టాల్సిన సౌకర్యాలపై పరిశీలించారు. ఆయన పరిశీలనలో బాగంగా హాస్టల్‌లో పారిశుధ్యాన్ని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే 900 మంది విద్యార్థులు గతంలో ఎప్పుడో నిర్మించిన టాయిలెట్స్ ఉండడం, నూతన టాయిలెట్స్ నిర్మించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనశాల సందర్శనకు వచ్చిన కార్యదర్శికి భోజనశాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వేతనాలు పెంచాలని విన్నవించారు. స్పందించిన కార్యదర్శి సిబ్బందికి వేతనాల పెంపుకు కృషి చేస్తానని తెలిపారు.

శ్రావణమాసం చివరి వారం పెరిగిన రద్దీ

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో శ్రావణమాసోత్సవాలు చివరిదశకు చేరాయి. ఈక్రమంలో చివరివారం భక్తుల రద్దీ పెరిగింది. శనివారం తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల భక్తులు సైతం అధిక సంఖ్యలో తరలిరావడంతో క్షేత్రంలో సందడి వాతావరణం నెలకొంది. ఉభయదేవాలయాల్లో తెల్లవారుజామున యథావిధిగా మంగళవాయిద్యాలు, సుప్రభాతం, ప్రాతఃకాలసేవ, మహామంగళహారతి సేవలు ముగిశాక భక్తులకు 5.30గంటల నుంచి స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత సేవలకు అనుమతించారు. ఈనేపథ్యంలో ఆలయప్రాంగణంలో ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోవడంతో స్వామిఅమ్మవార్ల దర్శనాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా ఆర్జిత అభిషేకాది క్రతువులకు వీలు కల్పించగా తదనుగుణంగా ఉచిత, శీఘ్ర దర్శన క్యూలైన్లను నిర్వహించారు. ఈక్రమంలో శనివారం సుమారు 30వేల మంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.



చెంచు పొలాల్లో అభివృద్ధి పనులు: పీవో

శ్రీశైలంప్రాజెక్టు: ఉపాధిహామీ పథకం ద్వారా చెంచు పొలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి తెలిపారు. శనివారం శ్రీశైలంలో మేకలబండ చెంచుకాలనీలో నివసిస్తున్న చెంచులకు సంబంధించి మల్లమ్మకన్నీరుకు సమీపంలో 41ఎకరాల పొలాలను పీవో పరిశీలించారు. పీవో తనతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్టు మేనేజర్ పవన్‌కుమారాచారిని తీసుకెళ్లి చెంచుల పొలాల్లో ఏయే పనులు చేపట్టాలని పరిశీలించారు. చెంచులు పొలాలను సాగు చేసుకునేందుకు త్వరితగతిన పనులు చేపట్టి చెంచులను వ్యవసాయంలో రాణించేలా కృషి చేయాలని ఆదేశించారు. చెంచులు సాగుచేసుకునే పంటలకు సంబంధించి విత్తనాలను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.



పొలాలను పరిశీలిస్తున్న జేవీ.మురళి

'నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి'

పాములపాడు: నగదు రహిత లావాదేవీలపై ఖాతాదారులు అవగాహన పెంచుకోవాలని ఆంధ్రాబ్యాంకు జోనల్ అధికారి ఆనంద్ అన్నారు. శనివారం కృష్ణరావుపేట గ్రామంలో నగదు రహిత లావాదేవీలపై ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగదు రహిత లావాదేవీలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, బ్యాంకు మిత్రలను వినియోగించుకోవాలని సూచించారు.

'భూసమస్యల పరిష్కారానికి చర్యలు'

పాములపాడు: గ్రామాల్లో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ నాగేంద్రరావు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల్లో భూసమస్యలు అధికంగా తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఆర్ఐ, వీఆర్వోలను పంపి విచారించి భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలోని వేంపెంట గ్రామంలో నిప్పులవాగు విస్తరణలో భూములు కోల్పోయిన 11 రైతుల నుంచి దరఖాస్తులు వచ్చాయని అన్నారు. నిప్పులవాగు విస్తీర్ణం ఎంత, సంబంధిత రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన రైతులకు పరిహారం అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని వివరించారు. ప్రజలకు వీఆర్వోలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

'సామాజిక తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలి'

కొత్తపల్లి: మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీని పకడ్బదీంగా నిర్వహించాలని ఎంపీడీవో కమలాకర్ డీఆర్పీలకు సూచించారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సామాజిక తనిఖీని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలానికి ఇతర జిల్లాల నుంచి 46 మంది సామాజిక తనిఖీ బృందం వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో 11 మంది డీఆర్పీల పర్యవేక్షణలో పదిరోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

నేడు నేషనల్ ఓపెన్ స్కూల్ పరీక్షలు

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో సాక్షరభారత్ కేంద్రాల్లో ఆదివారం నేషనల్ ఓపెన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నిరక్ష్యరాస్యులను అక్ష్యరాస్యులుగా తీర్చిదిద్దేందుకే మండలంలో 240 మంది వయోజనులను లక్ష్యంగా వుంచుకుని ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రాలను జారీ చేయనున్నట్లు ఆయన వివరించారు.

నేడు కొలనుభారతి ప్రత్యేక పూజలు

కొత్తపల్లి: నల్లమల అరణ్యంలో వెలసిన కొలనుభారతి క్షేత్రంలోని సప్తశివాలయాల్లో సమరసతాసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వెలుగోడు, ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల ధర్మప్రచారక్‌లు రాజేంద్రగౌడ్, పుల్లయ్య, రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ ధర్మ సాంప్రదాయాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో సప్తశివాలయాల్లో స్వామివారికి మహన్యాసపూర్వక కుబేర పాశుపత అనుసంధానంగా ఆవునెయ్యితో అభిషేక క్రతువులను భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మాసశివరాత్రి రోజున కొత్తపల్లి, ఆత్మకూరు, వెలుగోడు మండలాల్లోని ఏదోఒక గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లువారు వెల్లడించారు.

'నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయండి'

పాములపాడు: బ్యాంకు లింకేజీ, పండ్లతోటల సాగులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని వెలుగు ఏపీఎం మధుబాబు సీసీలకు ఆదేశించారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో సీసీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యం రూ.3.20కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.2.54కోట్లు పొదుపు మహిళలకు అందించినట్లు వివరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో 190 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం సాగుకు లక్ష్యాన్ని నిర్దేశించగా ప్రస్తుతం 47 ఎకరాల్లో పండ్లతోటలు పెంపకం చేపట్టామని పేర్కొన్నారు. అలాగే మొబైల్ బుక్‌కీపింగ్ 84శాతం పూర్తయిందని చెప్పారు. సెప్టెంబరు 1వ తేదిలోగా నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.

'విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి'

వెలుగోడు: విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని డ్వామా ఏపీడీ నాగేశ్వర రావు అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వెలుగోడు పూర్వవిద్యార్థుల సంఘం రాష్ట్రంలోనే ఆదర్శమయ్యేలా విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడటం హర్షణీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పదిలో సత్తా చాటిన విద్యార్థులకు సెంట్రల్ ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ రామచంద్రమూర్తి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రజక పతకాలతో సన్మానించారు. విద్యార్థులకు ప్రోత్సాహక చెక్కులను కూడా అందజేశారు. అలాగే పాఠశాలకు మధ్య ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి రూ.30వేల విలువ చేసే మోటారును విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బ్రహ్మంనాయక్, ఇన్‌చార్జ్ హెచ్ఎం లింగన్న, పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు రామలింగారెడ్డి, మగ్బూల్‌బాషా, చంద్రమోహన్, సుల్తాన్, శ్రీకాంతరెడ్డి, శ్రీరాములు, జయరామిరెడ్డి, నారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా ఫొటోగ్రఫీ డే



కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఆత్మకూరు: ఆత్మకూరు ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక చక్రం హోటల్‌లో నిర్వహించిన వేడుకలో ఫొటోగ్రఫీ సృష్టి లూయిస్ జాక్వియస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఆ సంఘం నాయకులు మౌలాలి, శివగౌడ్, ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఫొటో వెనక ఒక జ్ఞాపకం, ఓ కథ, ఓ అనుభూతి దాగుంటుందన్నారు. కార్యక్రమంలో అసోషియేషన్ నాయకులు కిట్టు, నాగరాజు, రవి, నూర్, శంకర్, అశోక్ తదితరులు ఉన్నారు.

వెలుగోడులో: పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని మండలంలోని ఫోటోగ్రాపర్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని పురష్కరించుకు ఆ సంఘం నాయకులు రామలింగం, బాషా, వెంకట్, మల్లికార్జున, శ్రీను, రహిమాన్‌లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఫోటోగ్రఫి దినోత్సవం గురించి చర్చించుకున్నారు.

రెండో రోజూ కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్టీసీ డిపో చీఫ్ ట్రాఫిక్ మేనేజర్‌గా పనిచేస్తున్న మధుసూదన్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆర్టీసీ ఐక్య సంఘాల నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు రెండో రోజైన శనివారం కూడా కొనసాగాయి. వర్షం కురుస్తున్నప్పటికీ ఆయా సంఘాల కార్మికులు డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు భాస్కరరెడ్డి, జబివుల్లా, వెంకటేశ్వర్లు, టీఎన్ఎస్‌రెడ్డి, స్వామన్న, శీలయ్య, సీఎన్‌ఆచారీ, మొల్ల షఫివుల్లా, కార్మికులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

'విద్యతోనే ఉజ్వల భవిష్యత్'



విద్యార్థినికి ఆర్థిక ప్రోత్సాహన్ని అందిస్తున్న దృశ్యం

ఆత్మకూరురూరల్: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ చేకూరనుందని రిటైర్డు ప్రధానోపాధ్యాయులు శేషఫణిశర్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కరివేన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కోసం ఆయన తండ్రి కాశీనాధమయ్య జ్ఞాపకార్థం 185ప్లేట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో రాణించిన గీతాలక్ష్మీ, లింగేశ్వర్ అనే విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సహకాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ వుంటుందనిఅన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. దాతలు అందించిన సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగించుకుని చదువుల్లో రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయినపల్లి రాణి, టీడీపీ నాయకులు సురేష్, శేషఫణిశర్మ కుటుంబసభ్యులు సత్యనారాయణశర్మ, పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

'ఆటస్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి'



ఎంఈవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

వెలుగోడు: మండలంలోని గుంతకందాల గ్రామంలో సంగమేశ్వర కాలనీలోని డిపెప్ పాఠశాలకు సంబంధించిన ఆటస్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని గ్రామయూత్ నాయకులు ఎంఈవో బ్రహ్మంనాయక్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆటస్థలం 1.55 ఎకరాలు ఉండగా అందులో దిబ్బలు, వరిగడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారన్నారు. అధికారులకు ఎన్నో మార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. తక్షణమే ఎంఈవో స్పందించి రెవెన్యూ అధికారుల సహకారంతో పాఠశాల ఆటస్థలంలో ఆక్రమణలను తొలగించాలని కోరారు. ఈ విషయంపై ఎంఈవో స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్, విజేయుడు, సుబ్బరాయుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

'సాంఘిక సంక్షేమశాఖ అభ్యంతరం'

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో మున్సిపాలిటీ నూతన కార్యాలయ భవన నిర్మాణాన్ని శిథిలావస్థకు చేరుకున్న ఎస్సీహాస్టల్ భవన నిర్మాణ ప్రదేశంలో నిర్మించాలని మున్సిపల్‌శాఖ భావించగా సాంఘిక సంక్షేమశాఖ తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఆంధ్రజ్యోతిలో మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి వీడనున్న సందిగ్ధం అనే కథనం ప్రచురితమైంది. సాంఘిక సంక్షేమశాఖ సహాయ అధికారి రామచంద్రుడు స్పందించి మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబును కలిసి అభ్యంతరాలను వెలిబుచ్చారు. ఎస్సీ బాలుర వసతిగృహాన్ని కూల్చివేసి ఆ స్థానంలో కళాశాల విద్యార్థుల కోసం హాస్టల్ భవనాన్ని నిర్మించాలని ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం పక్కనే కళాశాల విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మాణం చేపడితే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని తమకు ఇబ్బందులకు గురిచేయవద్దని మున్సిపల్‌శాఖ అధికారులకు తేల్చిచెప్పారు. ఇందుకు స్పందించిన కమిషనర్ రమేష్‌బాబు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రా జశేఖరరెడ్డి సూచన మేరకే స్థలాన్ని ప్రతిపాదించినట్లు చెప్పగా అవసరమైతే సాంఘిక సంక్షేమశాఖ అధికారులందరం ఎమ్మెల్యేను కలిసి తమ పరిస్థితిని వివరిస్తామని పేర్కొన్నారు. ఏదిఏమైనా.. గత మూడేళ్లుగా మున్సిపల్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు వాయిదా పడుతుండగా ప్రస్తుతం మళ్లీ అడ్డంకులు ఎదురవ్వడంపై భవన ని ర్మాణ పనులకు సందిగ్ధం నెలకొంది.

గ్రంథాలయానికి పుస్తకాలు విరాళం

బేతంచెర్ల: స్థానిక బైటిపేటకు చెందిన రామపాటి పాపమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు వెంకటసుబ్బారెడ్డి, తులశమ్మ దంపతులు సాహిత్య పుస్తకాలను లైబ్రేరియన్ మధుశేఖర్‌కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో పాఠకులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందచేస్తున్న దంపతులు

భారంగా పశుపోషణ

● గ్రాసం కోసం అవస్థలు పడుతున్న రైతులు
● చంద్రన్న పశుగ్రాస క్షేత్రాలపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

అవుకు: మండలంలోని చంద్రన్న పశుగ్రాస క్షేత్ర పథకం ప్రకటనలకే పరిమితమయ్యిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రైతులకు లబ్ది చేకూర్చేందుకు గ్రాసం క్షేత్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకం గురించి పశుసంవర్ధక శాఖ అధికారులు రైతులకు, పాడి పశువుల యజమానులకు అవగాహన కల్పించాల్సి ఉన్నా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పశుగ్రాసానికి వేల రూపాయలు వెచ్చించలేక పశుపోషకులు జీవనాధారామైన పశువులను కబేళాలకు విక్రయిస్తున్నారు.

నిర్దేశిత లక్ష్యానికి ఆమడదూరంలో..

చంద్రన్న పశుగ్రాస క్షేత్ర పథకాన్ని పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ పథకం, ఐకేపీ శాఖలు సంయుక్తంగా అమలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేశారు. మండలంలో 19 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రతి పంచాయతీలో 5 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయాలి. ఈ లెక్కన 95 ఎకరాలను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకోగా అయితే ఇప్పటి వరకు ఓబుళాపురం, రామవరం, మెట్టుపల్లె గ్రామాల్లో 15 ఎకరాలను మాత్రమే ఎంపిక చేశారు. అవుకు, గుండ్లశింగవరం, శింగనపల్లె గ్రామాల్లో 9 ఎకరాలు పరిశీలనలో ఉంది. పశువైద్యాధికారులు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అవగాహన కార్యక్రమాలు చేపట్టి లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఎంపిక చేసిన 15 ఎకరాల్లో కూడా గ్రాసం క్షేత్రాలు ఏర్పాటు కాలేదు.


గ్రాసాన్ని కొని ట్రాక్టరులో తీసుకెళ్తున్న పశువుల యజమానులు

బోరున్న రైతుకు రూ.30వేల కౌలు చెల్లింపు

బోరున్న రైతు ఎకరా పొలాన్ని పశుగ్రాస క్షేత్రానికి కేటాయిస్తే ప్రభుత్వం నుంచి రెండు విడతల్లో రూ.30వేల కౌలు లీజు చెల్లిస్తుంది. ఈ పథకాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయించుకుంటే రైతులు పశుగ్రాసం సాగు కోసం చేసే ఖర్చును, ఎరువులు, కూలీలు ఎకరాకు రెండు సంవత్సరాలకు రూ.77వేలు పొందవచ్చు. క్షేత్రాల్లో సాగుచేసిన గడ్డిని రైతులకు, పాడి యజమానులకు రూ.1 చొప్పున విక్రయించి ఆదాయం పొందవచ్చు. కానీ ఈ పథకం అమలు కాక ఆదిలోనే నీరుగారిపోతుంది.

భారంగా మారిన పశుపోషణ

మండలంలో గేదెలు 12వేలు, ఆవులు 3వేలు, మేకలు, గొర్రెలు 68వేలు ఉన్నాయి. వర్షాలు కురవక భూగర్భజలాలు అడుగంటడంతో గడ్డి కొరత ఏర్పడి పశువులను పోషించడం వాటి యజమానులకు భారంగా మారింది. ట్రాక్టరు పశుగ్రాసం రూ.15వేలు పలుకుతుంది. పాడి పశువుల యజమానులు వేల రూపాయలు వెచ్చించి పశుగ్రాసం కొనుగోలు చేస్తున్నారు. మిగతా వారు పశువులను పోషించలేక కబేళాలకు విక్రయిస్తున్నారు. పశుగ్రాస క్షేత్రాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తే గ్రాసం కొరతతో అల్లాడుతున్న పశువులకు ఊరట కలిగే అవకాశాలు ఉంటాయని పశుపోషకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పశుపోషకులను ఆదుకోవాలి



పాడి పశువులను ఆధారంగా చేసుకొని జీవిస్తున్నాం. పశువుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వర్షాభావం వల్ల పశువులకు మేత దొరకని పరిస్థితి. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుతో గడ్డి కొరత లేకుండా చేస్తామని, పశువైద్యాధికారులు చెబుతున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ప్రభుత్వం గ్రాసం క్షేత్రాలను ఏర్పాటు చేసి ఆదుకోవాలి.

- రామచంద్రుడు, పశువుల పెంపకం దారుడు

త్వరలో గ్రాసం క్షేత్రాలు



చంద్రన్న పశుగ్రాస క్షేత్రాలను త్వరలో ఏర్పాటు చేస్తాం. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. మండలంలో 95 ఎకరాల్లో క్షేత్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటి వరకు 15 ఎకరాలను ఎంపిక చేశాం. గడ్డినారు అందుబాటులో లేక క్షేత్రాల ఏర్పాటులో జాప్యం జరిగింది. బోరు ఉన్న పొలం రైతులు పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ముందుకు రావాలి.

- గోవిందరాజు, పశువైద్యాధికారి, అవుకు

కొత్తగా మరో రెండు శాఖలు

● ఆంధ్రప్రగతి బ్యాంకు రీజనల్ మేనేజర్ శివశంకర్ రెడ్డి

బనగానపల్లె: సంజామల మండలం పేరుసోముల, బేతంచెర్ల మండలం ఆర్‌ఎస్ రంగాపురంలో మరో రెండు శాఖలు ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ శివశంకర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బ్యాంకు ఆవరణలో గృహరుణ మేళాపై ఖాతాదారులకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రూ.1000 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంకాగా ఇప్పటి వరకు రూ.800 కోట్లు రుణాలు, వ్యవసాయ, వాణిజ్యం, గృహ, వాహన, ఇతర రుణాలు ఇచ్చామని, మరో రూ.200 కోట్ల రుణాలు త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తామన్నారు. 23వ తేదీన వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా మొండి బకాయిలు వసూలు చేయనున్నామన్నారు. కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కొనడానికి రుణాలు మంజూరు చేస్తామన్నారు. తక్కువ వడ్డీకే ద్విచక్ర, కారు కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. వ్యవసాయ దారులకు ట్రాక్టరు, మినీ ట్రాక్టరు, పవర్ టిల్లర్ కొనుగోలుకు రూ.5 లక్షల వరకు తనఖా లేకుండా రుణాలు, పిల్లల చదువుల కోసం రూ.20లక్షల వరకు రుణాలు, చిన్న వ్యాపారులకు రూ.2లక్షల వరకు తనఖా లేకుండా రుణాలిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వినోద్‌కుమార్, రీజనల్ ఆఫీసర్ సీనియర్ మేనేజర్ ఆదినారాయణ రెడ్డి, బనగానపల్లె బ్రాంచ్ ఫీల్డు ఆఫీసర్ తులసిరెడ్డి, ఖాతాదారులు సుబ్బరాయుడు, రామసుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శివశంకర్ రెడ్డి

'విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి'

కోవెలకుంట్ల: వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ మంజునాథ్ సూచించారు. చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు మీ సేవలో చలానా చెల్లించి రసీదును పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని చెప్పారు.

'శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు'


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న శ్రీనివాసుల రెడ్డి

సంజామల: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని కోవెలకుంట్ల సీఐ శ్రీనివాసుల రెడ్డి రౌడీషీటర్లను హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా మండలంలోని గ్రామాల్లో అల్లర్లు సృష్టించి ప్రజ జీవనానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రవర్తనలో మార్పు వచ్చే వరకు రౌడీషీటర్లుగానే మిగిలిపోతారని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదలమన్నారు. రౌడీషీటర్లు తమ గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే వారి వివరాలను పోలీసులకు ఇవ్వాలని గ్రామస్థులను కోరారు.

'సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో టీడీపీ నిర్లక్ష్యం'


గాలేరునగరి కాలువను పరిశీలిస్తున్న వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి తదితరులు

బనగానపల్లె: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి ఆరోపించారు. శనివారం యాగంటిపల్లె రహదారిలోని గాలేరునగరి సుజల స్రవంతి కాలువ పనులను వైసీపీ రైతు విభాగం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు హయాంలో తెలుగు గంగ, ఎస్సార్బీసీకి మోక్షం లభించిందని, గాలేరునగరి, హంద్రీనీవా సుజలస్రవంతి కాలువలు కూడా ఆయన హయాంలోనే రూపుదిద్దుకున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల్లో ప్రాజెక్టులు నత్తనడకన సాగాయన్నారు. ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో పోతిరెడ్డి హెడ్‌రెగ్యులేటర్ వెడల్పు పెంచి అదనంగా 44వేల క్యూసెక్కుల నీరు పారేలా కృషి చేశారన్నారు. 75 శాతం పనులు వైఎస్ హయాంలో జరిగాయన్నారు. రాయలసీమకు రూ.8వేలు కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్టులు పూర్తి అవుతాయని, పంటలు ఎండిపోతున్నాయని రాయలసీమ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ రైతు సంఘం కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి త్రినాథ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్ రెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జిల్లెల శివరామిరెడ్డి, స్థానిక నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, తిమ్మయ్య పాల్గొన్నారు.

'దళిత గిరిజనులంటే అంత చులకనా?'

కొలిమిగుండ్ల: దళిత గిరిజనులంటే రాష్ట్ర మంత్రులకు చులకన భావం ఉందని, రాష్ట్రీయ బంజారా క్రాంతి దళ్ జిల్లా అధ్యక్షుడు రామాంజులునాయక్ పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణ రెడ్డి దళిత గిరిజనులను హేళన చేసి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవినాయక్, సంపత్, రంగ, బాలునాయక్, కృష్ణానాయక్, తేజ పాల్గొన్నారు.

దాడికి నిరసనగా ప్రైవేటు విద్యాసంస్థల బంద్

బనగానపల్లె: జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిపై ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు శనివారం భౌతికదాడికి పాల్పడడంతో అందుకు నిరసనగా 21వ తేదీ ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల జనరల్ సెక్రటరీ పుల్లయ్య తెలిపారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

జిల్లాస్థాయి యంగ్‌ముడోలో విద్యార్థి ప్రతిభ



కోవెలకుంట్ల: జిల్లాస్థాయి యంగ్‌ముడో పోటీల్లో స్వామివివేకానంద స్కూల్ విద్యార్థి దేవచంద్ర యంగ్‌ముడో క్రీడలో ప్రతిభ చాటాడు. ఈ నెల 13న నందికొట్కూరులోని రవీంద్రభారతి పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జయచంద్ర వెండి పతకం సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ విష్ణుమనోహర్ రెడ్డి, హెచ్‌ఎం సుధ దేవచంద్రను అభినందించారు.

ఘనంగా మహ్మద్ దివానీ షా ఖాద్రి ఉరుసు



మహ్మద్ దివానీ షా ఖాద్రి దర్గా

బేతంచెర్ల: స్థానిక అమ్మవారి శాల సమీపంలోని హజరత్ మహ్మద్ దివానీ షా ఖాద్రి ఉరుసు శనివారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి గంధంను నిస్సార్ అహ్మద్ ఇంటి నుంచి పట్టణ వీధుల గుండా ఊరేగింపుగా దర్గాకు తెచ్చారు. శనివారం ఉరుసు సందర్భంగా ఫతేహాలు సమర్పించారు. ఆదివారం జియారత్, కీస్తీలు ఉంటాయని దర్గా ముజావర్ సయ్యద్ నిస్సార్ అహ్మద్ తెలిపారు. ఉరుసులో దర్గా కమిటీ సభ్యులు అల్తాఫ్ హుస్సేన్, నాసిర్ అహ్మద్, గౌస్ బాషా పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన నరసింహస్వామి విగ్రహం

బనగానపల్లె రూరల్: పట్టణ శివారులోని రవ్వలకొండలో చెంచులక్ష్మీ సమేత పావన లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు నరసింహ మూర్తి ఆద్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలని
తపాలా ఉద్యోగుల అర్ధనగ్న నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

బేతంచెర్ల: గ్రామీణ తపాలా ఉద్యోగుల తమ డిమాండ్లను పరిష్కరించాలని నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. శనివారం పట్టణ పోస్టాఫీసు ఎదుట సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి దేశ వ్యాప్తంగా 2.75 లక్షల మంది ఉద్యోగులు సమ్మె చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి సమ్మెకు ఎంప్లాయీస్ ఎఈ, కేవీపీ ఏజెన్సీలు మద్దతు ప్రకటించాయి. సమ్మెలో ముద్దవరం బీపీఎం శ్రీనివాసులు, మధు, శివరామయ్య, రమేష్, రవి కుమార్, రంగమ్మ, మాదాకృష్ణ, విజయ్‌కుమార్, మధు పాల్గొన్నారు.

‘పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి’



మొక్క నాటుతున్న యూనిట్ హెడ్ జీఎం కృష్ణ

కొలిమిగుండ్ల: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి పెంచాలని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ జీఎం కృష్ణ తెలిపారు. శనివారం వనం-మనం కార్యక్ర మంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో 1000 మొక్కలు నాటే కార్యక్రమం జీఎం కృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు చాలా అవసరమన్నారు. మొక్కలు నాటి పెంచడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు మొక్కలు నాటాలన్నారు. చెట్లు అధికంగా ఉండడం వలన వాతావరణ కాలుష్యం నియత్రించబడుతుందని, వర్షాలు బాగా కురుస్తాయని, చల్లని నీడ, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు.

గది నిర్మాణానికి
రూ.56వేలు విరాళం



చైర్మన్ ఎల్ల నాగయ్యకు
విరాళం అందచేస్తున్న భక్తుడు

బేతంచెర్ల: ఆర్‌ఎస్ రంగాపురం మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల కాటేజీ నిర్మాణానికి కేతంశెట్టి పెద్ద పుల్లయ్య రూ.56వేలను చైర్మన్ ఎల్లనాగయ్యకు శనివారం అందజేశారు. నందికొట్కూరుకు చెందిన పెద్ద పుల్లయ్యకు మద్దిలేటి స్వామి ఇంటి దేవుడు కావడంతో గది నిర్మాణానికి విరాళంగా ఇచ్చాడని చైర్మన్ ఎల్ల నాగయ్య తెలిపారు.

గ్యాస్ కనెక్షన్లపై వంట ఏజెన్సీలకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో స్వరూప

బనగానపల్లె: మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీలకు, మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్ స్కూల్ హెచ్‌ఎంలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరుపై శనివారం మండల విద్యాధికారి స్వరూప ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో వంట ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లు ఏ విధంగా ఇవ్వాలి, ఫార్మెట్‌ను ఎలా పూర్తి చేయాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. కోడిగుడ్లు విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా, ఏజెన్సీలు సక్రమంగా సరఫరా చేస్తున్నారా? అనే విషయాలపై ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీలతో చర్చించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఎంఈవో కోరారు. కార్యక్రమంలో వంట ఏజెన్సీ సభ్యులు, గ్యాస్ కనెక్షన్ ఏజెంట్లు, కోడిగుడ్లు సరఫరా చేసే ఏజెంట్లు, సీఆర్పీ మద్దిలేటి పాల్గొన్నారు.

‘ఆర్టీసీ ప్రయాణం సురక్షితం’



ప్రయాణికుడికి వనిత కార్డును అందజేస్తున్న డీఎం శ్రీనివాసులు

సంజామల: ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని కోవెలకుంట్ల డిపో మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం సంజామలలో మేళా నిర్వహించి 65 మంది ప్రయాణికులకు వనితకార్డులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితంగా గమ్యస్థానాలను చేరుస్తుందన్నారు. రూ.100 వనితకార్డుకు చెల్లిస్తే కుటుంబం మొత్తం ఎక్కడికి ప్రయాణించినా 10శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.50 లక్షలు ప్రమాదభీమాను ఆర్టీసీ అందచేస్తుందన్నారు. ప్రయాణికులు రాయితీలను సద్వినియోగం చే సుకొని ఆర్టీసీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో డీసీ పల్లె హుస్సేన్‌సాహెబ్, ఎస్‌సీ పుల్లన్న, సిబ్బంది శేషు, సుబ్బయ్య, నారాయణ పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామికి డీపీవో పూజలు



స్వామి సన్నిధిలో డీపీవో

బేతంచెర్ల: జిల్లా పంచాయతీ అధికారి పార్వతి శనివారం మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రానికి వచ్చారు. ఆలయ సిబ్బంది ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం పార్వతి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట గూడూరు ఈవో నాగేశ్వర రెడ్డి, బేతంచెర్ల ఈవోఆర్డీ నాగేంద్రుడు ఉన్నారు.

పబ్లిక్ కొళాయిల్లో మురుగు
పట్టించుకోని అధికారులు

బేతంచెర్ల: పట్టణంలోని కోటపేట ప్రాంతంలో తాగునీటి కొళాయిలలో పాచీ, మురుగునీరు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజులుగా పబ్లిక్ కొళాయిల్లో మురికినీరు రావడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఈ విషయాన్ని సంబంధితాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

డోన్(రూరల్): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డోన్ ఫారెస్టు రెంజర్ ఆఫీసర్ నజీర్ అన్నారు. శనివారం డోన్ ఫారెస్టు శాఖ పరిధిలో మనం-వనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఫారెస్టు రైంజర్ కార్యాలయం నుంచి పాతబస్టాండ్, పోలీస్‌స్టేషన్ల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు డిప్యూటీ రైంజ్ ఆఫీసర్ రంగన్న, ఫారెస్టు బీట్ ఆఫీసర్ విజయభాస్కర్‌రెడ్డి పాతపేట, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల్లో ఆనందం



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

డోన్(రూరల్): గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నీరు చేరడంతో గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. డోన్ పట్టణంలోని గుత్తి రోడ్డులో అమ్మకానికి ఉంచిన వినాయక విగ్రహాలకు అడ్వాన్సులు ఇస్తున్నారు. దీంతో అమ్మకాలు ఊపందుకున్నాయి. డీలాపడిన విగ్రహాల అమ్మకందారుల్లో వర్షాలు కొత్త ఉత్సాహాన్ని నింపినట్లైంది. పట్టణంతోపాటు మండలంలోని చిన్నమల్కాపురం, కొచ్చెర్వు, యాపదిన్నె, జగదుర్తి, ఉడుములపాడు, యు.కొత్తపల్లి, ఉంగరానిగుండ్ల తదితర గ్రామాల్లో భారీ విగ్రహాల ఏర్పాటుకు కసరత్తులు జరుగుతున్నాయి. రూ.2వేల నుంచి రూ.20వేల దాకా విగ్రహాల కొనుగోలుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నెల 25వతేదీన వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉత్సవాలకు కొద్దిరోజులు సమయం ఉండటంతో విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి.

బాలికోన్నత పాఠశాలను

పరిశీలించిన కేంద్ర బృందం



విద్యార్థినులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

డోన్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను శనివారం కేంద్ర బృందం పరిశీలించింది. కేంద్ర బృందం అధికారులు కళ్యాణ్, ఆనందరావు పాఠశాలలో ఆర్‌ఎంఎస్‌ఏ నిధుల కింద నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. అదే విధంగా పాఠశాల ల్యాబ్‌తోపాటు డిజిటల్ తరగతి గదులను, రక్షిత మంచినీటి పథకాన్ని వారు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్న వాటిపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు పాఠశాలలో మరుగుదొడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నామని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. తరగతి గదుల్లో సరైన వసతులు లేవని, గదులు కొరతతో ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. అన్ని తరగతులకు డిజిటల్ క్లాస్‌లు ఉండేలా చూడాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, చెస్, స్కిప్పింగ్ తదితర ఆటలు ఆడుతున్నట్లు విద్యార్థినులు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులతో వారు సమావేశమయ్యారు. పాఠశాలలో బోధన అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఇంకా ఎలాంటి వసతులు కావాలో వాటి వివరాలను పాఠశాల హెచ్‌ఎం కళావతిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆర్‌ఎంఎస్‌ఏ రాష్ట్ర పరిశీలకుడు సురేష్, జిల్లా ఉపవిద్యాధికారి రాజకుమారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ ఉన్నారు.



బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

కేంద్రానికి నివేదిక ఇస్తాం

జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్రీయ మాధ్యమిక సర్వశిక్ష అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించినట్లు కేంద్ర బృందం సభ్యులు తెలిపారు. నిధులు సక్రమంగా వినియోగిస్తున్నారో లేదా అన్న వాటిపై కేంద్రానికి నివేదిక ఇస్తామన్నారు. పాఠశాలల్లో ఇంకా ఎలాంటి వసతులు కావాలో కూడా నివేదిక ఇస్తామన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న దృశ్యం

డోన్(రూరల్): డోన్ పట్టణంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెన్షనర్ల భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది నాగభూషణంరెడ్డి హాజరయ్యారు. సీనియర్ ఫొటో గ్రాఫర్లు విశ్వం, బాబుకుమార్‌లను సన్మానించారు. కార్యక్రమంలో డోన్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాము, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి కాశీం, ప్రధాన కార్యదర్శి గణేష్ పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

డోన్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు మైక్యూర్ హాస్పిటల్ డీజీఎం శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని వెంకటనాయునిపల్లె గ్రామంలో మైక్యూర్ హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా డీజీఎం శ్రీకాంత్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుం టే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చాన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మైక్యూర్ హాస్పిటల్‌లో క్యాష్‌లెస్ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్యాంప్ కో-ఆర్డినేటర్లు రవి, రఘు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మిక పరిజ్ఞానం అవసరం'

ఎమ్మిగనూరు టౌన్: నేటి జీవన విధానంలో ఆధ్యాత్మిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంచాలకులు బ్రహ్మకుమారి విజయలక్ష్మి, అరుణ పేర్కొన్నారు. శనివారం వేణువిద్యాలంలో ఈశ్వరీయ విద్యాలయం ఆవరణలో విద్యార్థుల నడుమ రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాడెంట్ యుయు ఉరుకుందు, తిరుపతయ్య, సాగర్ పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: లై
శ్రీనివాస : ఫిదా

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం

- మోటార్ స్టార్టర్‌కు మరమ్మతులు చేయించని అధికారులు
- తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు



తాగునీటి ట్యాంక్ వద్ద ఉంచి బిందెలు

వెల్దుర్తి: పట్టణంలోని 15వవార్డులో ప్రజలకు తాగునీరు అంద డం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాభావం వలన పట్టణంలో గత కొంతకాలంగా నీటి సమస్య ఏర్పడింది. అయితే పట్టణంలో ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు బోర్లకు మోటార్లు బిగించి నీటి ట్యాంక్‌లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని 15వవార్డులో కూడా ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. దీంతో కాలనీవాసులు నీటి సమస్య కొంతమేర తీరిందని అనుకున్నారు. అయితే మోటార్‌కు సంబంధించిన స్టార్టర్ మరమ్మతుకు గురైంది. దీంతో కాలనీలో మళ్లీ నీటి సమస్య మొదలైంది. స్టార్టర్‌కు మరమ్మతులు చేయించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు.

నీటి కోసం ఇబ్బంది పడుతున్నాం



అధికారుల నిర్లక్ష్యం వలన తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నాం. మోటార్‌కు సంబంధించిన స్టార్టర్ మరమ్మతుకు గురైంది. దీనికి మరమ్మతు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అధికారులు స్పందించి బోరు మోటార్‌కు స్టార్టర్‌ను ఏర్పాటు చేయాలి.

- యేసమ్మ, 15వ వార్డు, వెల్దుర్తి

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు శారదదేవి



ఇన్నర్‌వీల్ అధ్వర్యంలో నిర్మించిన కిచెన్‌షెడ్

డోన్: సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు శారదదేవి అన్నారు. శనివారం పట్టణంలోని కేవీఎస్. కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు ఆలా క్రిష్ణవేణమ్మ సౌజన్యంతో నిర్మించిన కిచెన్ షెడ్‌ను శారదదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజానికి ఏదో రూపంలో సేవా చేయడం ద్వారానే జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. డోన్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి రజని సభ్యులు శైజలరెడ్డి, రాజా సుజాత, సప్తశైల సుమిత్ర, ఉమ, సూర్యకుమారి, పద్మజ, పాఠశాల హెచ్‌ఎం సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'నిశితంగా పరిశీలించండి'

కర్నూలు(కలెక్టరేట్): పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాల్సిన కీలక బాధ్యత సూక్ష్మపరిశీలకులపై ఉందని మైక్రో అబ్జర్వర్ హిమాన్షుజ్యోతి చౌదరి అన్నారు. సునయన ఆడిటోరియంలో శనివారం సూక్ష్మపరిశీలకు లకు రెండో దశ శిక్షణ జరిగింది. ఈ నెల 23న జరిగే పోలింగ్‌ను దగ్గర ఉండి పరిశీ లించే కీలక బాధ్యత సూక్ష్మ పరిశీలకుల దేనని.. పోలింగ్‌లో విధులు నిర్వహించే అధికారులు తప్పిదాలు చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ఎన్ని గంటలకు ప్రారంభిం చారు.. ఎన్ని గంటలకు ముగిసిందన్న విషయాలను పరిశీలించాలన్నారు. మాక్ పోల్ నిర్వహించారా లేదా అన్న విషయా లను పరిశీలించాలన్నారు. పోలింగ్ సిబ్బంది ఓటర్ల పట్ల వ్యవహరిస్తున్న తీరును


సమావేశంలో మాట్లాడుతున్న మైక్రో అబ్జర్వర్ చౌదరి

నిశితంగా పరిశీలించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను తాము పరిశీలించలేక పోవచ్చని.. ఆ బాధ్యతను సూక్ష్మపరిశీలకులపై ఉంటుం దని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు.

పార్కుల అభివృద్ధికి చర్యలు: కమిషనర్

కర్నూలు(కార్పొరేషన్): నగరంలో పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ హరి నాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. చాణిక్యపురి కాలనీ, ఎ.క్యాంప్ ఫైర్‌స్టేషన్, జోహరాపురం రోడ్డు ప్రాంతాలను ఆయన శనివారం సందర్శించి అభివృద్ధి పనులు పరిశీ లించారు. చాణిక్యపురి కాలనీ, ఎ.క్యాంప్ ప్రాంతాల్లో పార్కులు అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరారు. దీంతో పార్కు స్థలాల చుట్టూ రక్షణ గోడలు నిర్మించా లని, అభివృద్ధి పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్య పను లపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. అనంతరం జోహరాపురం రోడ్డు నిర్మాణం పనులను పరి శీలించారు. చాణిక్యపురి కాలనీలో మొక్కలు నాటే కార్యక్ర మంలో మున్సిపల్ ఆరోగ్య అధికారి వీరశేఖర్, డీఈ నబీ రసూల్, ఉద్యానవన అధికారి సుజాత కుమారి, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.


జోహరాపురం రోడ్డు నిర్మాణం పనుల పరిశీలన

సమన్వయంతో పనిచేయండి: నగరాభివృద్ధికి అధికా రులు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కమిష నర్ హరినాథ్‌రెడ్డి సూచించారు. శనివారం కార్పొరేషన్ సమావేశ భవనంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షించారు. కార్పొరేషన్ కార్యాల యానికి రోజూ అనేక మంది వస్తుంటారని, వారి సమ స్యలు తెలుసుకొని సత్వరం పరిష్కరించాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి, పాండురంగారావు, ఎస్ఈ శివరామిరెడ్డి, ఎంఈ రమణ మూర్తి, కార్యాలయ మేనేజర్ చిన్నరాముడు, ఆరోగ్య అధికారి వీరశే ఖర్, టౌన్‌ప్లానింగ్ అధికారి షబ్నంశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న కమిషనర్ హరినాథ్‌రెడ్డి

సీ.క్యాంప్ రైతు బజార్

శనివారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	40
వంకాయ	30-34
బెండ	14
పచ్చిమిర్చి	28-34
కాకర	18
బీర	14
క్యాలీఫ్లవర్	40
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	12
ఆలు	20
ఉల్లి	20-24
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	40
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కర్నూలు(న్యూసిటీ): 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఫొటో, డిజిటల్ వీడియో మిక్సింగ్ అండ్ అలైడ్ ఫొటో ట్రేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి సతీమణి ఎస్వీ విజయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫొటోగ్రాఫర్ల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఈశ్వర్‌రావు, శ్రీకాంత్, సిద్ధాపవార్, నరేష్, పూజిత వెంకటేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


ఫొటోగ్రాఫర్లతో కర్నూలు ఎమ్మెల్యే సతీమణి ఎస్వీ విజయ


స్తంభించిన పోస్టల్ సేవలు

కర్నూలు(న్యూసిటీ): గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలు స్తంభించాయి. తమ సమస్యలను పరిష్కరించా లంటూ నాలుగు రోజులుగా గ్రామీణ తపాలా ఉద్యోగు లు నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా దాదాపు 2.75 లక్షల మంది, జిల్లాలో సుమారు 2 వేల మంది పాల్గొంటున్నారు. దీంతో గ్రామీ ణ ప్రాంతాల్లో నూతన ఖాతాలు, ఉత్తరాల బట్వాడా, మనీ ఆర్డర్లు, ఎన్ఆర్ఈజీఎస్ చెల్లింపులు, పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ తదతర సేవలు ఆగిపోయాయి. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు. అయితే వారికి జీత భత్యాలు ఎవరు ఇవ్వాలనే అంశంపై స్పష్టత లేకపోవడం తో బ్రాంచ్ పోస్టుమాస్టర్లు మిన్నకుండిపోయారు. నగర, పట్టణాల్లో ఉన్న సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేందుకు ససేమిరా అంటున్నారు. తపాలా శాఖకు ప్రధాన ఆదాయవనరులను సేకరిస్తున్న తమపట్ల వివక్ష చూపుతున్నారని గ్రామీణ తపాలా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ డిమాండ్లను అంగీకరించేదాకా సమ్మె విరమించే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తున్నారు.

పోస్టల్ సేవలు స్తంభించాయి..
సమ్మె కారణంగా నాలుగురోజులుగా గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం తపాలా సేవలు స్తంభించాయి. పత్యామ్నాయ ఏర్పాట్ల కోసం అన్వేషిస్తున్నాము. నిరుద్యోగులను తాత్కాలికంగా నియమించుకోవాలని బ్రాంచు పోస్టు మాస్టర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేశాము. త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాము.



- కేవీ సుబ్బారావు, పోస్టల్ సూపరింటెండెంట్



పోరాటం ఆగదు..
గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలను ఆపే ప్రసక్తే లేదు. ఇప్పటి వరకు పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదు. ఉద్యోగుల జీతభత్యాల కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. టార్గెట్ల పేరుతో అధికారులు ఉద్యోగులను వేధిస్తున్నారు. చాలీచాలని జీతాలతో ఉద్యోగం చేస్తున్నవారిని ఉన్నతాధికారులు వేధించడం తగదు. వేధింపులు భరించలేక, బయటికి చెప్పుకోలేక మానసిక క్షోభ అనుభవిస్తున్నారు.

- లక్ష్మీకాంత్, యూనియన్ డివిజన్ కార్యదర్శి

కేంద్రం చొరవ చూపాలి: లక్ష్మీకాంత్


ప్రధాన తపాలా కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల యూనియన్ డివిజన్ కార్యదర్శి లక్ష్మీకాంత్ డిమాండ్ చేశారు. సమ్మె నాలుగోరోజున ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. టార్గెట్ల పేరిట ఇకపై వేధింపులు ఉండవని ప్రభుత్వం లిఖిత పూర్వకంగా తెలిపిందని, మిగిలిన డిమాండ్లనూ అంగీకరించాలని కోరారు. సమ్మెలో భాగంగా ఈ నెల 21న ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ట్రేడ్ యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి, విరసం రాష్ట్ర కార్యదర్శి పాణి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్ సంఘం నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, లక్ష్మీకాంత్, నగేష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

'జీవో 41 అమలు చేయాలి'

కర్నూలు(సీ క్యాంప్): రాష్ట్రంలో బీడీ కార్మికులకు కనీస వేతనాలను జీవో 41 ప్రకారం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ గఫూర్ ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన బీడీ కార్మికుల రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీడీ కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చా రు. కార్మికులకు పనిలేని సమయంలో ఉపాధి కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఈ సమావేశంలో


సమావేశంలో మాట్లాడుతున్న గఫూర్

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్, బీడీ రంగం రాష్ట్ర బాధ్యులు చైతన్య, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల బీడీ కార్మిక ప్రతినిధులు, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి అంజిబాబు, అబ్దుల్‌దేశాయ్, రవికుమార్, రాముడు, మెన్నిల్లా, షెహనాజ్ పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో సిమెంటు రోడ్లు


కాంట్రాక్టర్లతో చర్చిస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్): ప్రభుత్వ సర్వజన ఆసుప త్రిలో రూ.2 కోట్లతో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. ఆసుపత్రిలో సిమెంటు రోడ్ల ఏర్పాటుపై ఏపీఎంఎస్ఐడీసీ డీఈ మహేశ్వరరెడ్డితో శనివారం చర్చించారు. ఆసుపత్రిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వెంటనే పనులు చేపట్టాలని భార్గవ అసోసియేషన్ కన్సల్టెంట్ దీక్షితులను ఆదేశించారు.

బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

సి బెళగల్: సి బెళగల్ మండల పరిధిలోని ఆర్లాగువంక సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పొలం పని ముగించుకొని బెళగ ల్‌కు వెళ్తున్న బాలయ్య అనే రైతును ఎదురుగా బైక్‌పై వేగంగా వచ్చిన రాజు అనే వ్యక్తి ఢీ కొట్టాడు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఇద్దరినీ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద ఘటనపై ఏఎస్ఐ రాధాకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వర్షంకోసం యాగం

కర్నూలు(సి.క్యాంప్): రాష్ట్రంలో ఎర్పడ్డ వర్షాభావ పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు వరుణయాగం నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు తెలిపారు. నగరంలోని సంకల్‌బాగ్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం 231 మంది రుత్వికులతో వరుణయాగం నిర్వహించారు. 11 మంది రుత్వికులు నీటిలో ఉండి వరుణ జపం నీరాటుపర్యపారాణం బుష్యశృంగ, మహాముని జపం, వరుణహోమం, రుద్రహోమం, గృహస్పతి హోమం నిర్వహించారు. ఆదివారం రుద్రవపారాయణం, రుద్ర హోమం, వరుణ హోమం, బుష్యశృంగ మహాముని విశిష్ట ఆరాధన పూర్వక నిమజ్జనం, పరిహార దేవత హోమం, పూర్ణాహుతిహోమం నిర్వహణ అనంతరం శివపార్వతీ కళ్యాణం జరుపబడునని నిర్వాహకులు తెలిపారు. వరుణయాగంలో పురజనులందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు హెచ్‌కె మనోహర్‌రావు, మధుసూదన్‌శర్మ, దత్తత్రేయశర్మ, పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ సుబ్బారావు, హెచ్‌కె రాజశేఖర్, సముద్రాల శ్రీధర్ పాల్గొన్నారు.



వరుణయాగంలో పాల్గొన్న బ్రాహ్మణులు

మట్టి గణపతిని ప్రతిష్ఠించండి: శివసేన

కర్నూలు(న్యూసిటీ/సీ క్యాంప్): మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని పరిరక్షించాలని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు విన్నవించారు. నగరంలో వివిధ ప్రాంతాలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలను శనివారం పరిశీలించారు. ఈ తరహా విగ్రహాలతో కాలుష్యం పెరుగుతుందని అన్నారు. ప్రజలు మట్టివినాయక విగ్రహాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శ్రీకాంత్, పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, నాయకులు విశ్వనాథ్ నాయుడు, పవన్, ఆనంద్, కిరణ్ సింగ్, నాగరాజు, రంజిత్, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహలను పరిశీలిస్తున్న శివసేన నాయకులు

పర్యావరణ అనుకూల పండుగ జరుపుకోండి..

సహజ సిద్ధమైన రంగులతో చేసిన మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పండుగ జరుపుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి జోనల్ అధికారి రాజేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహ ప్రచారం పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గించాలని కోరారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వల్ల ఊపిరితిత్తులు, చర్మ, రక్త, కంటి సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి ప్రసాదరావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మునిప్రసాద్, సైంటిఫిక్ అధికారి సుధాకర్, సీనియర్ సైంటిస్ట్ అచ్యుతరామయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న అధికారులు

పెద్దాసుపత్రిలో వనం.. మనం



మొక్కలకు నీరు పోస్తున్న కమిషనర్

కర్నూలు(హాస్పిటల్): ప్రభుత్వాసుపత్రిలో వనం - మనం కార్యక్రమం కింద శనివారం అధికారులు చెట్లు నాటారు. ఆసుపత్రి వెనుకభాగంలో ఉన్న మానసిక వ్యాధుల విభాగం వద్ద ప్రిన్సిపాల్ రామప్రసాద్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మొక్కలు నాటారు. ఆసుపత్రి ఆవరణలో 110 మొక్కలు నాటినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. మరో 100 మొక్కలను పీజీ హాస్టల్ ఆవరణలో త్వరలో నాటుతామని తెలిపారు. ఆసుపత్రిలో పచ్చదనానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. మొక్కల ఎదుగుదల, రక్షణ కోసం ట్రీ గార్డ్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో శ్రీరాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహులు, రంగనాథ్, ఆసుపత్రి మేనేజర్ భానుకుమార్ పాల్గొన్నారు.

తప్పుదోవ పట్టిస్తున్నారు

'ప్రగతి' మాజీ సీఈవో చాంద్ బాషా

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ భవిష్యత్తు జిల్లా కో-ఆపరేటివ్ అధికారి (డీసీవో) సుబ్బారావు చేతు ల్లోనే ఉందని సంఘం మాజీ సీఈవో చాంద్‌బాషా తెలి పారు. శనివారం మయూరి హోమ్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చాంద్‌బాషా మాట్లాడుతూ సంఘం సభ్యులను తప్పుదోవ పట్టించేందుకు సీఈవో షకీలా ధర్నాకు సిద్ధమయ్యారని ఆరోపించారు. గతంలో తన మీద రూ.3.30 కోట్ల అవినీతి చేశా రని, ఈ అంశంపై డీసీవో సుబ్బారావు కేవలం 10 నిమి షాల్లోనే విచారణ ముగించి తనను దోషిగా ప్రకటించారని, విచారణ నివేదిక కాపీని తనకు ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలపై నిజాలు నిగ్గుతేల్చేందుకు సర్వసభ్య సమావేశం నిర్వహిం చాలని గతంలోనే డీసీవోను కోరినా పట్టించుకోలేదని ఆరోపించారు. డైరెక్టర్ల పదవీకాలం ముగిసినా ఎలా కొనసాగుతారని విమర్శించారు. సమావేశం ఏర్పాటు చేస్తే వారి బండారం బయటపడుతుందని సీఈవో, డైరెక్టర్లు భయపడుతున్నారని అన్నారు. తనకు అన్యాయం జరిగితే తన కుటుంబ సభ్యులతో కలిసి నిరాహార దీక్షకు దిగుతానని అన్నారు.

టెండర్లు రద్దుచేయాలి: ఏఐటీయూసీ



చలో విజయవాడ పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు(కార్పొరేషన్): కాంట్రాక్ట్ కార్మికులకు గొడ్డలి పెట్టులాంటి జీవో నెంబరు 279 కింద పిలిచిన టెండర్లు రద్దుచేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శ మునెప్ప, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి కోరారు. ఈ నెల 22న చేపట్టనున్న చలో విజయవాడ పోస్టర్లు వారు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల నైపుణ్యాన్ని బట్టి జీతాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలనీ, 010 పద్దు ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

సామాజిక సేవతో ఆనందం..



శరణాలయంలో చిన్నారులతో ఫొటోగ్రాఫర్లు

కర్నూలు (కల్చరల్): సామాజిక సేవల్లో ఆనందం, సంతృప్తి ఉంటుందని జూమన్ డీజీ ప్రెస్ నిర్వాహకులు హర్ష, విష్ణు పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సంస్థ అధినేత రమేశ్ సూచన మేరకు సంతోశ్ నగర్‌లోని కీర్తన అనాథ శరణాలయంలో బియ్యం, కందిపప్పు, నూనె తదితర నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏటా ఒక సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

గుర్తింపు రద్దుచేయండి: బీజేవైఎం

కర్నూలు(ఎడ్యుకేషన్): నగరంలోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్సియల్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. పదో తరగతి విద్యార్థిని ప్రీతిబాయిది ఆత్మహత్య కాదని, పాఠశాల యాజమాన్యమే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిందని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథ్, నగర అధ్యక్షుడు భరత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. విద్యార్థి చావుకు కారణమైన పాఠశాల యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

హజ్‌యాత్ర పవిత్రమైనది: సలీం

కర్నూలు(న్యూసిటీ): ముస్లింలకు హజ్‌యాత్ర ఎంతో పవిత్రమైనదని, జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్రకు వెళ్లాలని జిల్లా హజ్ కమిటీ కార్యదర్శి నాయబ్ సలీం సూచించారు. న్యూ ఆల్-హర్‌మైన్ హజ్ ఉమ్రా గ్రూప్ ఆధ్వర్యంలో హజ్‌కు వెళ్లే 50 మంది యాత్రికులకు స్థానిక భాగ్యనగర్‌లోని గ్రూప్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సలీం యాత్రికులకు పలు సూచనాలు చేశారు. దాదాపు 35 రోజుల పాటు హజ్‌యాత్ర కొనసాగుతుందని, అక్కడ ఏ విధంగా ఉండాలో వివరించారు. ఈ నెల 25వ తేదీన సాయంత్రం 5 గంటలకు షంషాబాద్ ఎయిర్‌పోర్టులో హజ్‌కు విమానం బయలుదేరుతుందని గ్రూప్ అధినేత ఆసిఫ్ తెలిపారు. యాత్రికులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, యాత్రికులు పాల్గొన్నారు.



హజ్‌యాత్రికులకు ఉచిత సూట్‌కేసు అందజేస్తున్న సలీం



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథరెడ్డి

కమిషనర్ గారూ.. ఎప్పుడు నిర్మూలిస్తారు..?

● జనావాసాల మధ్య పందుల గుంపులు

● కావలి ఘటనతో జనం భయభ్రాంతులు



నగర పాలక సిబ్బంది ఇలా పోషిస్తున్నారు..





ఈ నెల 9న కమిషనర్ హెచ్చరిక ఇలా..

పందుల సంచారం ఇన్నాళ్లూ ఆరోగ్య సమస్య. ఇకపై అది భద్రత సమస్య కూడా. కావలి ఘటనతో ప్రజలు పందులను చూస్తే భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు పందులు వృద్ధురాలిపై విచక్షణా రహితంగా చేసిన దాడిని తలచుకుని వణికిపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో పందులు జనావాసాల మధ్య విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వీటిద్వారా రోగాలు ప్రబలుతున్నాయి. ప్రజారోగ్యానికి హాని కరంగా మారిన పందులను మట్టు బెట్టాలని సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా అమలుకావడం లేదు. పందుల కాపరులకు అవగాహన కల్పించి.. వాటిని జనావాసాలకు దూరంగా పెంచుకునే ఏర్పాట్లు కల్పించొచ్చు. ఆ దిశగా అప్పు డప్పుడు వస్తున్న ప్రకటనలు, తూతూ మంత్రపు సమావేశాలు తప్ప కార్యాచరణ అమలు కావడం లేదు. కర్నూలు నగరపాలక సంస్థ అధికారులు ఈ నెల 9న పందుల కాపరులతో సమావేశం నిర్వహించారు. మూడు రోజుల గడువు ఇచ్చారు. ఆ తరువాత పందులు కనిపిస్తే చంపేస్తామని హెచ్చరించారు. కానీ.. 10 రోజులు గడిచినా పందులను తరలించిందీ లేదు, చంపిందీ లేదు. మురుగు నీటి కాలువల్లో ఆహార పదార్థాలు పడేయడం, కార్పొరేషన్ సిబ్బంది సేకరించిన చెత్తను ఎక్కడబడితే అక్కడ పడేయడం కారణంగా పందుల సంచారం ఎక్కువైంది. అధికారులు ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

– కర్నూలు(కార్పొరేషన్)



మురుగు నీటి కాల్వల్లో పందుల విహారం..

నోటు పుస్తకాలు పంపిణీ

కర్నూలు (కల్చరల్): కర్నూలు మండల పరిధిలోని పడిదెంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల్లో శనివారం మిడుతూరు మండలానికి చెందిన సదాసేవ రూరల్ ఎడ్యుకేషన్, డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ గౌరవాధ్యక్షుడు దామోదరం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పోతుల శేఖర్ మాట్లాడారు. పేద పిల్లలకు, అనాథలకు తమవంతు సాయంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్, ఉపాధ్యాయలు దేవప్రకాశ్, నాగ చౌడయ్య, పద్మశ్రీ, వీణారాణి, సంస్థ సభ్యుడు సభ్యుడు బండారి రాముడు పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గూడూరు: కె.నాగలాపురం పోలీసుస్టేషన్ పరిధిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరికి గాయాలు అయినట్లు ఏఎస్‌ఐ ఓబులేసు తెలిపారు. హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన హనుమంతు, మరో వ్యక్తి ఉల్లిగడ్డలను ట్రాక్టర్‌లో కర్నూలు మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారు. కె.నాగలాపురం సమీపంలో ఉల్లిగడ్డల సంచులు జారిపోతుండటంతో వాటిని సర్దుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సమయంలో వెనుకవైపు నుంచి వస్తున్న లారీ ట్రాక్టర్‌ను ఢీకొంది. దీంతో ట్రాక్టర్‌పైన ఉన్న హనుమంతు, మరో వ్యక్తి గాయపడ్డారు. వీరిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కరాటేలో కేశవరెడ్డి విద్యార్థుల ప్రతిభ

కర్నూలు(స్పోర్ట్స్): ఇటీవల నగరంలో జరిగిన జిల్లాస్థాయి కరాటే పోటీలో పీఆర్ కాలనీ కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అఖిల్ భరత్, దిల్ నవాజ్, వేదకృష్ణ, శ్రీదాస్, మహేష్, విష్ణు, చారుకేష్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.భరత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ కె.మల్లికార్జున విజేతలను శనివారం అభినందించారు. అలాగే ఈ నెల 20న మంగళగిరిలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చాలనీ వారు ఆకాక్షించారు.



క్రీడాకారులతో అతిథులు

పర్యావరణ హితం మన బాధ్యత

● ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ చాలక్ రఘురామయ్య

కర్నూలు (కల్చరల్): గణేశ్ నవరాత్రి మహోత్సవాల నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ సంఘ్ చాలక్ రఘురామయ్య పిలుపునిచ్చారు. కేసీ కెనాల్ ఘాట్ సమీపంలోని వినాయక మందిరంలో శనివారం కేంద్ర సమితి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు హైందవ సంస్కృతిలో ఒక భాగమని, ప్రతి హిందువూ ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ప్రతి ఏటా పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని పర్యావరణ హితంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మట్టి వినాయకులను ప్రోత్సహించాలని కోరారు. గణేశ్ ఉత్సవ మండళ్లు భారీ విగ్రహాలకు బదులుగా చిన్న విగ్రహాలనే మంటపాల్లో ప్రతిష్ఠించాలని, వర్షాభావ పరిస్థితులను, నీటిసమస్యను దృష్టిలో పెట్టుకొని ఉత్సవాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చైనా భారత్‌పై కాలుదువ్వుతోందని, దేశంలో చైనా వస్తువులను బహిష్కరించడం ద్వారా బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. జిల్లాలో చైనా వస్తువుల బహిష్కరణ ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకుపోవాలని సూచించారు. ఈనెల 25న ఆరంభమయ్యే నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, సెప్టెంబర్ 2న నిర్వహించే గణేశ్ విగ్రహాల నిమజ్జన మహోత్సవాలపై కార్యవర్గ సభ్యులు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, సమన్వయ కార్యదర్శి డాక్టర్ ఎం.నాగఫణి శాస్త్రి, కోశాధికారి సందడి సుదాకర్, నగర కార్యాధ్యక్షుడు కె.కృష్ణన్న, నగర సంఘటన కార్యదర్శి కాళింగి నరసింహ వర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రఘురామయ్య

బాడ్మింటన్ విజేత నితీష్ భట్

కర్నూలు(స్పోర్ట్స్): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి షటిల్ బాడ్మింటన్ సింగిల్స్ (అండర్-13)లో కర్నూలుకు చెందిన నితీష్‌భట్ విజేతగా నిలిచి బాడ్మింటన్ టైటిల్ కైవసం చేసుకున్నాడు. రాజమండ్రి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నితీష్‌భట్ పశ్చిమగోదావరికి చెందిన నందివర్ధన్‌పై 21-13, 21-14 పాయింట్ల వరుస సెట్లలో విజయం సాధించాడు. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విజేతకు కప్, జ్ఞాపిక అందజేశారు. అలాగే డబుల్స్ షటిల్ బాడ్మింటన్‌లో నితీష్‌భట్ రన్నరప్ సాధించాడు. వచ్చే నెల నెల్యూర్‌లో జరిగే జాతీయ స్థాయి బాడ్మింటన్‌కు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా బాడ్మింటన్ సంఘం చైర్మన్ టీజీ భరత్ విజేతకు అభినందనలు తెలిపారు.



నితీష్‌భట్‌కు కప్పు అందజేస్తున్న మంత్రి కొల్లు

ఘనంగా లక్ష్మీమాధవస్వామి పల్లకీ ఉత్సవం

కోడుమూరు(రూరల్): మండలంలోని గోరంట్లలో లక్ష్మీ మాధవస్వామి పల్లకీ ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది. శ్రావణమాసంలో జరుగుతున్న సంప్రదాయం ప్రకారం ఆఖరి శనివారం రోజున శ్రీదేవి, భూదేవి సహిత మాధవస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి సమీపంలో ఉన్న కొండ దగ్గర పూజలు నిర్వహిస్తారు. అనంతరం గ్రామంలో గ్రామోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శోభ, అటెండర్ మురళి, అర్చకులు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోండి

ఏపీఎం శ్రీనివాసగౌడ్


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శ్రీనివాసగౌడ్

గూడూరు: పశుగ్రాస క్షేత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం శ్రీనివాస గౌడ్ కోరారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పశుగ్రాస క్షేత్రాలపై అవగాహన నిర్వహించారు. ప్రభుత్వం పశుగ్రాస సమస్యను పరిష్కరించేందుకు పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. చాలా గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. దీనివల్ల పశువులకు మేత లభించడంతో పాటు రైతులకు పశుగ్రాసాన్ని ఇతర రైతులకు అమ్ముకునేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే ప్రకృతి సౌందర్యం

కాల్వబుగ్గ చైర్మన్ సుధాకర్


మొక్కలు నాటుతున్న ఆలయ చైర్మన్, ఈవో

ఓర్వకల్లు: మొక్కల పెంపకంతోనే ప్రకృతి సౌందర్యం లభిస్తుందని కాల్వబుగ్గ చైర్మన్ సుధాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ప్రాంగణంలో ఈవో రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆలయ ప్రాంగణం కోనేరు ఎదురుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి ని పరిరక్షించాల్సిన బాధ్యత ఆలయ సిబ్బందిదేనన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. అనంతరం ఈవో కార్యాలయం ఎదురుగా చైర్మన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు శివుడికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో హుసేనాపురం సర్పంచ్ చిన్న అయ్యన్న, ఆలయ అర్చకులు కళ్లే లక్ష్మీనారాయణశర్మ, నరసింహశర్మ, ఆలయ ధర్మకర్తలు వడ్డెరాముడు, రమేష్‌బాబు, రామమద్దిలేటి, సత్యనారాయణ, సంజీవ, కోదండరామిరెడ్డి, వెంకటరాముడు, గ్రామ నాయకులు రామగోవిందు, నారాయణ, నాగశేషులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఫొటోగ్రాఫర్లు


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

కోడుమూరు(రూరల్): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల ఫొటో గ్రాఫర్లు కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. పట్టణంలోని రాముల వారి దేవాలయంలో ఫొటోగ్రాఫర్లు సమావేశమై కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీగా తరలివెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ రమేష్‌నాయుడును సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లందరూ ఐక్యమత్యంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆచారి, కలాం, దత్తు, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు పాఠ్యపుస్తకాల పంపిణీ


అంగన్‌వాడీ టీచర్లకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న కమిషనర్

గూడూరు: గూడూరు నగర పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లకు కమిషనర్ నయూమ్ అహమ్మద్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. శనివారం నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ పరిధిలో ఉన్న 18 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇంగ్లీష్ మీడియానికి సంబంధించి పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్న చిన్నారులకు ఆంగ్ల విద్యను అందించేందుకు అవసరమైన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు కమిషనర్ నయూమ్ అహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళ్యాణిబాయ్, మాజీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్ రాజు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పత్తిపంటను నమిలేస్తున్న గులాబి పురుగు

ఆందోళనలో రైతులు ● తక్షణమే సస్యరక్షణ చర్యలు చేపట్టండి: ఏవో మధుమతి


ఓర్వకల్లులో పత్తిపంటను పరిశీలిస్తున్న ఏవో మధుమతి

ఓర్వకల్లు: పత్తి పంటకు గులాబి పురుగు నమిలేస్తోంది. ఈ పురుగు ఉధృతి పెరిగింది. పూత నేలపాలు కావడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. ఓర్వకల్లు మండలంలో 2,500 ఎకరాల్లో బీటీ పత్తిని రైతులు సాగు చేశారు. ఈ పురుగుతో చెట్టుకు ఉన్న పూతరాలి నేలపాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం ఓర్వకల్లులోని రైతు సుంకన్న సాగుచేసిన పత్తిపంటను ఏవో మధుమతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఎకరా పత్తి పంటలో గులాబి పురుగును అరికట్టేందుకు నాలుగు నుంచి 8 వరకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేస్తే మగ పురుగులు వచ్చి బుట్టలో పడతాయన్నారు. దీంతో పురుగు తీవ్రతను గమనించి పంటపై పిచికారీ చేయాలన్నారు. రైతులు తప్పనిసరిగా లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు చీడపీడలు, పురుగు ఉధృతిని గమనించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీఈవో సంజీవ, రైతులు పాల్గొన్నారు.

నేడు కాల్వబుగ్గ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఓర్వకల్లు: మండల పరిధిలోని కాల్వబుగ్గ ఏపీఆర్ గురుకుల పాఠశాలలో ఆదివారం ఆకర్ష్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం, వేడుకలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కిరణ్‌కుమార్, దాసన్న, శాంతికిరణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు దేశ విదేశాల్లో పలు రంగాల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో స్థిరపడి సేవలందిస్తున్నారన్నారు. వీరందరినీ ఒక వేదికపైకి తీసుక రావడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో పూర్వవిద్యార్థుల సమ్మేళం నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వివరాలకు 9901984002, 9966550862 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

పాఠశాలలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో, ఎంఈవో

కోడుమూరు(రూరల్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందజేసిన దుస్తులను శనివారం పంపిణీ చేశారు. ఎంపీడీవో ఆదయ్య, ఎంఈవో అనంతయ్య ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శనివారం మండల విద్యావనరుల భవనంలో 48 ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు చేరుకొని పాఠశాలలకు తగినన్ని దుస్తులను తీసుకెళ్లారు. సుమారు 3,194 మంది బాలురు 3,397 మంది బాలికలకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు దుస్తులను అందజేసినట్లు ఎంఈవో తెలిపారు.

పొలం బడి రైతుకు వరం: జేడీఏ


మాట్లాడుతున్న జేడీఏ ఉమామహేశ్వరమ్మ

కోడుమూరు(రూరల్): పొలం బడి కార్యక్రమం రైతుకు వరంలాంటిదని జేడీఏ ఉమామహేశ్వరమ్మ అన్నారు. మండలంలోని చిల్లబండలో వ్యవసాయ శాఖ, నాబార్డ్, అపార్డ్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రైతు లక్ష్మీకాంతరెడ్డి పొలంలో వేసిన వేరుశనగ పంటకు అంతర పంటగా కంది, ఎర పంటలుగా ఆముదం, పొద్దుతిరుగుడు సాగు చేయించినట్లు వ్యవసాయాధికారి అక్బర్‌బాషా ఆమెకు వివరించారు. నాబార్డ్ ఏజీఎం నాగేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలో ఇంకించుకోవాలని తెలిపారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నరసింహులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో స్వల్ప కాలిక పంటల వైపు మొగ్గు చూపాలని, ఎరువులు విచక్షణా రహితంగా వాడకూడదని హితవు పలికారు. పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగలో దిగుబడి పెంచుకునేందుకు జిప్సం ఎకరాకు 200 కిలోలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అపార్డ్ అధికారులు తిరుపతిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఏఈవో జయమ్మ, ఎంపీఈవో విశాలాక్షి, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించండి'


కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

సి.బెళగల్: పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీడీవో సిద్ధలింగ మూర్తి ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని పోలకల్, ఎనగండ్ల గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, మురుగుకాల్వలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. తాగునీరు, వీధి దీపాలపై సర్పంచ్‌లకు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

భూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి: తహసీల్దార్


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శివశంకర్ నాయక్

గూడూరు: మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో రైతుల నుంచి వచ్చిన భూ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్ ఆదేశించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యల పరిష్కారంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో 318 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయని, అందులో ఇప్పటి వరకు 53 మాత్రమే ఆన్‌లైన్‌లో పరిష్కారం చూపారని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో ఎక్కించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఆర్ఐ రామలక్ష్మి, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వోలు తిమ్మన్న, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కౌతాళం: మండలంలోని అయా గ్రామాల్లో శ్రావణమాసం చివరి శనివారం ఆంజనేయస్వామికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌతాళం, బుడమలదొడ్డి, ఎరిగేరి, కుంతనహాల్ తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ఆంజనేయస్వామికి అర్చకులు పూజలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి రథోత్సవం, పల్లకి సేవలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

పారిశుధ్య కార్మిక కాలనీలో కంపు

- కాలనీలోకి వస్తున్న మఠం క్వార్టర్స్ మురుగు నీరు
- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని మఠం అధికారులు



ఇళ్ల ముందు నిలిచిన మురుగు నీరు

మంత్రాలయం: రాఘవేంద్ర నగర్‌లో ఉన్న పారిశుధ్య కార్మిక కాలనీ కంపుకోడుతోంది. మఠానికి చెందిన క్వార్టర్స్ నుంచి మురుగు నీరు కాలనీలోకి రావడంతో అక్కడ దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. మఠానికి చెందిన క్వార్టర్స్‌కు సంబంధించిన మురుగునీరు పైపులైన్ డ్రైనేజీలకు అనుసంధానం చేశారు. అయితే ఇటీవల ఆ పైపులు పగిలిపోవడంతో డ్రైనేజీ నీరంతా పారిశుధ్య కార్మిక కాలనీలోకి వస్తోంది. దీంతో కాలనీలో దోమలు వ్యాప్తి చెంది కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారు. మఠం అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మఠం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోగాలు ప్రబలుతున్నాయి



కాలనీలో మఠం క్వార్టర్స్‌కు చెందిన మురుగునీరు మా కాలనీలోకి రావడంతో ఇళ్ల ముందు దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారు. పందులు, దోమలు విచ్చలవిడిగా సంచరిస్తుండటంతో నిద్ర లేకుండా ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలి.

- ఏలీశమ్మ, కాలనీ వాసి, మంత్రాలయం

పట్టించుకోవడం లేదు



మా కాలనీలో మఠం క్వార్టర్స్ మురుగు నీరు ప్రవహిస్తోందని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. దీంతో చిన్నారులు, వృద్ధులు కాలనీలో తిరిగేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు పైపులైన్లకు మరమ్మతులు చేపట్టాలి.

- ప్రేమమ్మ, కాలనీ వాసి, మంత్రాలయం

వైభవంగా తిమ్మప్ప స్వామికి పూజలు



తిమ్మప్ప కొండపై భోజనం చేస్తున్న భక్తులు

కోసిగి: వరుణుడు కరుణించాలని కోరుతూ కోసిగిలో కొండపై వెలసిన తిమ్మప్ప స్వామికి శనివారం భక్తులు పూజలు చేశారు. చింతలగేని వీధికి చెందిన పెద్దలు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు కొండపై భజనలు నిర్వహించారు. గ్రామంలోని అన్ని దేవతా మూర్తులకు జలాభిషేకం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు కొండపైన అన్నదానం చేశారు.

'వినాయక చవితి వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు'

పెద్దకడుబూరు: వినాయక చవితి వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్‌ఐ శివాంజిల్ హెచ్చరించారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల వినాయక మండలి సభ్యులకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. గ్రామంలో నాటుసారా, బెల్టుషాపులు నిర్వహించినట్లైతే 9491030530కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈసమావేశంలో ఏఎస్‌ఐ లక్ష్మీనారాయణ, సి బ్బంది ప్రాణేశ్వరరావు, రఘు, స్వామి, నాగేంద్ర, శంకర్‌రెడ్డి, ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

నదితీరంలో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

కౌతాళం: మండలంలోని ఉరుకుందలో వెలసిన ఈరన్నస్వామి పల్లకి మహోత్సవం సోమవారం వైభవంగా జరగనుంది. ఆ రోజు మేళతాళాల నడుమ స్వామి పల్లకి ఉరుకుంద నుంచి బయల్దేరి చిరుతపల్లి, మల్లనహట్టి, కరణి, తిప్పాలదొడ్డి గ్రామీల మీదుగా కోసిగి మండలం కందుకూరు కు చేరుకుంటోంది. కందుకూరు వద్ద తుంగభద్ర నది జలాలతో స్వామికి అభిషేకాలు చేసి పూజలు చేస్తారు. దీంతో నదితీరంలో ఏర్పాట్లను ఆలయ ఈవో మల్లికార్జున ప్రసాద్, ఎస్‌ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ వేడుకలకు నది అవతల నుంచి కర్ణాటక భక్తులు కూడా హాజరవుతారు. వారి వెంట పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, పాలక మండలి సభ్యుడు కోట్రేష్‌గౌడ్ ఉన్నారు.

'కోసిగిని కరువు మండలంగా ప్రకటించాలి'

కోసిగి: కోసిగిని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం నాయకులు లింగన్న, నీలకంఠప్ప, మోహన్ డిమాండ్ చేశారు. శనివారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఖరీఫ్‌లో వర్షాలు లేక రైతులు వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, బ్యాంకుల్లో అప్పులు అధికమై రైతులు వలస బాట పడుతున్నారన్నారు. వ్యవసాయ అధికారులు పంటలపై సర్వే చేసి కోసిగిని కరువు మండలంగా ప్రకటించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

తుంగభద్ర జలాలతో సాయిబాబాకు పూజలు

కోసిగి: శ్రావణమాసం సందర్భంగా కోసిగిలో వెలసిన సాయిబాబాకు భక్తులు తుంగభద్ర నది జలాలతో శనివారం అభిషేకం చేశారు. అమవాస్య పురస్కరించుకొని సాయిబాబా దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు జరుగుతున్నట్లు సాయి సేవకుడు రమేష్ తెలిపారు. తుంగభద్ర నదికి వెళ్లి జలాలను తీసుకొచ్చి ఆలయంలో పూజలు చేశారు.

'తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి'

గోనెగండ్ల: హంద్రీ పరిసర గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య అన్నారు. శనివారం హంద్రీ..హతవీధీ' అనే కథనం ఆంధ్రజ్యోతిలో ప్రచురించింది. దీనికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. హంద్రీ గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీటి సమస్య తీవ్రమైంది. దీంతో అయా గ్రామాల్లో తా గునీటి సమస్యను పరిష్కరించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వేముగోడులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, మాజీ ఎంపీపీ కెవీ కృష్ణారెడ్డితో మాట్లాడి బోర్లకు ప్రత్యేక విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

శ్రీమఠంలో వైభవంగా ద్వాదశి వేడుకలు



పల్లకిలో ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో శనివారం ద్వాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే రాఘవేంద్రస్వామి బృందావనానికి నిర్మల్య విసర్జన, సుప్రభాత సేవా, పంచమృతాభిషేకం తదితర పూజలు స్వర్ణ కవచాలు, పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో ఆలంకరించారు. స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనం నుంచి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. ప్రహ్లాదరాయలకు కనకాభిషేకం, పాదపూజ పూజ చేశారు. మూలరాములకు పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేశారు.

రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లాదరాయలను స్వర్ణ, రజిత, గజ, చెక్క రథాలపై అధిష్ఠించి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. భక్తులకు ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి పీఠాధిపతి ఆశీర్వదించారు.

నేడు ఏకధాటిగా భక్తి గీతాలాపన



మాట్లాడుతున్న మఠం మేనేజరు శ్రీనివాసరావు

మంత్రాలయం: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో ఆదివారం గురు సార్వభౌమ దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో 2500 మంది భజన మండలి వారిచే ఏకధాటిగా ఆంజనేయస్వామి 108 భక్తి గీతాలాపన చేయనున్నట్లు మఠం మేనేజరు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. గతంలో ఆరుగంటల పాటు తెలుగులో భక్తి గీతాలను ఆలపిస్తూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డును సాధించారన్నారు. అందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈసమావేశంలో దాస సాహిత్య ప్రాజెక్టు గౌరవ సలహాదారు అప్పన్న ఆచార్, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, సులాది అనుమేష్ ఆచార్, నారాయణ ఆచార్ పాల్గొన్నారు.

కామన్‌దొడ్డిలో చోరీ



దొంగలు పగలకొట్టిన సూటు కేసు

కోసిగి రూరల్: మండలంలోని కామన్‌దొడ్డి గ్రామంలో శనివారం ఉదయం శాంతరాజు ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. శాంతరాజు గత ఐదు రోజుల నుంచి ఇంటికి తాళం వేసి తన భార్య ఊరికి వెళ్లారు. ఇదే అదునుగా దొంగలు శనివారం తెల్లవారుజామున దొంగతనం చేశారు. ఇంట్లో ఉన్న సూటుకేసును ఊరి బయట పగలగొట్టి అందులో ఉన్న రూ. 60 వేల నగదు, 28 తులాలు వెండి ఎత్తుకెళ్లారు. బాధితుడు భార్య సరోజమ్మ కోసిగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లింగాకర్షణ బుట్టలతో గులాబీ రంగు పురుగుకు చెక్: ఏవో



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

మంత్రాలయం రూరల్: పత్తి పొలంలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటుతో గులాబీ రంగు పురుగుకు చెక్ పెట్టవచ్చునని వ్యవసాయాధికారి శివశంకర్ అన్నారు. శనివారం మండలంలోని చిలకలడోణ, కల్లుదేవకుంట గ్రామంలో గూలాబీ రంగు పురుగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎంపీఈవోలు అరుంధతి, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

కోసిగి రూరల్: మండలంలోని వందగళ్లు, నేలకోసిగి, జుమ్మాలదిన్నె, గౌడుగల్లు గ్రామాల్లో గులాబీ రంగు పురుగు నివారణపై ఏవో గోపాల్ రైతులకు అవగాహన కల్పించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పొలంలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, వేపనూనె పిచికారి చేయడం వల్ల పురుగు నివారించవచ్చున్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో రఫి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఎన్నికల విధులకు వెళ్లే అధికారులకు రవాణ సౌకర్యం కల్పించాలి'

నందికొట్కూరు రూరల్: నంద్యాల ఉపఎన్నిక నిర్వహణ కోసం వెళ్లే వారికి రవాణ సౌకర్యం కల్పించాలని ఎన్నికల సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. జిల్లాలోని 10మండలాల నుంచి 4వేల మందిని నియమించారని తెలిపారు. కర్నూలు, గూడూరు, కోడుమూరు, ఓర్వకల్లు, నందికొట్కూరు, ఆత్మకూరు, వెలుగోడు మండలాల్లోని ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులను ఉప ఎన్నికల కోసం నియమించారన్నారు. కర్నూలు నుంచి ఆర్టీసీ బస్సుల్లో వెళ్లడానికి కష్టంగా ఉందని, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రవాణ సౌకర్యం కల్పించాలని కోరారు.

కురిసిన వర్షం.. పంటలకు ఊపిరి

నందికొట్కూరు రూరల్: మండలంలో నెలరోజుల తరువాత శుక్రవారం రాత్రి ఒక మోస్తరు వర్షం కురిసింది. ఎండుతున్న పంటలకు కొంత ఊపిరి పోసింది. నందికొ ట్కూరు వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో అధిక విస్తీర్ణంలో మొక్కజొన్న, మినుము, కంది పంటలను సాగు చేశారు. వర్షాలు కురవక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. కొంతమంది రైతులు కంకి దశలో ఉన్న పంటలను పశుగ్రాసం కోసం అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం కురిసిన వర్షంతో పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. నందికొట్కూరు మండలంలో 40మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. పగిడ్యాల మండలంలో 19.4మి.మీ, మిడుతూరులో 9.4మి.మీ, జూపాడుబంగ్లా మండలంలో 26మి.మీ వర్షం కురిసింది.


నందికొట్కూరులో మొక్కజొన్న పొలంలో నిలిచిన నీరు


జూపాడుబంగ్లాలో కురుస్తున్న వర్షం

జూపాడుబంగ్లాలో..

జూపాడుబంగ్లా మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి వర్షం పడడంతో పం టలకు ఊరట నిచ్చింది. మండలంలో 2.6 సె.మీ. వర్షపాతం నమోదైంది. వర్షాధార భూముల్లో పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేక, బోర్లు, బావుల్లో నీరు అడుగంటి పంట లు ఎండిపోతున్న తరుణంలో వర్షం పడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంకులు

పట్టించుకోని అధికారులు
భయాందోళనలో గ్రామస్థులు

పగిడ్యాల: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నీటిని సరఫరా చేసేందుకు నిర్మించిన వాటర్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ట్యాంకుల నుంచి పెచ్చులూడి పడుతున్నా సంబంధితాధికారులు పట్టించుకోకపోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల సమావేశాల్లో ట్యాంకులకు మరమ్మతు చేపట్టాలని సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రతిపాదనలకే పరిమితమయ్యారు తప్ప పనులు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని సంకిరేణిపల్లె, గణపురం, ముచ్చుమర్రి, నెహ్రూనగర్, లక్ష్మాపురం, ప్రాతకోట, పగిడ్యాల గ్రామాల్లో కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. గణపురం, సంకిరేణిపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓహెచ్‌ఆర్ ట్యాంకుల చుట్టూ సిమెంట్ పెచ్చులు ఊడిపోవడంతోపాటు ఫిల్లర్లకు ఇనుప చువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. ట్యాంకులను శుభ్రం చేసేందుకు ఫిట్టర్లు కూడా ముందుకు రావడం లేదు. దీంతో ట్యాంకుల్లో పాచి పట్టిన నీటిని ఉపయోగించుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముచ్చుమర్రిలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఓహెచ్‌ఆర్ ట్యాంకుకు ఏర్పాటు చేసిన నిచ్చెన శిథిలావస్థకు చేరుకోవడంతో ట్యాంకును శుభ్రం చేసేందుకు ఇబ్బంది పడాల్సి వస్తోంది. లక్ష్మాపురం, ప్రాతకోట గ్రామాల్లోని ట్యాం కులు కూడ పెచ్చులూడిపోవడంతో ప్రమాదకరంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధితాధికారులు చర్యలు తీసుకుని శిథిలావస్థకు చేరుకున్న ట్యాంకులకు మరమ్మతు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఈవోఆర్డీ చంద్రశేఖర్‌ను వివరణ అడుగగా గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న ట్యాంకులకు మరమ్మతు చేపట్టేం దుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకునిపో యాం. గణపురం, సంకిరేణిపల్లె గ్రామాల్లో ట్యాంకులకు మరమ్మతు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేపడుతామన్నారు.


సంకిరేణిపల్లెలో పెచ్చులూడుతున్న ట్యాంకు


గణపురం గ్రామంలోని ట్యాంకు

ట్యాంకులను శుభ్రం చేయడం లేదు



గ్రామానికి నీటిని సరఫరా చేసే వాటర్ ట్యాంకుకు ఏర్పాటు చేసిన నిచ్చెన మర మ్మతుకు నోచుకోకపోవడంతో శుభ్రం చేయడం లేదు. దీంతో పాచి పట్టిన నీటిని వినియోగించుకోవాల్సి వస్తోంది. అధికారులు చర్యలు తీసుకుని శిథిలావస్థకు చేరుకున్న ట్యాంకులకు మరమ్మతు చేపట్టాలి.

\- స్వాములు, ముచ్చుమర్రి

బోరుగుంతలను పూడ్చిన రెవెన్యూ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పగిడ్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో బోరుబావు గుంతలను శనివారం తహసీ ల్దార్ కుమారస్వామి ఆధ్వర్యంలో పూడ్చి వేశారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో మృత్యు కుహరాలు అన్న శీర్షిక ప్రచురితమైంది. దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు పగిడ్యాల సమీపంలోని పొలంలో ఉన్న బోరుగుంతను తహసీల్దార్ కుమారస్వామి దగ్గరుండి పూడ్చి వేశారు. అలాగే లక్ష్మాపురం, ప్రాతకోట, ముచ్చుమర్రి, నెహ్రూనగర్ గ్రామాల్లో వీఆర్వోల ఆధ్వర్యంలో ప్రమాదకరంగా ఉన్న బోరుగుంతలను పూడ్చి వేశారు.


పగిడ్యాలలో బోరుగుంతను పూడ్చి వేస్తున్న అధికారులు

'తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న పోస్టల్ ఎస్పీ సుబ్బారావు

నందికొట్కూరు టౌన్: తపాలా శాఖలో పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా తపాలా శాఖ ఎస్పీ కేవీ సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక నవనంది పాఠశాలలో నిర్వహించిన తపాలా శాఖ పథకాలు, అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖలో కొత్త పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆటల్‌పెన్షన్ యోజన, జీవన్‌జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, ఆర్డీ, ఎలక్ట్రానిక్ మని ఆర్డర్, ఇండియన్ పోస్టల్ ఆర్డర్, స్పీడ్‌పోస్టు ఇంటర్ నేషనల్ మనీ టాన్స్‌ఫర్, ఇంటి వద్దనే మనీ పొందు పథకాలు, ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి పథకాలు ఉన్నాయన్నారు. వీటి గురించి మీదగ్గరలో ఉన్న పోస్టాఫీసులో నేరుగా సంప్ర దించి తెలుసుకోవాలన్నారు.

అనంతరం పోస్టల్ పథకాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జీవరత్నం, మిమిక్రీ ఆర్టిస్ట్ ఖాదర్‌బాబు, పోస్టు మాస్టర్లు గిరిధర్‌రావు, అనూరాధ, ఐపీవో సర్వత్ కుమార్‌సింగ్, నవనంది శ్రీధర్ పాల్గొన్నారు.

'పని చేయని బోరు గుంతలు మూసి వేయాలి'

నందికొట్కూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలో పని చేయని బోరుగుంతలను సంబంధిత యజమానులు మూసి వేయాలని మున్సిపల్ కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బోరుగుం తలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరుగుంతల్లో చిన్న పిల్లలు పడే ప్రమాదం ఉన్నందున పని చేయని బోరుగుంతలను మూసి వేయాలన్నారు.

'22న మత్స్య సహకార సంఘం ఎన్నికలు'

జూపాడుబంగ్లా: పారుమంచాల గ్రామంలో 22న మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు మత్స్య అభివృద్ధి, ఎన్నికల అధికారి పక్కీరయ్య తెలిపారు. 22న ఉదయం 8నుంచి 10గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 10 నుంచి 11గంటల వరకు నామినేషన్ల పరిశీలన, 11 నుంచి 12 గంటల వరకు ఉపసంహరణ ఉం టుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి ఎన్నికలను మత్స్యసహకార సంఘంలో ఉన్న ఓటర్లతో చేతులు ఎత్తే పద్ధతి ద్వారా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఓటరు జాబితాలను గ్రామపంచాయతీ, మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు.

'జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి'

నందికొట్కూరు రూరల్: వర్షాభావంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి.షడ్రక్ డిమాండ్ చేశారు. సీపీఎం కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంటలు వర్షాలు లేక ఎండిపోయి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక కోసం మంత్రివర్గం, అధికార యంత్రాంగం ఇక్కడే మకాం వేసి కరువు పరిస్థితులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న రూ.60కోట్ల ఉపాధి బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, భాస్కరరెడ్డి, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

జూపాడుబంగ్లా: తర్తూరు గ్రామంలో శనివారం వర్షం కోసం పాతాళగంగ నీటితో పూజలు నిర్వహించారు. గ్రామస్థులు శ్రీశైలం నడిచి వెళ్లి పాతాళగంగ నీటిని తీసుకుని గ్రామానికి శనివారం ఉదయం చేరుకున్నారు. గ్రామస్థులు వారికి మేళతాళాలతో స్వాగతం పలికారు. ఊరేగింపుగా వెళ్లి శివాలయం, ఆంజనేయస్వామి, లక్ష్మీరంగనాథ స్వామి ఆలయాల్లో జలాభిషేకం చేశారు. ప్రతి ఏటా పాతాళగంగ నీటిని తెచ్చి పూజలు చేస్తున్నామని, వర్షాలు కురిసి పంటలు పండుతున్నాయని గ్రామస్థులు తెలిపారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నందికొట్కూరుటౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఫొటో, వీడియోగ్రాఫర్లు ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. లూయిస్ డాగ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ప్రకాష్, రాజేష్ మాట్లాడుతూ తరాలు మారినా జీవితంలో గుర్తుండి పోయేది చాయచిత్రం ఫొటో అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు భరత్, సయ్యద్, వెంకటరమణ, తారక్, రమణ, బాబు పాల్గొన్నారు.


లూయిస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఒక్క ఫొటో ద్వారా వంద పదాల అర్థం చెప్పవచ్చు: సీఎం

నంద్యాల (కల్చరల్): వంద పదాలు చెప్పలేని ఒకే ఒక భావాన్ని ఒక అద్భుతమైన ఫొటో ద్వారా చూపించగలమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నంద్యాలలో శనివారం ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ 178వ ఫొటోగ్రఫీ వేడుకల్లో సీఎం కేక్ కట్ చేసి మాట్లాడారు. జాతికి చరిత్ర గురించి చెప్పటం కంటే వాటిని ఫొటోల రూపంలో చూపిస్తే చాలా త్వరగా అర్థం చేసుకోగలరన్నారు. ఈ సందర్భంగా నంద్యాల అసోసియేషన్ ప్రతినిధులు, ఇళ్ల స్థలాలు, వడ్డీలేని రుణాలు కావాలని అడుగగా ప్రభుత్వం అర్హులైన నిరుపేద ఫొటోగ్రాఫర్లకు, సంబంధిత రంగంలోని కార్మికులకు కూడా తగిన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసు, కుమార్, వంశీ, సభ్యులు పాల్గొన్నారు.



చంద్రబాబుకు చిత్రపటం అందజేస్తున్న యూనియన్ నాయకులు

'ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయండి'

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు జేవీసీ ప్రసాద్, శ్యామ్‌సుందర్‌లాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావుకు ఆర్యవైశ్య హక్కుల సమితి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.


మంత్రికి వినతి అందజేస్తున్న ఆర్యవైశ్యులు

'మేము సైతం చంద్రబాబు వెంటే'

నంద్యాల రూరల్: నంద్యాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన రోడ్‌షోలో చిన్నారులు సైతం జెండా పట్టడం కనిపించింది. ఈ రోడ్‌షోకు వచ్చిన జనాన్ని, సీఎం చంద్రబాబు నాయుడిని చిన్నారులు ఆకట్టుకున్నారు. చంద్రబాబునాయుడు ఆ చిన్నారులను అభినందించారు. చిన్నారులు.. మీ తల్లిదండ్రులకు చెప్పి తెలుగుదేశానికి ఓటు వేయించండి అంటూ సీఎం సూచించారు.


అయ్యలూరులో టీడీపీ జెండాలు పట్టుకున్న చిన్నారులు

టీడీపీ గెలుపునకు వాల్మీకి జడ్పీటీసీల ప్రచారం

పాణ్యం: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం జిల్లాలోని వాల్మీకి జడ్పీటీసీలు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. గోస్పాడు మండలంలోని దీబగుంట్ల, గోస్పాడు గ్రామాల్లో వాల్మీకి ఓటర్లను కలిసి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. వాల్మీకుల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం రూ. 12 వందల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. వాల్మీకి యువత కోసం ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేశారన్నారు. బీసీల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం, నంద్యాల, కల్లూరు, బేతంచెర్ల, ఆస్పరి, ఆలూరు, సి.బెళగల్, దేవనకొండ జడ్పీటీసీలు నారాయణమ్మ, లక్ష్మీదేవి, వాల్మీకి సరస్వతి, పద్మావతి, బొజ్జమ్మ, రాంభీంనాయుడు, చంద్రశేఖర్, రామచంద్ర నాయుడు, వలసల రామకృష్ణ, రామాంజనేయులు, నాగశేషుడు, ఇసుకలపల్లె ఈశ్వర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.


దీబగుంట్లలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీలు

కాంగ్రెస్ పార్టీకి బీసీ సంఘాల మద్దతు

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు వివిధ బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. శనివారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ జనసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సూరజ్ హోటల్‌లో పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి సమక్షంలో సమావేశం నిర్వహించారు. బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కుల ఐక్య వేదిక, విద్యార్థి సమాఖ్య, బీసీ జనసభ, అఖిల భారత యాదవ సమాఖ్య, యాదవ యువసేన, ముస్లిం మైనార్టీ సమాఖ్య నాయకులు, పాల ఉత్పత్తిదారుల సంఘం వారు సమావేశానికి హాజరై కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. టీడీపీ, వైసీపీలకు ఉప ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. లక్ష్మీనరసింహయాదవ్ మాట్లాడుతూ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ విజయానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీనివాసులు, శివకృష్ణ, ముక్తార్‌బాషా, నాగేంద్రయాదవ్, బాలరాజు, సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


రఘువీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు

టీడీపీ విజయం ఖాయం

దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన 12వ వార్డులోని వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నూర్‌బాషా నర్సింగ్ హోంలో టీడీపీ ఎన్నికల కరపత్రాలను డాక్టర్ బాబన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే టీడీపీని గెలిపిస్తాయన్నారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధిని చూస్తూ కూడా వైసీపీ నేతలు కళ్లుండి గుడ్డివాళ్లలా మాట్లాడుతున్నారని చెప్పారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నూర్‌బాషా, గోల్డ్ మౌలాలి, ఉశేన్‌బాషా, డీడీజీ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బాబన్

'మాదిగలను మోసం చేసిన చంద్రబాబుకు బుద్ధి చెప్పండి'

గోస్పాడు: 2014 సార్వత్రిక ఎన్నికలో ఎస్సీ వర్గీకరణ చేసి పెద్ద మాదిగను అవుతానని చెప్పి మాట తప్పిన సీఎం చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఉప ఎన్నికలో మాదిగలు బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ తరపున ఎన్నికల బరిలో ఉన్న నరసింహులు మాదిగ తరుపున శనివారం జిల్లెల్ల, జూలేపల్లె, పసురుపాడు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మోసం చేయడం, అబద్ధాలు చెప్పడం నైజంగా పెట్టుకున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఎన్నికలు రాగానే అభివృద్ధి గుర్తొచ్చిందా: బొత్స

నంద్యాల టౌన్: సీఎం చంద్రబాబు నాయుడుకు ఎన్నికలు వస్తేనే నంద్యాల అభివృద్ధి గుర్తొచ్చిందా అని వైసీపీ నాయకుడు బొత్సా సత్యనారాయణ విమర్శించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికలో గెలువడానికి టీడీపీ అడ్డదారులు తొక్కుతోందని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడే విధంగా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్నారు. ఈ ఉప ఎన్నికలో టీడీపీ ఓడిపోతుందని సర్వేలు తెలుపుతున్నాయని, దీంతో సీఎం చంద్రబాబు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టణంలో వైసీపీ కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయడం శోచనీయమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నంద్యాలలో వైసీపీ గెలుస్తుందని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న బొత్సా

జిల్లెల్లలో శిల్పా ప్రచారం

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేయాలని ఆయన కుమార్తె శిల్పా, అల్లుడు అభిషేక్‌రెడ్డి, కోడలు నాగిని ప్రజలను కోరారు. నంద్యాల నియోజకవర్గంలో సొంత నిధులతో ప్రజా సేవ చేసే వారికి ఓటు వేయాలన్నారు. వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చిన్న నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


వైసీపీకి ఓటు వేయాలని అడుగుతున్న శిల్పా కుటుంబ సభ్యులు

సర్వేశ్వరరెడ్డి మంచి మిత్రుడు: సీఎం

నంద్యాల రూరల్: ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నంద్యాల మండలంలోని అయ్యలూరు మెట్ట గ్రామంలో జరిగిన రోడ్‌షోలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీ నాటి స్మృతులను నెమరువేసుకున్నారు. పీజీ చదివే సమయంలో తనకు ఈ గ్రామానికి చెందిన కీ.శే. సర్వేశ్వరరెడ్డి మంచి మిత్రుడని, ఒకే రూంలో ఉండి విద్యనభ్యసించామని, విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘాల ఎన్నికల్లో పాల్గొని ప్రచారం చేసేవాళ్లమని.. అప్పుడే తాము విజయాలు సాధించామని గుర్తు చేసుకున్నారు. తాను ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నా సర్వేశ్వరరెడ్డి ఏనాడు తన సాయం కోరలేదని, ఇవాళ మన మధ్య లేకపోవడం బాధగా ఉందని పేర్కొన్నారు.

రోడ్‌షోలో సమ్‌థింగ్ స్పెషల్స్

గడివేముల: నంద్యాల నియోజకవర్గంలో శనివారం చంద్రబాబునాయుడు నిర్వహించిన రోడ్‌షోలో నాయకులు చేసిన ప్రదర్శ నలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఆకర్షించిన బంగి అనంతయ్య వేషధారణ

కర్నూలు మాజీ మేయర్ బంగి అనం తయ్య వేషధారణ ప్రజలను ఆకట్టుకుంది. పసుపు రంగు దుస్తులు వేసుకుని పెద్దపెద్ద జెండాలతో బంగి అనంతయ్య చంద్రబాబును కలిశారు. అయ్యలూరు నుంచి అయ్యలూరు మెట్ట వరకు నడుచుకుంటూ వెళుతూ కార్యకర్తలను ఉత్సాహ పరిచారు.

ప్లకార్డులు, సీఎం కటౌట్‌లతో ఆకట్టుకున్న ఏవీ

ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి అనుచరులు సీఎం కటౌట్‌లు, ప్లకార్డులతో ఆకట్టుకున్నారు. నంద్యాలను అభివృద్ధి చేసిన సీఎంకు ధన్యవాదాలు. చంద్రబాబు వెంటే మేము. చంద్రబాబు అడుగులు.. అభివృద్ధికి బాటలు అనే ప్లకార్డులను జనాలను ఆకట్టుకున్నాయి. ఎన్జీవోస్ కాలనీ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఏవీ సుబ్బారెడ్డి అనుచరులు భారీ సంఖ్యలో చంద్రబాబు కాన్వాయ్ వెంట నడిచారు.

ఎన్టీఆర్ వేషధారణతో ఆకట్టుకున్న కార్యకర్త

చంద్రబాబునాయుడి పర్యటనలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త ఒకరు దివంగత నందమూరి తారక రామారావు వేషధారణతో ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాడు. ఎన్టీఆర్ హావభావాలను ప్రదర్శిస్తూ ప్రజలను ముగ్దులను చేశారు.

ఆయనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి తన కాన్వాయ్ పైకి ఎక్కించుకున్నారు.

విశ్రాంత ఉద్యోగికి సన్మానం

పాణ్యం: జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ పాణ్యం బ్రాంచిలో పని చేస్తున్న సుబ్బశాస్త్రి పదవీ విరమణ సందర్భంగా శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. బ్యాంక్ సేవలతో పాటు ఆధ్యాత్మిక సేవలందిస్తున్న సుబ్బశాస్త్రి సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలని సభ్యులు కోరారు.

'బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి'

మద్దికెర: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫణీంద్ర అన్నారు. మద్దికెరలోని ఆదర్శ పాఠశాలలో చదివిన సంజీవ్‌భార్గవ్ అనే విద్యార్థి ఒంగోల్ పట్టణంలోని ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్‌ఐటీకి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రెండేళ్లుగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా మండల టాపర్లుగా నిలబడి పాఠశాలకు పేరు తెచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో గోల్‌మాల్?

● పత్తికొండ గ్రామ పంచాయతీలో సిబ్బంది చేతివాటం ● రూ.లక్షల్లో స్వాహా చేసినట్లు ఆరోపణలు



పత్తికొండ: వృద్ధాప్య పింఛన్ పంపిణీలో అక్రమాలు జరిగినట్లు సమాచారం. పంచాయతీ సిబ్బంది లక్షల్లో స్వాహా చేసినట్ల తెలుస్తోంది. మృతి చెందిన ఫింఛన్‌దారుల వివరాలతో పాటు పాసుపుస్తకాలను సేకరించిన పింఛన్ పంపిణీదారులు నెలనెలా వారి పేరిట డబ్బులు కాజేసినట్లు సమాచారం. పత్తికొండ గ్రామ పంచాయతీలో సుమారు 2,400 దివ్యాంగ, వితంతు, వృద్ధాప్య, అభయ హస్తం పింఛన్లు ఉన్నాయి. ఇందుకు సంబంధించి ప్రతి నెల 1వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సిబ్బంది బయోమెట్రిక్ మిషన్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే వేలిముద్రలు పడని పింఛన్‌దారులకు వారి పాసుబుక్ ఆధారంగా పంపిణీదారులు వారికి బయోమెట్రిక్ లేకుండానే ఇచ్చే అవకాశం ఉంది. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింఛన్ పంపిణీ చేస్తున్న సిబ్బంది అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వృద్ధాప్య పెన్షన్లు పొందుతూ మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించకుండా వారి పేరిట వస్తున్న పింఛన్ డబ్బులు కాజేస్తున్నట్లు సమాచారం. మృతి చెందిన పింఛన్ కుటుంబ సభ్యులకు ముందుగా ఒకటి రెండు నెలలు పింఛన్ అందించి తరువాత పింఛన్ ఖాతాను మూసివేయాలని, పై అధికారులకు ఖాతాబుక్‌ను అందించాలని వారి వద్ద నుంచి పాసుపుస్తకాలను తీసుకొని ఈ తతంగాన్ని నడుపుతున్నట్లు తెలిసింది. ప్రతి నెల సుమారు రూ.50 వేల నుంచి రూ.70వేల దాకా సిబ్బంది మృతి చెందిన వృద్ధాప్య పింఛన్లను కాజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లక్షల్లో ప్రభుత్వ సొమ్మును కాజేసిన సిబ్బంది మధ్య పంపకంలో తేడాలు రావడంతో విషయం బయటకు పొక్కినట్లు సమాచారం. అయితే వియాన్ని పెద్దదిగా కాకుండా సర్దుబాటు చేసుకునేందుకు సదరు సిబ్బంది ప్రయత్నాలు ముమ్మరం చేసినప్పటికీ మండల స్థాయి అధికారి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.

మా దృష్టికి రాలేదు



పింఛన్ల పంపిణీలో అవినీతి జరిగిన విషయం మా దృష్టి రాలేదు. ఏదైనా జరిగి ఉంటే ఎవరినీ ఉపేక్షించం. ఈ విషయంపై ప్రత్యేక విచారణతో పాటు అన్ని కోణాల్లో పరిశీలించి నిజానిజాలు రాబడుతాం.
- శ్రీదేవి ఎంపీడీవో

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పత్తికొండటౌన్: పట్టణంలో పెద్దాంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం చివరి వారమైన శనివారాన్ని పురస్కరించుకొని తేరుబజారులో వెలసిన పెద్దాంజనేయస్వామి ఆలయంలో నాయీబ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి విగ్రహాన్ని పట్టణ వీధుల గుండా ఊరేగించారు.



పెద్దాంజనేయ స్వామి విగ్రహం ఊరేగింపు

మద్దికెరలో..

శ్రావణమాసం ముగింపు సందర్భంగా హంప గ్రామంలోని వరదాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్ ఆంజనేయస్వామికి ఆకుపూజ కట్టారు. అనంతరం ఆలయంలో కంకణాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లోకిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి పల్లకోత్సవం

మద్దికెర: పెరవలి గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో మూలవిరాట్ రంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం రంగనాథస్వామి భూదేవి, శ్రీదేవి సమేతంగా పల్లకిలో పెట్టి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వీధుల గుండా ఊరేగించారు. అలాగే రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పూజలందుకుంటున్న ఉత్సవమూర్తులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

పత్తికొండటౌన్: జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకల్లో కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, సీఐ విక్రమ్‌సింహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఫొటోగ్రఫీ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు.



ర్యాలీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

జీఎస్టీపై అవగాహన

దేవనకొండ: జీఎస్టీపై వ్యాపారులకు మండల కేంద్రంలోని మన్‌గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణం పైన శనివారం ఆదోని డివిజన్ అసిస్టెంట్ సేల్స్ ట్యాక్స్ అధికారి శ్రీరాములు, ఎస్టీవో షేకావలి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రూ.20 లక్షలకు పైగా లావాదేవీలు చేసే ప్రతి వ్యాపారి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించే వారు కూడా నమోదు చేసుకోవాలని తెలిపారు. జీఎస్టీ పన్ను కొత్తగా ప్రవేశపెట్టడం వల్ల వస్తు కొనుగోలు, అమ్మకాలపై పన్ను మినహాయింపు ఆగస్టు నెలకు కాలపరిమితి ఉంటుందని తెలిపారు. తదుపరి అన్ని వస్తువులపైన సేవారంగంపై పన్ను విధింపు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులు, స్థానిక కిరాణ, మెడికల్ వ్యాపారులు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం: సొసైటీ సీఈవో

పత్తికొండటౌన్: దేవనకొండ మండలం భైరవాణికుంట గ్రామంలో 720 సర్వే నెంబరులో ఉన్న భూమిని తాకట్టు పెట్టి రూ.10 లక్షలు తీసుకుని అక్రమాలకు పాల్పడ్డారని లోక్‌సత్తా పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని, ఎలాంటి విచారణకైన సిద్ధమైనని పత్తికొండ సొసైటీ సీఈవో యేసుప్రవక్త అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ భైరవాణికుంట గ్రామంలో సర్వే నెంబరు 720లో 4.20ఎకరాల భూమి గ్రామకంఠంలో రికార్డు పూర్వకంగా ఉందన్నారు. తనకున్న సర్వే నెంబరు 720/2లో 3.10ఎకరాల భూమికి సంబంధించి బ్యాంక్‌లో మార్టిగేజ్ చేసి రుణం పొందానని తెలిపారు. తన సొంత పొలంకు సంబంధించిన భూమి పైనే లోన్ పొందానే తప్ప ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదన్నారు.



మాట్లాడుతున్న యేసు ప్రవక్త

'ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం'

దేవనకొండ: స్థానిక గ్రామపంచాయతీ దుకాణాల సముదాయ బాడుగుల చెల్లింపు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆదోని డివిజన్ డీఎల్పీవో వీరభద్రప్ప అన్నారు. దుకాణాల బాడుగ నిర్వహణపై గ్రామపంచాయతీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్థులు కలెక్టర్, పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడంతో వారి ఆదేశాల మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూముల బాడుగులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఎల్పీవో విలేఖర్లతో మాట్లాడుతూ 17 సముదాయ దుకాణాలకు నాలుగు నెలల క్రితం బహిరంగ వేలం వేశారని, నెలకు రూ.10వేల నుంచి రూ.60వేల వరకు బాడుగ చెల్లించేలా వేలంపాట పాడారని తెలిపారు. దీంతో నిర్వాహకులు బాడుగులు చెల్లించుకోలేక తగ్గించాలని విన్నవించుకున్నట్లు తెలిపారు. పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఆగస్టీన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, రంగన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్పీవో వీరభద్రప్ప

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

దేవనకొండ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీపీ రామచంద్రనాయుడు, ఫారెస్టు సెక్షన్ అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 'వనం-మనం' నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. అందరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైమావతి, గ్రామజ్యోతి ఎస్వో నారాయణ, సీఆర్పీ గంగన్న, ప్రధానోపాధ్యాయుడు మర్యానందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న ఎంపీపీ, ఫారెస్టు అధికారి

'బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి'

మద్దికెర: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫణీంద్ర అన్నారు. మద్దికెరలోని ఆదర్శ పాఠశాలలో చదివిన సంజీవ్‌భార్గవ్ అనే విద్యార్థి ఒంగోల్ పట్టణంలోని త్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు త్రిపుల్‌ఐటీకి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. రెండేళ్లుగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా మండల టాపర్లుగా నిలబడి పాఠశాలకు పేరు తెచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో గోల్‌మాల్?

● పత్తికొండ గ్రామ పంచాయతీలో సిబ్బంది చేతివాటం ● రూ.లక్షల్లో స్వాహా చేసినట్లు ఆరోపణలు



పత్తికొండ: వృద్ధాప్య పింఛన్ పంపిణీలో అక్రమాలు జరిగినట్లు సమాచారం. పంచాయతీ సిబ్బంది లక్షల్లో స్వాహా చేసినట్ల తెలుస్తోంది. మృతి చెందిన ఫించన్‌దారుల వివరాలతో పాటు పాసుపుస్తకాలను సేకరించిన పింఛన్ పంపిణీదారులు నెలనెలా వారి పేరిట డబ్బులు కాజేసినట్లు సమాచారం. పత్తికొండ గ్రామ పంచాయతీలో సుమారు 2,400 దివ్యాంగ, వితంతు, వృద్ధాప్య, అభయ హస్తం పింఛన్లు ఉన్నాయి. ఇందుకు సంబంధించి ప్రతి నెల 1వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సిబ్బంది బయోమెట్రిక్ మిషన్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే వేలిముద్రలు పడని పింఛన్‌దారులకు వారి పాసుబుక్ ఆధారంగా పంపిణీదారులు వారికి బయోమెట్రిక్ లేకుండానే ఇచ్చే అవకాశం ఉంది. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింఛన్ పంపిణీ చేస్తున్న సిబ్బంది అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వృద్ధాప్య పెన్షన్లు పొందుతూ మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించకుండా వారి పేరిట వస్తున్న పింఛన్ డబ్బులు కాజేస్తున్నట్లు సమాచారం. మృతి చెందిన పింఛన్ కుటుంబ సభ్యులకు ముందుగా ఒకటి రెండు నెలలు పింఛన్ అందించి తరువాత పింఛన్ ఖాతాను మూసివేయాలని, పై అధికారులకు ఖాతాబుక్‌ను అందించాలని వారి వద్ద నుంచి పాసుపుస్తకాలను తీసుకొని ఈ తతంగాన్ని నడుపుతున్నట్లు తెలిసింది. ప్రతి నెల సుమారు రూ.50 వేల నుంచి రూ.70వేల దాకా సిబ్బంది మృతి చెందిన వృద్ధాప్య పింఛన్లను కాజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లక్షల్లో ప్రభుత్వ సొమ్మును కాజేసిన సిబ్బంది మధ పంపకంలో తేడాలు రావడంతో విషయం బయటకు పొక్కినట్లు సమాచారం. అయితే వియాన్ని పెద్దదిగా కాకుండా సర్దుబాటు చేసుకునేందుకు సదరు సిబ్బంది ప్రయత్నాలు ముమ్మరం చేసినప్పటికీ మండల స్థాయి అధికారి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.

మా దృష్టికి రాలేదు



పింఛన్ల పంపిణీలో అవినీతి జరిగిన విషయం మా దృష్టి రాలేదు. ఏదైనా జరిగి ఉంటే ఎవరినీ ఉపేక్షించం. ఈ విషయంపై ప్రత్యేక విచారణతో పాటు అన్ని కోణాల్లో పరిశీలించి నిజనిజాలు రాబడుతాం.
- శ్రీదేవి ఎంపీడీవో

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పత్తికొండటౌన్: పట్టణంలో పెద్దాంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం చివరి వారమైన శనివారాన్ని పురస్కరించుకొని తేరుబజారులో వెలసిన పెద్దాంజనేయస్వామి ఆలయంలో నాయీబ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి విగ్రహాన్ని పట్టణ వీధుల గుండా ఊరేగించారు.



పెద్దాంజనేయ స్వామి విగ్రహం ఊరేగింపు

మద్దికెరలో..

శ్రావణమాసం ముగింపు సందర్భంగా హంప గ్రామంలోని వరదాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మూల విరాట్ ఆంజనేయస్వామికి ఆకుపూజ కట్టారు. అనంతరం ఆలయంలో కంకణాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లోకిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి పల్లకోత్సవం

మద్దికెర: పెరవలి గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో మూలవిరాట్ రంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం రంగనాథస్వామి భూదేవి, శ్రీదేవి సతీసమేతంగా పల్లకిలో పెట్టి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వీధుల గుండా ఊరేగిచారు. అలాగే రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పూజలందుకుంటున్న ఉత్సవమూర్తులు

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

పత్తికొండటౌన్: జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వృద్ధాశ్రమంలో జరిగిన వేడుకల్లో కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, సీఐ విక్రమ్‌సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఫొటోగ్రఫీ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు.



ర్యాలీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

జీఎస్టీపై అవగాహన

దేవనకొండ: జీఎస్టీపై వ్యాపారులకు మండల కేంద్రంలోని మనగ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణం పైన శనివారం ఆదోని డివిజన్ అసిస్టెంట్ సేల్స్ ట్యాక్స్ అధికారి శ్రీరాములు, ఎస్టీవో షేక్షావలి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రూ.20 లక్షలకు పైగా లావాదేవీలు చేసే ప్రతి వ్యాపారి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించే వారు కూడా నమోదు చేసుకోవాలని తెలిపారు. జీఎస్టీ పన్ను కొత్తగా ప్రవేశపెట్టడం వల్ల వస్తు కొనుగోలు, అమ్మకాలపై పన్ను మినహాయింపు ఆగస్టు నెలకు కాలపరిమితి ఉంటుందని తెలిపారు. తదుపరి అన్ని వస్తువులపైన సేవారంగంపై పన్ను విధింపు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులు, స్థానిక కిరాణ, మెడికల్ వ్యాపారరు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం: సొసైటీ సీఈవో

పత్తికొండటౌన్: దేవనకొండ మండలం భైరవాణికుంట గ్రామంలో 720 సర్వే నెంబరులో ఉన్న భూమిని తాకట్టు పెట్టి రూ.10 లక్షలు తీసుకుని అక్రమాలకు పాల్పడ్డానని లోక్‌సత్తా పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని, ఎలాంటి విచారణకైన సిద్ధమైనని పత్తికొండ సొసైటీ సీఈవో యేసుప్రవక్త అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ భైరవాణికుంట గ్రామంలో సర్వే నెంబరు 720లో 4.20ఎకరాల భూమి గ్రామకంఠంలో రికార్డు పూర్వకంగా ఉందన్నారు. తనకున్న సర్వే నెంబరు 720/2లో 3.10ఎకరాల భూమికి సంబంధించి బ్యాంక్‌లో మార్ట్‌గేజ్ చేసి రుణం పొందానని తెలిపారు. తన సొంత పొలంకు సంబంధించిన భూమి పైనే లోన్ పొందానే తప్ప ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదన్నారు.



మాట్లాడుతున్న యేసు ప్రవక్త

'ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం'

దేవనకొండ: స్థానిక గ్రామపంచాయతీ దుకాణాల సముదాయ బాడుగుల చెల్లింపు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆదోని డివిజన్ డీఎల్పీవో వీరభద్రప్ప అన్నారు. దుకాణాల బాడుగ నిర్వహణపై గ్రామపంచాయతీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్థులు కలెక్టర్, పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడంతో వారి ఆదేశాల మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూముల బాడుగులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఎల్పీవో విలేఖర్లతో మాట్లాడుతూ 17 సముదాయ దుకాణాలకు నాలుగు నెలల క్రితం బహిరంగ వేలం వేశారని, నెలకు రూ.10వేల నుంచి రూ.60వేల వరకు బాడుగు చెల్లించేలా వేలంపాట పాడారని తెలిపారు. దీంతో నిర్వాహకులు బాడుగులు చెల్లించుకోలేక తగ్గించాలని విన్నవించుకున్నట్లు తెలిపారు. పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఆగస్టీన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, రంగన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్పీవో వీరభద్రప్ప

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

దేవనకొండ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపీపీ రామచంద్రనాయుడు, ఫారెస్టు సెక్షన్ అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. కప్పట్రాళ్ళ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో శనివారం 'వనం-మనం' నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. అందరూ మొక్కఉ నాటాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైమావతి, గ్రామజ్యోతి ఎస్‌వో నారాయణ, సీఆర్పీ గంగన్న, ప్రధానోపాధ్యాయుడు మర్యానందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న ఎంపీపీ, ఫారెస్టు అధికారి

వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోండి: ఎంపీడీవో

గోనెగండ్ల: ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని శనివారం ఎంపీడీవో నాగరాజు, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అయా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఐరన్‌బండ, ఎనకండ్ల, కులమాల గ్రామాల్లో పర్యటించారు. ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్డికి రూ. 15వేలు అందిస్తుందన్నారు.

రమణీయం.. గుంటి రంగస్వామి రథోత్సవం

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీలో వెలసిన గుం టి రంగస్వామి రథోత్సవం రమణీయంగా సాగింది. ప్రతి ఏటా శ్రావణమాసం చివరి శనివారం స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్దఎత్తున తరలి రావడంతో వెంకటాపురం కాలనీ కిటకిటలాడింది. పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఆలంకరణలో గుంటి రంగస్వామి

'యాదవులకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

ఎమ్మిగనూరు: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన యాదవులను ప్రభుత్వం గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని ఎమ్మిగనూరు తాలూకా యాదవ సంఘం నాయకులు నారాయణ యాదవ్, గజేంద్ర యాదవ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు తాలుకా యాదవ సంఘం ఈనెల 18న 369/ 2017 ప్రభుత్వ గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాదవుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తాలుకా అధ్యక్షుడిగా నారాయణ యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గజేంద్ర యాదవ్, సహాయ కార్యదర్శిగా వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా నరసింహులు యాదవ్, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులు యాదవ్, పాండురంగ యాదవ్‌లతోపాటు మరో తొమ్మిదిమంది కమిటీ డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెగిన విద్యుత్ తీగ.. తప్పిన ప్రమాదం



బస్టాండ్ ప్రాంతంలో తెగి పడిన విద్యుత్ తీగ

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని బస్టాండ్ వద్ద ఓ విద్యుత్ తీగ తెగి పడింది. దీంతో ముగ్గురు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. తెల్లవారుజామున ఈ తీగ తెగి పడి ఉదయం 10గంటలైనా విద్యుత్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో పేపర్ బాయ్స్ కట్టర్‌తో విద్యుత్ తీగను తొలగించారు.

'కూరగాయల మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్‌ను వ్యాపారులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సూచించారు. కూరగాయల మార్కెట్‌ను శనివారం ఆయన పరిశీలించి వ్యాపారులతో మా ట్లాడారు. కుళ్లిన కూరగాయలను ఎక్కడపడితే అక్కడ పారవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీంద్ర, బసిరెడ్డి పాల్గొన్నారు.



కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

'ఆధ్యాత్మిక పరిజ్ఞానం అవసరం'

ఎమ్మిగనూరు టౌన్: నేటి జీవన విధానంలో ఆధ్యాత్మిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంచాలకులు బ్రహ్మకుమారి విజయలక్ష్మి, అరుణ పేర్కొన్నారు. శనివారం వేణువిద్యాలంలో ఈశ్వరీయ విద్యాలయం ఆవరణలో విద్యార్థుల నడుమ రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాడెంట్ యుయు ఉరుకుందు, తిరుపతయ్య, సాగర్ పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి'

నందవరం: చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని పీహెచ్‌సీ డాక్టర్ నిర్మల అన్నారు. శనివారం మండలంలోని పూలచింత గ్రామం లోని ఎంపీయూపీ పాఠశాలలో డాక్టర్ నిర్మల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు జబ్బులకు సంబంధించి తట్టు, రూబెల్లా వ్యాధులకు ఒకే వ్యాక్సిన్‌తో రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గువ్వల జయరామ్, దీప, లక్ష్మన్న పాల్గొన్నారు.

'కట్టమంచి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: కట్టమంచి విద్యాసంస్థల్లో ఒత్తిడి తట్టుకోలేక శృతి అనే పదో తరగతి విద్యార్థిని ఉరివేసుకొని మృతి చెందిందని, ఆ కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శనివారం ఎన్‌ఎస్‌యూఐ తాలుకా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు.

గిడ్డాంజినేయస్వామికి పూజలు

పెద్దకడుబూరు: మండలంలోని తారాపురం గ్రామంలో వెలసిన గిడ్డాంజనేయస్వామి వారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శనివా రం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం నుంచే బిల్వార్చన, కుంకుమార్చన, పంచమృతాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. స్వామి వారి దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొంది. సాయంత్రం నుంచి ఆలయంలో భజనలు చేశారు. ఆలయ పెద్దలు, అర్చకులు పాల్గొన్నారు.

మోటారు వాహనాలకు మరమ్మతులు

ఎమ్మిగనూరు రూరల్: నియోజకవర్గంలోని దివ్యాంగులకు చెందిన మోటారు వాహనాలకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మరమ్మతులు చేశారు. ఇటీవల దివ్యాంగులకు మోటారు వాహనాలకు ఉచితంగా ఇచ్చారు. అయితే వాటిలో కొన్ని వాహనాలకు చెందిన బ్యాటరీలతోపాటు చిన్న చిన్న మరమ్మతులకు గురయ్యాయి. దీంతో కాన్పూరుకు చెందిన మెకానిక్‌లు ఎంపీడీ వో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా ఏడీ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా బ్యాటరీ వాహనాలకు అందకపోతే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, వీహెచ్‌పీఎస్ నాయకుడు నరసింహులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ఎమ్మిగనూరు టౌన్ /గోనెగండ్ల: పట్టణంలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి, భవిత దివ్యాంగుల పాఠశాలలో రోగులు, విద్యార్థులకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మన్‌దాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ బాలయ్య బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఫొటో గ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్విన్స్ మాండీ-డాగ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నటరాజు, శ్రీనివాసులు, శ్రీనివాసన్, నరేష్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో: గోనెగండ్లలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. శనివారం ఉదయం ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నాయకులు యుగంధర్‌నాయుడు, నాగేంద్ర, రాజేష్, నాగరాజు, శ్రీనివాసులు, ఖాజవలి, దస్తగిరి, కుమారస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి: ఏడీఏ



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ జమ్మన్న

ఎమ్మిగనూరు: ప్రస్తుతం పత్తి పైరుకు గులాబీ రంగు పురుగు సోకుతుందని, దాని నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ జమ్మన్న రైతులకు సూచించారు. శనివారం మండలంలోని టీఎస్ కూలూరు, సోగనూరు, కె. తిమ్మాపురం గ్రామాల్లో వ్యవసాయ సిబ్బందితో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీరంగు పురుగు 45 రోజుల నుంచి పంట చివరి వరకు ఆశిస్తుందన్నారు. పురుగు గుడ్లు పొదగనియ్యకుండా ఐదు శాతం వేపగింజల కషాయం లేక 5 మి.లీ వేపనూనె పిచికారి చేసుకోవాలన్నారు. పురుగు ఉనికి గమనించడానికి వారానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలను పొలంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ (ఆత్మ) పథకం ఆధ్వర్యంలో సోగనూరులో చిరుధాన్యాలను కొర్రల పంటను ఏడీఏ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆత్మ బీటీఎం హిమబిందు, ఎంపీఈవోలు శిల్పా, రాజేష్, సా లమ్మ, రైతులు పాల్గొన్నారు.

నందవరం: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో సురేంద్ర గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని నాగలదిన్నె, గురుజాల గ్రామాల్లో రైతులకు పంట పొలాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ పత్తి పంట ఏపుగా పెరిగే సమయంలో గులాబీ రంగు పురుగు పంటను తినేస్తాయని, ఆ సమయంలో రైతులు పిచికారి మందును వాడాలని సూచించారు. ఏఈవో శ్రీనివాసులు, ఎంపీఈవో హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

గోనెగండ్లలో 28.2మి.మీ వర్షపాతం

గోనెగండ్ల: గోనెగండ్లలో శనివారం తెల్లవారుజామున 28.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున ఓ మోస్తరు వర్షం కురిసింది. గోనెగండ్ల పరిసర గ్రామాల్లో ఈ వర్షం కురవలేదు.



గోనెగండ్లలో కురుస్తున్న వర్షం

ఆంధ్రజ్యోతి
ఎమ్మిగనూరు
13
కర్నూలు। ఆదివారం 20 ఆగస్టు 2017
ఎమ్మిగనూరు। నందవరం। గోనెగండ్ల

వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోండి: ఎంపీడీవో

గోనెగండ్ల: ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని శనివారం ఎంపీడీవో నాగరాజు, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అయా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఐరన్‌బండ, ఎనకండ్ల, కులమాల గ్రామాల్లో పర్యటించారు. ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా మరుగుదొడ్డు నిర్మించుకోవాలని, ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్డికి రూ. 15వేలు అందిస్తుందన్నారు.

రమణీయం.. గుంటి రంగస్వామి రథోత్సవం


ఆలంకరణలో గుంటి రంగస్వామి

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీలో వెలసిన గుం టి రంగస్వామి రథోత్సవం రమణీయంగా సాగింది. ప్రతి ఏటా శ్రావణమాసం చివరి శనివారం స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్దఎత్తున తరలి రావడంతో వెంకటాపురం కాలనీ కిటకిటలాడింది. పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

'యాదవులకు ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

ఎమ్మిగనూరు: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన యాదవులను ప్రభుత్వం గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని ఎమ్మిగనూరు తాలూకా యాదవ సంఘం నాయకులు నారాయణ యాదవ్, గజేంద్ర యాదవ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు తాలుకా యాదవ సంఘం ఈనెల 18న 369/ 2017 ప్రభుత్వ గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాదవుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తాలుకా అధ్యక్షుడిగా నారాయణ యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గజేంద్ర యాదవ్, సహాయ కార్యదర్శిగా వెంకటేష్ యాదవ్, కోశాధికారిగా నరసింహులు యాదవ్, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులు యాదవ్, పాండురంగ యాదవ్‌లతోపాటు మరో తొమ్మిదిమంది కమిటీ డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెగిన విద్యుత్ తీగ.. తప్పిన ప్రమాదం


బస్టాండ్ ప్రాంతంలో తెగి పడిన విద్యుత్ తీగ

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని బస్టాండ్ వద్ద ఓ విద్యుత్ తీగ తెగి పడింది. దీంతో ముగ్గురు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. తెల్లవారుజామున ఈ తీగ తెగి పడి ఉదయం 10గంటలైనా విద్యుత్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో పేపర్ బాయ్స్ కట్టర్‌తో విద్యుత్ తీగను తొలగించారు.

'కూరగాయల మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్‌ను వ్యాపారులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సూచించారు. కూరగాయల మార్కెట్‌ను శనివారం ఆయన పరిశీలించి వ్యాపారులతో మా ట్లాడారు. కుళ్లిన కూరగాయలను ఎక్కడపడితే అక్కడ పారవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీంద్ర, బసిరెడ్డి పాల్గొన్నారు.


కూరగాయల మార్కెట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

'ఆధ్యాత్మిక పరిజ్ఞానం అవసరం'

ఎమ్మిగనూరు టౌన్: నేటి జీవన విధానంలో ఆధ్యాత్మిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంచాలకులు బ్రహ్మకుమారి విజయలక్ష్మి, అరుణ పేర్కొన్నారు. శనివారం వేణువిద్యాలంలో ఈశ్వరీయ విద్యాలయం ఆవరణలో విద్యార్థుల నడుమ రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాడెంట్ యయు ఉరుకుందు, తిరుపతయ్య, సాగర్ పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి'

నందవరం: చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలని పీహెచ్‌సీ డాక్టర్ నిర్మల అన్నారు. శనివారం మండలంలోని పూలచింత గ్రామం లోని ఎంపీయూపీ పాఠశాలలో డాక్టర్ నిర్మల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు జబ్బులకు సంబంధించి తట్టు, రూబెల్లా వ్యాధులకు ఒకే వ్యాక్సిన్‌తో రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు గువ్వల జయరామ్, దీప, లక్ష్మన్న పాల్గొన్నారు.

'కట్టమంచి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: కట్టమంచి విద్యాసంస్థల్లో ఒత్తిడి తట్టుకోలేక శృతి అనే పదో తరగతి విద్యార్థిని ఉరివేసుకొని మృతి చెందిందని, ఆ కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శనివారం ఎన్ఎస్‌యూఐ తాలుకా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు.

గిడ్డాంజినేయస్వామికి పూజలు

పెద్దకడుబూరు: మండలంలోని తారాపురం గ్రామంలో వెలసిన గిడ్డాంజనేయస్వామి వారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శనివా రం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం నుంచే బిల్వార్చన, కుంకుమార్చన, పంచమృతాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. స్వామి వారి దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొంది. సాయంత్రం నుంచి ఆలయంలో భజనలు చేశారు. ఆలయ పెద్దలు, అర్చకులు పాల్గొన్నారు.

మోటారు వాహనాలకు మరమ్మతులు

ఎమ్మిగనూరు రూరల్: నియోజకవర్గంలోని దివ్యాంగులకు చెందిన మోటారు వాహనాలకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మరమ్మతులు చేశారు. ఇటీవల దివ్యాంగులకు మోటారు వాహనాలకు ఉచితంగా ఇచ్చారు. అయితే వాటిలో కొన్ని వాహనాలకు చెందిన బ్యాటరీలతోపాటు చిన్న చిన్న మరమ్మతులకు గురయ్యాయి. దీంతో కాన్పూరుకు చెందిన మెకానిక్‌లు ఎంపీడీ వో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా ఏడీ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా బ్యాటరీ వాహనాలకు అందకపోతే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, వీహెచ్‌పీఎస్ నాయకుడు నరసింహులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం


రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ఎమ్మిగనూరు టౌన్ /గోనెగండ్ల: పట్టణంలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఫొటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి, భవిత దివ్యాంగుల పాఠశాలలో రోగులు, విద్యార్థులకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మన్‌దాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ బాలయ్య బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఫొటో గ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్విన్స్ మాండీ-డాగ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నటరాజు, శ్రీనివాసులు, శ్రీనివాసన్, నరేష్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో: గోనెగండ్లలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. శనివారం ఉదయం ఫొటోగ్రాపర్ల యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నాయకులు యుగంధర్‌నాయుడు, నాగేంద్ర, రాజేష్, నాగరాజు, శ్రీనివాసులు, ఖాజవలి, దస్తగిరి, కుమారస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

గులాబీ రంగు పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి: ఏడీఏ


రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ జమ్మన్న

ఎమ్మిగనూరు: ప్రస్తుతం పత్తి పైరుకు గులాబీ రంగు పురుగు సోకుతుందని, దాని నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ జమ్మన్న రైతులకు సూచించారు. శనివారం మండలంలోని టీఎస్ కూలూరు, సోగనూరు, కె. తిమ్మాపురం గ్రామాల్లో వ్యవసాయ సిబ్బందితో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీరంగు పురుగు 45 రోజుల నుంచి పంట చివరి వరకు ఆశిస్తుందన్నారు. పురుగు గుడ్లు పొదగనియ్యకుండా ఐదు శాతం వేపగింజల కషాయం లేక 5 మి.లీ వేపనూనె పిచికారి చేసుకోవాలన్నారు. పురుగు ఉనికి గమనించడానికి వారానికి నాలుగు చొప్పున లింగాకర్షణ బుట్టలను పొలంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ (ఆత్మ) పథకం ఆధ్వర్యంలో సోగనూరులో చిరుధాన్యాలను కొర్రల పంటను ఏడీఏ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆత్మ బీటీఎం హిమబిందు, ఎంపీఈవోలు శిల్పా, రాజేష్, సా లమ్మ, రైతులు పాల్గొన్నారు.

నందవరం: పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఈవో సురేంద్ర గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని నాగలదిన్నె, గురుజాల గ్రామాల్లో రైతులకు పంట పొలాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ పత్తి పంట ఏపుగా పెరిగే సమయంలో గులాబీ రంగు పురుగు పంటను తినేస్తాయని, ఆ సమయంలో రైతులు పిచికారి మందును వాడాలని సూచించారు. ఏఈవో శ్రీనివాసులు, ఎంపీఈవో హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

గోనెగండ్లలో 28.2మి.మీ వర్షపాతం

గోనెగండ్ల: గోనెగండ్లలో శనివారం తెల్లవారుజామున 28.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున ఓ మోస్తరు వర్షం కురిసింది. గోనెగండ్ల పరిసర గ్రామాల్లో ఈ వర్షం కురవలేదు.


గోనెగండ్లలో కురుస్తున్న వర్షం